
epaper.vaartha.com
: fb.com/vaartha
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-1-2025 గురువారం
సంపుటి: 30 సంచిక: 362
పేజీలు: 12 వెల: 6.50
విజయవాడ



బుధవారం ప్రయాగరాజ్‌లో చెల్లాచెదురుగా పడిన బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

# 'కుంభ్' విషాదం



బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

## తొక్కిసలాటకు 30 మంది బలి

- మరో 90 మందికి తీవ్రగాయాలు
- మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చిన కోట్ల మంది
- ఘాట్‌లవద్ద బారికేడ్లను తన్నుకుంటూ ముందుకు ఉరికిన భక్తులు
- తొక్కిసలాట స్థలంవద్ద చెల్లాచెదురైన బ్యాగ్‌లు, వస్తువులు, దుస్తులు
- ఊపిరందక పడిపోవడంతో పెరుగుతున్న మృతులు
- ప్రధాని దిగ్భ్రాంతి, బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిన యుపి సిఎం ఆదిత్యనాథ్

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 29:** ప్రపంచ వ్యాప్తంగా తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఈ మహాకుంభ్‌మేళాలో ఘోరం జరిగిపోయింది. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలోనే పవిత్రస్నానంచేయాలని కోట్లాదిమంది భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట 30మంది ప్రాణాలను బలిగొంది. తొక్కిసలాట జరగకుండా అక్కడ ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని తోసుకుని వచ్చిన భక్తులకు అప్పటికే ఘాట్‌లవద్ద ఉన్న భక్తులపై తాకిడిపెరగడంతో 30మందికిపైగా చనిపోయారు. మరో 90 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యస్నానాలకు ఎటువెళ్లాలో కూడా తెలియక కొందరుభక్తుల్లో అయోమయం నెలకొంది. దీనితో ఎక్కువమంది ఎక్కడ ఉంటే అటువైపే యాత్రీకులంతా అక్కడకు చేరుకున్నారు. తొక్కిసలాటతర్వాత సంఘటన స్థలంలో బ్యాగ్‌ల >>2





శ్రీహరికోట నుంచి బుధవారం ఉదయం ప్రయోగించిన 100వ రాకెట్ జిఎస్ఎల్వి-ఎఫ్15

## ఉషోదయాన నింగిలోకి జిఎస్ఎల్వి-ఎఫ్15

## కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం

## శాస్త్రవేత్తలను అభినందించిన రాష్ట్రపతి, ప్రధాని, రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

### శత ప్రయోగ విజయంతో షార్‌లో అంబరాన్నంటిన సంబరాలు

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో మరోచరిత్ర లిఖితమయింది. బుధవారం ఉదయం 6.23 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్ విజయవంతంగా రోదశిలోకి దూసుకెళ్లింది. ఇది శ్రీహరికోట నుంచి ప్రయోగించిన 100వ రాకెట్. కేవలం 19 నిమిషాల 10 సెకన్లకు మూడు దశల రాకెట్ వడివడిగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-02ను కక్ష్యలో విడిచిపెట్టింది. ఇస్రో ఛైర్మన్‌గా ఈ ఏడాది ప్రారంభంలోనే బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు వచ్చీరాగానే ఘనవిజయం దక్కింది. రాకెట్ ప్రయోగం >>2



## డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

**విజయవాడ, జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిజిపిగా హరీష్‌కుమార్‌గుప్తా నియమితులయాలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈనెల 31న ప్రస్తుత >>2


# నేటినుంచి వాట్సప్ గవర్నెన్స్

### మొదటి దఫాలో పౌరులకోసం 161 సేవలు

### విద్యుత్ బిల్లులు, ఆస్తిపన్నుల చెల్లింపు

### సౌకర్యాల అమలును సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జనవరి 30 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం నేటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సిఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సిఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ >>2



## ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల

### ఫిబ్రవరి 27న పోలింగ్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న లెక్కింపు జరగనుంది. ఫిబ్రవరి 27నఉదయం 8 నుంచి >>2





బుధవారం ఢిల్లీలోని కర్తార్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 100వ ప్రయోగం సక్సెస్

>> విజయవంతమైన తర్వాత శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో కొందరు నారాయణన్‌ను కౌగిలింతలు, కరచాలనాలతో అభినందించారు. ఉద్విగ్నభరితులైన ఛైర్మన్ అక్కడి నుండే మాట్లాడారు.

**నావిగేషన్ సేవలకు మరింత ఊపు**

శ్రీహరికోట నుంచి బుధవారం అంతరిక్ష కక్ష్యకు చేరిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థకు ఉపయోగపడనుంది. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు దిక్సూచిగా ఈ నావిక్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తోంది. ప్రస్తుతానికి ఇటువంటి ఉపగ్రహాలు అంతరిక్షంలో పనిచేస్తున్నాయి. ఎన్‌వీఎస్-02 కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ ఉపగ్రహం నావిక్ రెండోతరం ఉపగ్రహం. 2250 కిలోల బరువు ఉన్న ఇది పదేళ్ల పాటు దేశానికి సేవలు అందించనుంది. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించి షార్‌కు తీసుకొచ్చి ప్రయోగించారు.

**ఖచ్చితమైన కక్ష్యలోకి ఉపగ్రహం : వి.నారాయణన్**

బుధవారం ఉదయం ఇస్రో మరచిపోలేని రోజుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. 100వ రాకెట్ ప్రయోగాన్ని ఇంత విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఖచ్చితమైన కక్ష్యలో ఈ ఉపగ్రహం ప్రవేశించిందని ఆయన చెప్పారు. ఇస్రో 1979లో సతీష్‌ధవన్ ఛైర్మన్‌గా ఎపిజె అబ్దుల్ కలామ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా తొలి ఎస్‌ఎల్‌వీని ఇదే శ్రీహరికోట నుంచి ప్రయోగించామని గుర్తు చేశారు. మళ్లీ 2025 జనవరి 29న 100వ రాకెట్ జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15ను తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రయోగించడం మరచిపోలేనిదన్నారు. ఈ ప్రయోగ వీక్షణకు నలుగురు ఇస్రో మాజీ ఛైర్మన్లు సోమనాథ్, శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్ హాజరు కావడం తనకు మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1, ఎస్‌ఆర్‌ఇ, ఒకేరాకెట్‌తో 104 ఉపగ్రహాలు ప్రయోగించడం ఇస్రో సాధించిన ఘన విజయాలని ఆయన పేర్కొన్నారు. త్వరలో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పరీక్షలు, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వీనస్‌తో పాటు చంద్రయాన్-4 ప్రయోగాలు చేపడతామన్నారు.

**శాస్త్రవేత్తలకు జేజేలు**

ఇస్రో శాస్త్రవేత్తలకు బుధవారం దేశంలోని ప్రముఖులు, ప్రజలు కూడా జేజేలు పలికారు. 100వ ప్రయోగాన్ని విజయవంతం చేయడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందించారు. 100 సంఖ్యకు చేరుకోవడానికి ప్రధాన భూమిక పోషించిన శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఒకేచోటు నుంచి కేవలం రెండు ప్రయోగ వేదికల ద్వారా గత 46 ఏళ్లలో 100 రాకెట్లు ప్రయోగించడంతో శ్రీహరికోట పేరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. మంచును సైతం లెక్కచేయకుండా బుధవారం తెల్లవారుజాము నుంచే వీక్షకుల గ్యాలరీలో సందర్శకులు సందడి చేశారు. పలు పాఠశాలల పిల్లలు జాతీయ జెండాలు చేతబట్టి 100వ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించి విజయం సాధించిన తర్వాత కేరింతలు కొట్టారు.

# డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

>> డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయను న్నారు. ఈ నేపథ్యంలో హరీష్‌కుమార్ గుప్తాను తదుపరి డిజిపిగా నియమించారు. 1192లో బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుప్తాను ఎన్నికల సంఘం డిజిపిగా నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వచ్చాక సీహెచ్ తిరుమలరావును డిజిపిగా ఈ నియమించింది. ఈ నెల31 ఆయన పదవి కాలం ముగుస్తుంది. 1992 బ్యాచ్ ఆంధ్ర కేడర్ ఐపీఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా.. పలు జిల్లాలకు ఎస్పీగా పని చేశారు.

# నేటినుంచి వాట్సప్ గవర్నెన్స్

>> విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. ఈ రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. వాట్సాప్ ద్వారా కేంద్ర పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడతాయో అధ్యయనం చేసి రాష్ట్రంలోని సంబంధిత శాఖా మంత్రులకు తెలపాలని ఎంపీలకు సూచించామని చంద్రబాబు తెలిపారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించేలా చూడాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకి ఈ ఐదేళ్లలో కచ్చితంగా శంకుస్థాపన చేసేలా ఎంపీలు కృషి చేయాలని తాము వారికి సూచించామన్నారు. రాష్ట్రానికి కొత్త రోడ్లు వచ్చేలా చొరవ తీసుకోవాలని సీఎం సూచించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎస్పీలు ఒక బృందంగా సమన్వయంతో పనిచేయాలన్నారు.. ఉపాధి హామీ పనులకు అనుమతులు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించాలని తెలిపారు. రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా కొత్త ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే ఈ వాట్సప్ ఖాతా ద్వారా సమావేశం పంపిస్తుంది. ఉదాహరణకు భారీవర్షాలు వరదల కారణంగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం, మీ ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు, వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి, మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి, 5 మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే ఈ నంబరుకు మెసేజ్ చేస్తే వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి, వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫోటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్ వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్ వివిధ సర్టిఫికెట్లుపొందొచ్చు. ఈసమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న ఎపి ఏటి కొప్పాక బొమ్మల శకటం

# ఢిల్లీ వేడుకల్లో రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు

**విజయవాడ.జనవరి29.ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళా ప్రాముఖ్యత చాటుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమలలో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటంముందు వినాయకుడు, చివర కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలివీణలు, తెలుగువారి కట్టుబొట్టుప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్ర ప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకృతి రంగులు అంటూ సాగే గీతంతో ప్రజలందరి హృదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మధ్యమ సాధానల్లో తమ డిపిలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు.

**30 సంవత్సరాల తర్వాత తొలిసారి జూరీ అవార్డు..**

దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాలలో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ జూరీ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్రప్రభుత్వం జ్యూరీ తృతీయ బహుమతి ప్రకటించింది.

**సిఎం, డిప్యూటీ సిఎం ప్రశంసలు..**

ఏటికొప్పా శకటానికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. దశాబ్దాల తర్వాత రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యాక్తమౌతున్నాయి. ఏటి కొప్పాక బొమ్మలకు జియో ట్యాగింగ్ చేసి, ఈ బొమ్మలను అంతర్జాతీయంగా కూడా ప్రసిద్దిని పొందేలా రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

## ఆర్టీసీ ఎండిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు కొనసాగింపు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ ఎండీ సీనియర్ ఐపిఎస్ అధికారి సిహెచ్ తిరుమలరావును ప్రభుత్వం ఒప్పంద ప్రాతిపాదికన కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్టీసీ ఎండిగా బాధ్యతలను నిర్వహిస్తున్న ద్వారకా తిరుమలరావును చంద్రబాబు ప్రభుత్వం డిజిపిగా నియమించింది. దాంతో ఆర్టీసీ ఎండీగా అదనపు బాధ్యతలపై నిర్వహించారు. ఆయన ఉద్యోగ విరమణ వయస్సు రావడంతో ఈ నెల31న రిటైర్ అవుతారు. అయినప్పటికి ఆయన ఒప్పంద పదతిన ఆర్టీసీ ఎండిగా కొనసాగుతారు. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది.

# షెడ్యూలు విడుదల

>> సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. నామి నేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10 వరకు గడువు ఉంటుంది. అలాగే ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 13 వరకు గడువు పెట్టారు. రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరగనుంది. ఉభయగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం. అలాగే కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నిక జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్నికలు జరిగే జిల్లాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది.

# 'కుంభ్' విషాదం

>> కుప్పలు, చెల్లాచెదురుగాపడిన భక్తుల దుస్తులు, పాదరక్షలు దర్శనమిచ్చాయి. మౌని అమావాస్యరోజు పుణ్యస్నానం తెల్లవారుఝామునే చేస్తే పాపాలన్నీ హరించుకుపోతాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసమే అందుకు దారితీసింది. కోట్లాదిమందిభక్తులు ఇదేరోజు పవిత్రస్నానంకోసం వస్తే బారికేడ్లు కూడాధ్వంసం అయ్యాయి. దీనితోభక్తులు ఒకరివెంట ఒకరు పరుగులుతీసారు. రద్దీగా ఉండటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడం, ఒకరినొకరు తోసుకోవడంతో ఈదుర్ఘటన జరిగింది. మంగళ, బుధవారాల్లోనే రోజుకు ఆరుకోట్లమందికి తగ్గకుండా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఇదంతా త్రివేణి సంగమం ప్రధాన ఘాటవద్దనే స్నానంచేయాలన్న ప్రగాఢ విశ్వాసమే ఈ ఘోరవిపత్తుకు దారితీసిందని అధికారులుసైతం చెపుతున్నారు. తొక్కిసలాటలో ఊపిరాడక పోవడంవల్లనే అనేకమంది కిందపడిపోయారని, వీరిపైనుంచి భక్తులు వెళ్లిపోవడంతో ఈ విపత్తు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

**తొక్కిసలాటలో 30 మంది మృతి, 90 మందికి గాయాలు : ప్రయాగరాజ్ డిఐజి వైభవ్‌కృష్ణ**

ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 90 మందికి తీవ్ర గాయాలయినట్లు మహాకుంభ్ డిఐజి వైభవ్‌కృష్ణ తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారకుండానే త్రివేణి సంగమంలో స్నానంచేయాలన్న ఆతృతతో భక్తులు తోసుకువచ్చారని, తోపులాట తొక్కిసలాటగా మారిందని సుమారు 90 మందికిపైగా గాయపడ్డారని డిఐజి చెప్పారు. బుధవారం కుంభమేళాలోకి విఐపిలు ఎవ్వరినీ అనుమతించడంలేదని తెలిపారు. ప్రస్తుతం సాధారణపరిస్థితి ఉందని, ఇతర వివరాలకోం 1920 హెల్ప్‌లైన్ నంబర ఏర్పాటుచేసామన్నారు. ఈ ఘోర దుర్ఘటనతో అఖాడాలు మొత్తం తమ అమృతస్నాన్ కార్యక్రమాన్ని వాయిదావేసారు.

**రూ.25 లక్షలుచొప్పన పరిహారం**

కుంభమేళా తొక్కిసలాటలో మృతులకు యుపి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలచొప్పున పరిహారం ఇస్తుంన్నట్లు సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. జ్యుడిషియల్ కమిషన్‌వేసి నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని తెలిపారు. కాగా మృతుల్లో నలుగురు కర్ణాటకలోని బెళగావికి చెందినవారని గుర్తించారు. ఇద్దరు తల్లీకూతుళ్లుకాగా, మరో ఇద్దరు శెట్టి గల్లి, శివాజీనగర్‌కు చెందినవారనినిర్ధారించారు. మృతదేహాలు తెచ్చేందుకు సీనియర్ అధికారుల బృందాన్ని



మహాకుంభ్‌లో తొక్కిసలాట ప్రదేశంవద్ద చేతులుజోడించి వేడుకుంటున్న ఓ తల్లి

పంపించామని బెళగావి ఎమ్మెల్యే ఆసిఫ్ సియాత్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షలచొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బెళగావినుంచి సుమారు 300 మందికిపైగా కుంభమేళాకు వెళ్లినట్లు అధికారులు చెపుతున్నారు. ఘాట్‌లలో ఉన్న భక్తులందరూ వెంటనే అక్కడినుంచి ఖాళీచేయాలని మైకుల్లోప్రకటించారు. అధికారులు కూడా దగ్గరుండి వారిని వెనక్కిరప్పిస్తున్నారు. ఈ రెండురోజుల్లోనే సుమారు పదికోట్లకుపైగా భక్తులు స్నానమాచరించారని అదికారులు అంచనావేసారు.

**ప్రధానిమోడీ సంతాపం**

ప్రయాగరాజ్‌లో జరిగిన ఘోరసంఘటనపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. అంతేకాకుండా వెంటనే సీఎం యోగితో ఫోన్‌లోసంభాషించారు. ప్రతి గంటకు ప్రధాని పరిస్థితిని సమీక్షిస్తూ ఉన్నారనియుపి ప్రభుత్వం వెల్లడించింది. ఉదయంనుంచి మూడుసార్లుసీఎంతో మాట్లాడారని, పరిస్థితి సాధారణస్థితికి వచ్చేంతవరకూ యుపి అధికారులతోమోడీ మాట్లాడుతూనే ఉన్నారని యుపి యంత్రాంగంప్రకటించింది.

# ఫిబ్రవరి 2న ఢిల్లీ ప్రచారానికి సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికల వేళ సిఎం చంద్రబాబుకు బిజెపి కీలక బాధ్యతలు అప్పగించింది. బిజెపి అభ్యర్థుల తరఫున సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాల్సిందిగా ఢిల్లీలోని తెలుగు అసోసియేషన్ సైతం చంద్రబాబును ఆహ్వానించింది.

# ఫిబ్రవరిలో రాష్ట్ర బడ్జెట్

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఫిబ్రవరిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర బడ్జెట్‌ను సాధారణంగా ప్రతి ఏటా మార్చి నెలలో సమర్పిస్తారు. కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌ను ఎందుకు ఆలస్యం చేయడం అన్న చర్చ ప్రభుత్వంలోవచ్చింది. ఫిబ్రవరి మూడు లేదా నాలుగు వారంలో బడ్జెట్ సమర్పించి, ఏప్రిల్ ప్రారంభం నుంచే పూర్తిస్థాయిలో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకునేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. బడ్జెట్ రూపకల్పన తదితర అంశాలపై రాష్ట్ర ఆర్థికశాఖ ఉన్నతాధికారి సమీక్షించారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు ఇప్పటికే ఆర్థికశాఖకు చేరాయి. త్వరలో ఈ ప్రతిపాదనలపై తొలిదశ చర్చలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 లేదా 4వ వారంలో బడ్జెట్ సమర్పించి ఏప్రిల్ నుంచే ఆర్థిక కార్యకలాపాలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు!

**విజయవాడ, జనవరి29, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ఉగాది పండుగ నాటికి మహిళలకు తీపికబురు చెప్పేందుకు సిద్ధమవుతుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై పలు రాష్ట్రాల్లో పర్యటించి వివరాలు సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ.. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేసి నట్లు తెలిసింది. వచ్చేనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించి విధివిధానాలు ప్రక టించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలును ఉగాది నుంచే ప్రారంభించాలనే నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలవుతున్న తీరును, అక్కడి విధానాలను అధ్యయనం చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఈ పథకంకోసం అవుతున్న ఖర్చు, బస్సుల సంఖ్య, ఉద్యోగుల నియామకం వంటి అంశాలపై సమగ్ర నివేదికను తయారు చేశారు. ఎపిలో ఉచిత బస్సు పథకాన్ని అమలుచేస్తే సంస్థపై ఏటా రూ.2,500 కోట్ల వరకు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా..కేబినెట్ సబ్ కమిటీ ఉచిత బస్సు పథకం అమలవుతున్న రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసింది. ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరిట మహిళలకు పలు వరాలు ప్రకటించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తే ఆటో, క్యాబ్ వంటి వారికి జరిగే నష్టాలను, అందుకోసం ఆయా రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలపైనా అక్కడి అధికారులను కేబినెట్ సబ్ కమిటీ అడిగి తెలుసుకుంది. అన్ని రాష్ట్రాల్లో సమగ్ర అధ్యయనం చేసిన మంత్రులు ప్రభుత్వానికి ఉచితబస్సు పథకంపై నివేదికను అందజేసినట్లు తెలిసింది. ఆర్టీసీ ఉన్నతాధికారుల నివేదిక, కేబినెట్ సబ్ కమిటీ నివేదికలపై మంత్రి మండలి సమావేశంలో చర్చించనున్నారు. ఆ తరువాత పథకం అమలుకు విధివిధానాలు రూపొందించి ప్రకటించనున్నట్లు సమాచారం.

## కుంభమేళాలో తొక్కిసలాట దురదృష్టకరం - డి.సిఎం పవన్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 20 మందికి పైగా భక్తులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనైనట్లు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. దురదృష్టకరమైన ఘటన ఇది. మోని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించాలని కోట్ల మంది వచ్చిన క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరం. మన తెలుగు రాష్ట్రాల నుంచి మహా కుంభమేళాకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రభుత్వ అధికారుల సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కుంభమేళాలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

# జగన్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో విధ్వంసం - మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రచారంలో మేనమామ అని చెప్పుకున్న జగన్, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని అన్నారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 2018లో నాటి టిడిపి హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైఎస్సార్సీపాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని తెలిపారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గ ట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

# రెవెన్యూ వ్యవస్థలో పరిపూర్ణ సంస్కరణలు

## క్యూఆర్ కోడ్‌తో నూతన పట్టాదారు పుస్తకాలు అందిస్తాం

### రెవెన్యూ వ్యవస్థపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణంఏర్పడిందన్నారు. ఏపీ సచివాలయం లోని ప్రధాన సమావేశ ప్రాంగణంలో సిఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరివల్ల మంచి జరుగుతుందో రాష్ట్రప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటి నుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి 12149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420ఎకరాలకు బదులుగా 610ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5300 కోట్ల వరకూఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితరప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాలభూమిఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలుఇచ్చి రెండేళ్లలోనే శాశ్వతహక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
శుక్ల పాడ్యమి సా.4.11
శ్రవణం ఉ.7.14
వర్జ్యం ఉ.11.00-12.31
దు.ఉ.10.35-11.20, 2) మ.3.07-3.52
శుభసమయం : ఉ.8.30-9.15, సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## మొదటిఘాట్‌లో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మికత

### - సహజ గరుడకు హైఫోకస్డ్‌లైట్లు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు వచ్చే భక్తులు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు కలిగిఉంటారు. తిరుమల ఒక ఆధ్యాత్మికపుణ్యక్షేత్రం. అందుకు తగ్గట్లు భక్తుల్లో కూడా ఆధ్యాత్మిక భావన కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేస్తోంది. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో, తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో రోడ్డుకు ఇరువైపులా భక్తులు ఆ స్వామిని స్మరించుకునేలా ఆధ్యాత్మికంగా 'గోవింద'నామాలు రాసిన బోర్డులను గతంలో ఏర్పాటుచేశారు. రోడ్డుమరమ్మతులు ,విస్తరణలో ఈ బోర్డులు తొలగించారు. ఆ తరువాత ఇప్పటికీ ఏర్పాటుచేయలేదు. ప్రస్తుతం గత కొద్దిరోజులుగా తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో చివరన వినాయకస్వామి గుడికి ముందుగానే సహజగరుడశిల కొండకు టిటిడి విద్యుత్‌విభాగం ఘాట్‌రోడ్డులో హైఫోకస్డ్ లైట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల రాత్రివేళ తిరుమలకొండ ప్రత్యేకించి సహజగరుడశిల మరింత శోభాయమానంగా కనిపిస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆశయంప్రధానం. దిగే ఘాట్‌లో చివరన భక్తులు తదేకంగా భక్తిభావం గుర్తుండేలా ఇది కొంతవరకు దోహదంచేస్తుందనేది నమ్మకం. ఏడుకొండలవాడి దర్శనం ఏడేడుజన్మల పుణ్యఫలం, హరినామమే మదినిండా , ఇంకా ఆ దేవుని నామాలతో బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## మొదటిఘాట్‌లో తప్పిన ప్రమాదం

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుగుప్రయాణమైన భక్తుల వాహనం బుధవారం ఉదయం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. వాహనం డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఏడవమైలు వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను గోడను ఢీకొని బోల్తాపడింది. ఈ సంఘటనలో ఒకే కుటుంబంలోని నలుగురు భక్తులు స్వల్పగాయాలకు గురయ్యారు. సంఘటన జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనాన్ని పక్కకు తొలగించారు. క్షతగాత్రులను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## టిటిడిపై దుష్ప్రచారం చేసిన సోషల్‌మీడియా ప్రతినిధులపై కేసు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావుకు టిటిడి అవమానం అంటూ దుష్ప్రచారం చేసిన మూడు సోషల్‌మీడియా ప్రతినిధులపై పోలీసులు కేసు నమోదు చేశారు. చాగంటి జనవరి 14వతేదీ శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. 16వతేదీ తిరుపతి మహతి ఆడిటోరియం లో ప్రవచనాలు ఇచ్చేందుకు 2024 డిసెంబర్ 20న ప్రొసీడింగ్స్ ఇచ్చింది. అయితే ఆయనకున్న క్యాబినేట్‌ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం 14న దర్శనం చేయించింది. అయితే దీనిపై సోషల్‌మీడియా ప్రతినిధులు ముగ్గురు అవాస్తవాలు ప్రచారం చేశారని, లేనిపోని విషయాలు తప్పుగా దుష్ప్రచారం చేయడంతో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు టిటిడి ఫిర్యాదు చేసింది. విషప్ర చారం చేసిన ఆ సోషల్‌మీడియా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేయాలని యూట్యూబ్ మెటా యాజమాన్యానికి కూడా ఫిర్యాదు చేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో నిర్వహించే వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 31న ముఖ్యమంత్రిచంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పండగగా నిర్వహించాలన్న నిర్ణయానికి ఆర్యవైశ్యుల తరపున సీఎంకు ధన్యవాదాలు చెబుతున్నాం అని పేర్కొన్నారు.

## ఒలింపిక్స్ అసోసియేషన్‌కు పురుషోత్తం నియామకంపై సింగిల్ బెంచ్ తీర్పు సస్పెన్షన్!

**విజయవాడ,.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం నియామకంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం సస్పెండ్ చేసింది. గతంలో తనను తానే ఏపీ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం ప్రకటించుకొన్నారు. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ.. ఏపీ కబడ్డీ సెక్రటరీ శ్రీకాంత్‌తోపాటు పలు క్రీడా సంఘాలకు చెందిన వారు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఫెడరేషన్, ఏపీ కబడ్డీ క్రీడా సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుతోపాటు ఫెడరేషన్ గుర్తింపు ఉందని ప్రధాన న్యాయమూర్తి దృష్టికి పిటిషనర్ తరుపు న్యాయవాది గంటా రామారావు తీసుకు వెళ్లారు. పురుషోత్తంకు ఎటువంటి గుర్తింపు లేదన్న ఈ సందర్భంగా ప్రధాని న్యాయమూర్తి ఎదుట పిటిషనర్ తరుపు న్యాయవాది స్పష్టం చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏకీభవించారు. అలాగే క్రీడాకారులకు ప్రభుత్వం ఎటువంటి సహకారం అందిస్తుందంటూ న్యాయమూర్తి ప్రశ్నించగా.. జాతీయ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ట్రావెలింగ్ ఎలవెన్స్, డైట్ అలవెన్స్, కోచింగ్, క్యాంపుల నిధులతోపాటు క్రీడా పరికరాలను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చినట్లు హైకోర్టుకు క్రీడా సంఘాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టులోని డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు వెలువరించింది.




## తిరుమల లడ్డూలకు మళ్లీ ప్లాస్టిక్ రహిత కవర్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూప్రసాదాలను భక్తులు స్వీకరించి సులభంగా తీసుకెళ్ళేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం మళ్ళీ ప్లాస్టిక్ రహిత సంచులను అందుబాటులోకి తీసుకువచ్చింది. సామాన్య భక్తులకు కూడా అందుబాటులో ఉండేలా ఈ ఒక్కోసంచి ధర 5రూపాయలుగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఇప్పటికే లడ్డూలకోసం టిటిడి పలు రకాలుగా ప్రయోగాలను చేసింది. అయితే ఏవీ కూడా భక్తుల నుండి తగిన స్పందన లేకపోయింది. గత ఏడెనిమిదినెలలుగా తిరుమలలో లడ్డూప్రసాదాలకు జనపనార సంచులు 10రూపాయలు, 25రూపాయలవి విక్రయించేవారు. అయితే ఇవేవీ లడ్డూలకు అంత సంతృప్తికరంగా లేదనే అసంతృప్తి భక్తులు వ్యక్తంచేశారు. దీంతో మళ్ళీ టిటిడి ప్లాస్టిక్ రహిత కవర్లను వినియోగించేలా చర్యలు తీసుకుంది. గత ఐదురోజులుగా ఈ కవర్లు విక్రయాలు ప్రయోగాత్మకంగా చేపట్టడంతో భక్తుల నుండి విశేష స్పందన లభించింది. పర్యావరణ హితంకోసం ప్రత్యేకంగా టిటిడి ఈ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కవర్లు లడ్డూవితరణ శాలలోని కౌంటర్లలో 5రూపాయలకే విక్రయిస్తున్నారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతో బాటు ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ తిరుమల

### - భక్తులకు అందుబాటులో రూ.5కే రూ.10జనపనారబ్యాగ్

తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై ఐదు సంవత్సరాల క్రిందట భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా అమలులో సఫలీకృతులయ్యారు. ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి ,నీళ్ళతో తడిస్తే నాని లడ్డూలను తీసుకెళ్ళేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను మూడేళ్ళ క్రిందటే నిలిపివేసిన టిటిడి జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూలసంచి 25 రూపాయలు,10లడ్డూల సంచి 30రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 35రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధరగా ఉండేది. దీంతో సామాన్యభక్తులు కవర్లపైనే ఆధారపడ్డారు. ఆ తరువాత రెండేళ్ళు తిరుమలకు భక్తులు ప్లాస్టిక్ కవర్లు తీసుకురావడం కూడా నిషేధించడంతో డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా గ్రీన్‌మంత్ర శ్రీవారి లడ్డూప్రసాదాల కవర్లు విక్రయాలు జరిగాయి. ఈ కవర్లు ధర 3, 6,10రూపాయల వరకు ఉండటంతో ఈ కవర్లలో లడ్డూలు ఉంచినా నెయ్యి కవరుకు అతుకుపోతోంది. ఈ సంచుల వినియోగంపై భక్తులు పెద్దగా సుముఖత చూప లేదు. ఈ కవర్లనుభూమిలో వేసినా తులసిమొక్క పుట్టుకొస్తుందని ప్రచారం కూడా చేశారు. అయినా భక్తులు మాత్రం ఈ కవర్ల వినియోగానికి ఆసక్తిచూపలేదు. ఆ తరువాత కొద్దిరోజులు తాటాకుబుట్టలు లడ్డూలకు వినియోగించాలని టిటిడి రెండేళ్ళ క్రిందట వినూత్నంగా ఆలోచన చేసినా "వార్త"కథనంతో ఈ కార్యాచరణకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. అప్పటి నుండి కూడా భక్తులు లడ్డూలు తీసుకెళ్ళేందుకు తంటాలు పడుతున్నా ప్రస్తుత టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పోటు ఏఇఒ రమేశ్ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. జనపనారతో (జూట్)తయారైన సంచులు తిరుమల లడ్డూ వితరణశాలలో అందుబాటులో ఉన్నా సామాన్యభక్తుల నుంచి పెద్దగా ఈ సంచులకు ఆసక్తిచూపడం లేదు.

## ఖేల్‌రత్నపై హైకోర్టు ఆదేశాలు భేష్

### - ఆర్చర్ జ్యోతి సురేఖ

**విజయవాడ, జనవరి 29,ప్రభాత వార్తప్రతినిధి:** మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు తనకు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించడం సంతోషం కలిగించిందని ఆర్చర్ జ్యోతి సురేఖ తెలిపారు. ఈ తీర్పును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బుధవారం విజయవాడలో మీడియాతో ఆర్చర్ జ్యోతి సురేఖ మాట్లాడుతూ.. తాను అనేక టోర్నమెంట్లలో చాలా మెడల్స్ సాధించానని తెలిపారు. ప్రముఖ పోటీల్లో సైతం గోల్డ్ మెడల్స్ సాధించానని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సహాలు ఉన్నా.. అవార్డుల విషయంలో మాత్రం తన ప్రతిభను గుర్తించ లేదనే ఓ ఆవేదన అయితే తనకు ఉందన్నారు. తనకు అవార్డు కేటాయించడంలో కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయానికి రాలేదా? లేక ఇతర మరేమైన కారణాలు ఉన్నాయా? అనేది తనకు తెలియదని చెప్పారు. తాము అన్ని వివరాలతో ఖేల్ రత్న అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు సైతం చేసుకున్నామని వివరించారు. ఇటీవల క్రిడల అవార్డుల ప్రకటనలో తన పేరు లేక పోవడం తనకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించి.. అన్ని వివరాలు సమర్పించామని పేర్కొన్నారు. దాంతో తనకు ఖేల్ రత్న అవార్డును ఇవ్వాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పుపై కేంద్రం సానుకూలంగా స్పందించి.. తనకు అవార్డు అందజేస్తుందని భావిస్తున్నట్లు జ్యోతి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న టోర్నమెంట్లకు అన్ని విధాలా తాను సిద్ధమవుతున్నానని స్పష్టం చేశారు.

## కుప్పంలోగ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్

### సిఎం చంద్రబాబు వెల్లడి

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పంలో గ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని అమెరికాకు చెందిన వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ ప్రారంభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. రాయలసీమలో ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగ నైపుణ్యాలు కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఇదని ఆయన పేర్కొన్నారు. అమెరికా సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వచ్చే ఐదేళ్లలో ఈ సంస్థ ద్వారా 50వేల మందికి శిక్షణ అందించనున్నట్లు సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో వందమంది పారిశ్రామికవేత్తలను తయారు చేయడంతో పాటు 30వేల మంది యువతకు ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు కల్పిస్తారని వివరించారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి ప్రాధాన్యత

### - మంత్రి సత్యకుమార్‌యాదవ్

**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం అరాచకపాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, ఏడునెలల క్రిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి పాలన సాగిస్తోందని రాష్ట్రమంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. రాయలసీమజిల్లాల్లో బిజెపి కూడా బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలు అమలుచేసి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడం జరుగుతోందన్నారు. వైసిపి ఎన్ని ఆరోపణలు చేసినా, కుట్రలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. కూటమిలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలసి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలుచేసేందుకు సిద్ధమవుతోందని అన్నారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధిచేసేందుకు కేంద్రం సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు.



ఈ కార్యక్రమానికి మంత్రి సత్యప్రసాద్ హాజరై పార్టీలో సామాన్యకార్యకర్తగా ప్రవేశించిన సామంచి శ్రీనివాస్ నేడు జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులవడం బిజెపికి మంచిరోజులేనని అన్నారు. ఆయన నాయకత్వంలో తిరుపతి జిల్లాలో పార్టీనాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు నూతన అధ్యక్షుడిని దుశ్శాలువలతో, పుష్పకిరీటాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు చెందిన కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, బిజెపి ఎమ్మెల్యేలు, పలువురు నాయకులుపాల్గొన్నారు.

## త్వరలో అక్రెడిటేషన్లిస్తాం: మంత్రి పార్థసారధి

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త :** అక్రెడిటేషన్ల జీవో పై కసరత్తు పూర్తయిందని, త్వరలో జివో విడుదలచేసి సకాలంలో అక్రెడిటేషన్లిస్తామని సమాచారా పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనని కలిసిన ఏపియుడబ్ల్యుజె ప్రతినిధిబృందంకు ఆయన ఈ హామీనిచ్చారు. అక్రిడిటేషన్ల జారీలో గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలు తొలగించి అర్హులయిన వారందరికి అక్రిడిటేషన్లు జాప ్యం లేకుండా ఇవ్వాలని ప్రతినిధి బృందం కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజెరాష్ట్రా ్ట ధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ఐజెయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె జయరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి సురేష్‌కుమార్‌రెడ్డి వున్నారు.

## సింహాచల భూ సమస్య: దేవస్థానానికి ప్రత్యామ్నాయ భూములు

### - కోర్టు వ్యాజ్యాల పరిష్కారానికి చర్యలు

**శాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సింహాచల భూముల సమస్యలకు ప్రభుత్వం శుభం కార్డు వేయబోతోంది. అంతేకాకుండా 12 వేల కుటుంబాలకు శుభవార్త చెప్పింది. సింహాచల దేవస్థానం భూములలో నిర్మించుకున్న భవనాలు రెగ్యులరైజ్ కాక, వేలాది కుటుంబాలు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. శిధిలమైన భవనాలను పునర్ నిర్మించుకోవడం, లేదా స్వల్ప మరమ్మతులు చేపట్టిన దేవస్థానం అధికారులు అడ్డుపడుతూ వస్తున్నారు. ఉన్న ఇంటిని విక్రయించి శుభకార్యాలు చేసుకుందామనుకున్న వారికి సైతం ఈ రెగ్యులరైజేషన్ సమస్య అడ్డుపడుతూ వచ్చింది. ఈ భూములకు సంబంధించి కొంతమంది కోర్టులకు ఎక్కడం వలన ఈ సమస్య అపరిష్కృతంగానే నిలిచింది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు దీనికి సంబంధించి చర్యలు చేపట్టాలనుకున్నా సాధ్యం కాలేదు. 201819 మధ్య అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై తీసుకున్న చర్యలు కూడా ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఏదో ఒక విధంగా కొలిక్కి తీసుకురావాలని భావించి, పంచ గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను అమరావతికి పిలిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బుధవారం జరిగిన సమావేశంలో పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచల దేవస్థానానికి గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలలో 420 ఎకరాలు భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ భూమికి బదులు 610 ఎకరాలు భూమిని, సింహాచల దేవస్థానానికి, అనువంశిక ధర్మకర్తలకు సమాన రిజిస్ట్రేషన్ విలువతో బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూముల విలువ 5,300 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ 420 ఎకరాల భూమిలో ఉన్న భవనాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 12 వేల కుటుంబాలకు ఎంతో మేలు జరగనుంది. ఇది ఇలా ఉండగా గాజువాకలో ఈనాం భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఆయా భూములకు సంబంధించి వివిధ కోర్టులో ఉన్న కేసులన్నింటిపై గురువారం కౌంటర్ దాఖలు చేయాలని కూడా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
**గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.**

**ఓ.ఎ.నెం.335/2021**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఆర్ఎసిపిసి-1), విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహించువారు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు

మరియు

1. పబ్బతి ఎమ్‌కెవి లింగేశ్వరరావు, తండ్రి : సత్యనారాయణ,
2. మంచుకొండ తాయారు, భర్త : శ్యామ్.

టు,
డి1 : పబ్బతి ఎమ్‌కెవి లింగేశ్వరరావు, తండ్రి : సత్యనారాయణ, నివాసం : ఇ.నెం. 6-79, గాంధీ చౌక్, గన్నవరం, కృష్ణాజిల్లా - 521101.
డి2: మంచుకొండ తాయారు, భర్త : శ్యామ్, డి.నెం. 8-1-63/23/1, నౌకా నగర్, పోలమాంబ టెంపుల్ రోడ్డు, పెదవాల్తేరు, విశాఖపట్నం - 530003. ... ప్రతివాదులు

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున **ఓ.ఎ.నెం.335/2021, తేది. 03.02.2025న** జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం **రూ.1,06,25,675.45 పై** వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్ల కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది. 03.02.2025న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
**(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 20 జనవరి, 2025న ఇవ్వడమైనది)**

**సం/- అధీకృత అధికారి వారి సంతకం**
**సమను జారీ చేయు వారు**

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-02-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL9882079, 9941331, 0068809, 0068424, 0096771, 0146084, 0157562. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL9906872, 0036695, 0032085, 0159325. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9850231. చీరాల - సంత బజార్; PEJ9SGL10029776. కడప - భాగ్యనగర్ కాలనీ; PGA9SGL9846499, 0034365, 0096373. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10025209. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0049255, 0096885, 0108774, 0154384. గూడూరు; P5N7SGL8708895, 0079215, 0115490. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9842481, 9945300. కాకినాడ - జగన్నాయకపుర్; PBW1SGL9920367, 9917146, 9944782, 0009202. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9847189, 0030629, 0085377, 0094845, 0177319, 0169187. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10019196. తుని - సినిమా రోడ్; PBW9SGL9843760, 0021699. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9848189, 9932263, 9980792, 0100595, 0096145, 0103216, 0101088. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL9863850, 9868176, 9958784, 9976330, 0003373, 0018372, 0048040, 0128764, 0171212. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL9845730, 9971644, 0030522, 0030880, 0066420, 0066909, 0140680, 0177324, 0175137. (13-02-25) గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548, 9849474. హిందూపరం - ధన లక్ష్మి రోడ్; PEG4SGL9846135, 9859229, 0082116, 0140762, 0170266, 0176016, 0169249. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9861142, 0023409, 0023825, 0138508. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9863448, 9961895, 9965800, 0101696, 0109779. వంర్కాపుర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9507524. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL10127625. వైజాగ్ - బీజీఎల్; P408SGL9884529, 9885529, 9880577, 9902558, 9956026, 9995625, 0060179, 0060578, 0085619, 0100420. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL9885638, 9996095, 0020557, 0035730, 0034865, 0062040. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9868710, 9869530, 9928194, 0087632, 0078676, 0101580, 0110433. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL10007180, 0144350. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL10067264, 0112989. వైజాగ్ - పెదవాల్తేరు; PI56SGL9850037, 9872224, 0178230. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9917077, 9972087, 0052430, 0049404. (14-02-25) నంద్యాల - శ్రీనివాస్ నగర్; PE01SGL9848308, 9934234, 9952698, 0061626, 0096579, 0096354, 0146866, 0152560. నరసరావుపేట - అరుండేల్‌పేట; PE02SGL9894999, 9927876, 9990888, 0023733, 0086056, 0100900, 0173257, 0170697. నెల్లూరు - బీజీఎల్; P468SGL9958615, 0101404, 0110780, 0146392, 0156608, 0172613, 0174129. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL9869848, 9997972. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL9860062, 0066853, 0068936, 0127072. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL9923447, 9923750, 9980437, 9990518, 0060494, 0086826. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9992012, 0083929, 0152645. పిలేరు - కడప రోడ్; PEG3SGL10053829, 0078803, 0178495. (17-02-25) కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9886422, 9965495. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9868219, 9903514, 9958491, 9990736, 0036744, 0046334, 0061371, 0112336. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9843864, 9859621, 9873795, 9920678, 9971874, 0081661, 0084991, 0097792, 0139190, 0159766, 0159567. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9920195, 9990238. సూళ్ళూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL9862391, 9897903, 9916660, 9940519, 9969060, 9981962, 0054717, 0080561, 0088210, 0127034, 0144935. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9849878, 9850480, 9872197, 9887058, 9884795, 9885002, 9921332, 9927674, 9939633, 9977284, 0017237, 0016419. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9215900, 9499991, 9848261, 9868231, 9907076, 9963112, 9963773, 9963435, 9963975, 9977901, 0003508, 0037651, 0085069, 0138727, 0152938. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10037119, 0088439. (18-02-25) శృంగవరపు - కోట; PBW6SGL9873206, 9870092, 9882401, 9907183, 9903617, 0008036, 0095867, 0114779. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL9942367, 0077481, 0097273. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10077470. తిరుపతి - బీజీఎల్; P442SGL9885402, 9979558, 9995936, 0156604. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL9522032, 9957568, 9957279, 0107898. విజయవాడ - భవానిపురం; PMB1SGL9846901. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9918940, 9977912, 0176254, 0175613. వైజాగ్ - మధురవాడ; PI93SGL9881867, 9981542. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9849172, 9922885, 9916374, 9944288, 9955909, 0022609, 0030719, 0100606, 0111356, 0111513, 0112671, 0111645, 0130633, 0174386, 0174083, 0169921. (19-02-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10052652, 0048423, 0108457, 0155904, 0179572. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9857334, 9956369, 0021791, 0034394, 0155218. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL9990289, 0002493. విజయవాడ - ఇబ్రహింపట్నం; PMB6SGL9886072, 9919557, 0019239. విజయవాడ - ముగల్‌రాజ్‌పురం; PGA8SGL9850996, 0034536, 0179670, 0178141. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL10006247, 0142134.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

అందరితో మర్యాదగా ఉండాలి. కాని సన్నిహితంగా కొందరితోనే ఉండాలి.

న-వి.జాన్సన్

# హృదయవిదారకం..


శ్రవణా నక్షత్రంలో మోని అమావాస్య రావడంతో ప్రయాగ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద కుంభమేళాకు ఇసుకేస్తే రాలనంత మంది భక్త కోటి విచ్చేసారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుఝామున సంగం ఘాట్ వద్దజరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది భక్తులు దుర్మరణం పాలైన విషాద ఘటన యావత్ భక్తుల మనసులనుకలచివేసింది. నిజానికి బుధవారం జరిగిన సంఘటనకు భాష్యాలు చెప్పడం కష్టతరం. త్రివేణి సంగమం ప్రాంతంలో కుంభమేళాలు కొత్తేమీ కాదు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలోనూ, అక్కడి ప్రభుత్వాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. కుంభమేళా మరో నెల రోజుల పాటు జరుగుతున్నప్పటికీ మోని అమావాస్య రోజున అమృత పుణ్యస్నానం చేయాలని భక్తజనులు ఆత్రుత పడుతుంటారు. అందుకు తగ్గట్టుగా ముందుగానే అన్నీ ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ పుణ్యస్నానాలకు దాదాపు పది కోట్లమంది వస్తారని అంచనాతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. కుంభమేళా మొదలైనప్పటినుంచి యావద్భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు త్రివేణి సంగమ స్నానానికి తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆ ప్రాంతంలో ఎన్నో వందల స్నాన ఘట్టాలు కూడా ఏర్పాటు చేసారు. గంగానది పొడవునా ఉండే ఈ ఘాట్‌లలో ఎక్కడ్డినా స్నానం ఆచరించేలా జరిగిన ఏర్పాట్ల గురించి భక్తులకు తెలుసు. కానీ పరమ పవిత్ర దినం రోజున త్రివేణి సంగమంలో స్నానం మోక్షాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో ఎక్కువ మంది అమృత పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వచ్చారు. అక్కడ పుణ్యస్నానం చేస్తే సకల పాపాలూ తొలగిపోయి పుణ్యం లభిస్తుందని అభిలషించారు. స్నానాలలో పాటు దానధర్మాలుచేయడం వలన శుభఫలితాలు,పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. పితృ తర్పణాలు కూడా ప్రతీతి గత పది రోజుల్లో 15కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, ఈఒక్క రోజునే భక్తకోటి తరలివచ్చారు. సాధు సంతులు, అఖాడాలు, బాగా సాధువులు, కిన్నెరలు తరలి వచ్చారు. సామాన్యులు అదే తపనతో సామాన్యులు వచ్చారు. తెల్లవారుఝామునే పుణ్య స్నానాలు చేసి, దానధర్మాలు, పితృకార్యా లు ఆచ రించుకోగలిగితే రద్దీని తట్టుకోవచ్చునని భక్తులు భావించా రు. ముందు రోజు రాత్రే స్నానఘట్టాలు చేరి అక్కడేఇసుక తిన్నెలపై విశ్రాంతి తీసుకున్నారు. వారు మేలుకునే సరికి బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక్కసారిగా దూసుకు రావడం, అప్పటికే ఉన్న వారు మేలుకొని వారి ప్రయాణ సామాగ్రి శ్రద్ధ చేసు కోలేక జరిగిన తొక్కిసలాటలో దుర్మరణం పాలయ్యారు. ఎన్నో ఘాట్లున్నా త్రివేణి సంగమ ప్రాంతంలో ఉన్న సంఘం ఘాట్ వద్దకే అందరూ చేరుకున్నారు. ఇక్కడ స్నానం చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందనే ఉద్దేశంతోఅధిక సంఖ్యలో భక్తులు ఈ ఘాట్‌కి చేరుకున్నారు. అఖాడాలు, సాధు సంతులు ఉదయం పూట రెండుసార్లు స్నందకు చేయాల్సి వస్తుంది. జరిగిన దుర్ఘటనతో వారినిసాయంత్రం వరకు కదళీ రావద్దని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిలిపివేసి భక్తుల రాకపోకలు నియంత్రించడంలో మరింత పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. 1954 లో ఫిబ్రవరి 3న నిర్వహించిన తొలి కుంభమేళాలో దాదాపు 800 మంది భక్తులు ప్రణకు అనంత వాయువుల్లో కలిసి పోయారు. భక్తి పారవశ్యంలో రద్దీని సైతం లెక్కచేయ కుండా తీర్థయాత్రలకు వచ్చే భక్తులకు ఇలాంటి సందర్భాలు ఎదురవుతుంటాయి. నిన్నగాక మొన్న తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా టోకెన్‌ల క్యూ కోసం పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. అదికేవలం అధికారుల మధ్య సమన్వయం లేక మానవ తప్పిదం కారణంగా జరిగింది. ఈసారి అలా కాదు ఒకరోజు పుణ్య స్నానాలు చేయాలన్న తలంపుతో చిక్కుకున్నారు. నిన్ననే జరిగిన మరో సంఘటన కూడా ఈ కోవలోదే. అయితే ఆ సంఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. జైనుల కొలిచే ఆదినాథ్ దేవుని అభిషేకం కార్యక్రమానికి వచ్చిన భక్తులు సామర్థ్యానికిమించి అక్కడ ఏర్పాటు చేసిన వేదిక పైకెక్కి కిందపడి నలిగిపోయారు. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్ర స్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39మంది మృతిచెందారు. 2005 లో రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 350 మంది భక్తులు మృతిచెందారు. రాజస్థాన్‌లోని చాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వదంతిని నమ్మి భక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడం వల్ల జరిగింది. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లోని దాటియా జిల్లాలోని రతన్‌గఢ్ ఆలయం వద్ద వంతెన కూలబోతోందన్న వదంతి 115మందిని బలితీసుకొంది. మరికొన్ని తొక్కిసలాటల్లోనూ పదుల కొద్దీ జనం మృతిచెందారు. భక్తుల రద్దీతో జరిగిన తొక్కిసలాటల గురించి చెప్పుకోవాలంటే గతంలో గోదావరి నది పుష్కర సమయంలో 27 మంది చనిపోయారు. పాలకులు అన్నీ జాగ్రత్తలు తీసుకున్నా, ఎక్కడి కొన్ని లోటుపాట్లు కారణంగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయి. తాజాగా జరిగిన తొక్కిసలాట కేవలం చీకటి రాత్రులు కావడం, ఒకే ఘాట్‌లో స్నానం చేస్తే పుణ్యం వస్తుందనే భక్తి భావనతో అందరూ ఒకే చోటకు

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవాదులకు మనం అర్హులం అనే భావన లోనే గౌరవం ఉంటుంది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## జమిలి ఎన్నికలు నష్టమే!

ఇకపైదేశంలో జరిగేసార్వత్రికఎన్నికలు జమిలి ప్రాతి పదికపై జరిపేందుకు కేంద్రప్రభుత్వం సమయాత్తమవుతోంది. అయితే జమిలీఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగమూలాలకువిఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేకస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకోసంపోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం మంచి చర్యకాదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఎంతఖర్చు అవుతుందనే విషయంపై సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ గత ఏడాదిలోనే అంచనాలను విడుదలచేసింది. ఒకేసారిఎన్నికలు నిర్వహిస్తేరూ.10 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అసెంబ్లీకి ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికయిన తరువాత సెషన్సు జరుగుతున్నంత కాలం హాజరు అవ్వాలి. వీరికి అత్యధిక జీతాలు ప్రజల సొమ్మునుండి చెల్లింపబడుతున్నాయని తెలుసుకోవాలి. నియోజకవర్గ సమస్యలను సభకునివేదించి పరిష్కారాలనుసూచించాలి. అంతేకాని సభకు హాజరు కాకుండా బయట నుండి విమర్శలు చేయడం సబబుకాదు. ఏవో కొన్ని విపత్కర పరిస్తుతులలో హాజరు కాకపోవచ్చు. అదివేరేసంగతి. తెలంగాణాలోప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమకు అసెంబ్లీకిరావడం ఇష్టం లేకుంటే రాజీనామాలు చేసి మరొకరికి అవకాశం ఇవ్వాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యం ఉండేది. కాని ఇప్పుడు రెండు నెలలకు కుదించారు. జనప్రయాణ రద్దీ దృష్ట్యా మళ్లీ 90 రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. అందువలన కూడా 90 రోజుల ముందు రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

## కేసులు రోజు వారీ విచారించాలి!

జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో రోజువారీ విచారణ జరపాలని సిబిఐ కోర్టును సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. గతంలో కూడా సుప్రీంకోర్టు ఎం.పి.ల, ఎమ్మెల్యేల కేసులను సత్వరం విచారణజరిపి పరిష్కరించమనిఆదేశించినా అమలుకు నోచుకోలేదు! ఇప్పుడుకూడా రోజువారీ విచారణ చేపట్టామన్నారుకానీ నిర్దిష్టకాలంలో పరిష్కారంచేయమనిచెప్పలేదు? అలాగే మరి ఇతర ప్రజా ప్రతినిధుల కేసుల మాటేమిటి? సుప్రీంకోర్టు ప్రజా ప్రతినిధుల కేసుల విషయంలో మరింత స్పష్టమైన ఆదేశాలుఇవ్వాలి. జడ్జీలకు నాట్ బిఫోర్‌మి సౌలభ్యాన్ని రద్దు చేయాలి. అలాగే విచారణ మధ్యలో జడ్జీలను బదిలీ చేయడం సరి కాదు! న్యాయ కోవిదులు వీటిపై చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ట్రంప్ చేతిలో చిన్నదేశాలు

అమెరికా గ్రేట్ అగైన్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తనవిధాన నిర్ణయాలతో అమెరికాకు ఉన్న నాయకత్వ స్థానాన్ని పక్కకు తప్పించేట్టుఉన్నారు. కంచెలతో అల్పాదాయా దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలి అనిచూడడం ఎంతవరకు సమంజసం. ఇప్పుడు ఒక్కటిమాత్రం స్పష్టంయూరప్ తన ప్రాభవాన్ని కోల్పోతున్నది. ఇక ఆసియా ప్రపంచ రారాజు కాబోతోంది. ఎందుకని భారత్ లాంటి దేశాలను ఇవ్వాళ ప్రపంచ విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయ్‌మరి. ఇకపోతే ఇండో పసిఫిక్‌గా మారడమే దీనికి పెద్ద నిదర్శనం. అవుతే ఇక ప్రపంచ వాతావరణ ఒప్పందం 2015 నాటి పారిస్ ఒప్పందం నుండి బయటికి వచ్చి అమెరికా లాంటి దేశాలు మరింత బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ మరింతప్రభావాన్ని కోల్పోతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## అధికారులను నియమించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎక్కువగా కృషి చేస్తుంది. టీచర్స్, లెక్చరర్స్, నియామకాలనుచేపట్టడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులను కూడా నియమించాలి. ప్రతి జిల్లాలో చాలా తక్కువమంది మండల విద్యాశాఖ అధికారులుండడం వలన ఇతర మండలాలను ఇన్చార్జిగా అదనపు విధులను నిర్వహించడం వలన పరిపాలన పర్యవేక్షణ ఇబ్బందులున్నాయి. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాల విద్యార్థులకు విద్య అభివృద్ధికి కృషి చేయాలి. నియామకాలు పూర్తి అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శత ప్రయోగాల వేదిక శ్రీహరికోట

***వందవ ప్రయోగం జిఎస్‌ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్‌ఎల్వీ 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్‌ఎల్వీసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46 ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం.***

డి జె మోహన రావు

శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నుండి జనవరి 29న తన వందవ ప్రయోగం జిఎస్‌ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్‌ఎల్వీ 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్‌ఎల్వీసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం. ఈ సందర్భంగా ఒకసారి మన అంతరిక్ష విజయ పరంపరను పునరావలోకనం చేసుకుందాం. స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలోనే దేశరక్షణ అవసరాలు, అభివృద్ధికి అంతరిక్ష పరిజ్ఞాన అవసరాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనా వ్యవస్థను ఏర్పరిచేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. భారత అంతరిక్ష పరిశోధనావ్యవస్థకు పితామహుడైన విక్రం సారాభాయ్ 1957లో రష్యా మొట్టమొదటి ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించిన తరువాత మనదేశానికి కూడా ఉపగ్రహ అవసరాన్ని నాటి ప్రధాని నెహ్రూకు తెలియజేసి సాంకేతిక పరిజ్ఞాన్ని సామాన్యులకుఅందుబాటులోకి తీసుకొచ్చేటప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చని ఒప్పించి, 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడయిన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్‌రీసెర్చ్ (ఇన్‌కోస్పార్)ను ఏర్పరిచారు. భవిష్యత్తులో ఇతర దేశాలు ఉపగ్రహనికి కావలిసిన సకల పరికరాలను అందించకపోవచ్చని ముందుగానే ఊహించిన సారాభాయ్ అవసరమయిన అన్ని భాగాలనూ దేశీయంగానే తయారు చేసేదిశగా ప్రయత్నం చేసారు. 1969లో ఇన్‌కోస్పార్ ఇస్రోగా రూపొందింది. ఉపగ్రహాలను తయారు చేయడంతోపాటు వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగిఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్‌శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్‌ఎల్వీ) ఉపగ్రహ వాహకనౌక రూపకల్పనకు నాంది పలికారు. మొదటి నుండి ఉపగ్రహాల నిర్మాణాన్నే దృష్టిలో పెట్టుకొని దానికి అవసరమైన భూ ఉపరితల లక్షణాలను అధ్యయనం చేసేందుకు కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాలనుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలు పెట్టారు. కానీ దీని చుట్టూ జనసంచారం ఎక్కువగా ఉండడం, పైగా ఆ కేంద్రం మినీ రాకెట్ ప్రయోగాలకే పరిమితం కావడం కారణాన్న భవిష్యత్తులో చేయబోయే భారీ రాకెట్ ప్రయోగాల దృష్ట్యా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం మరోచోట రాకెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అనువైన రాకెట్‌ప్రయోగ కేంద్ర స్థలం కోసం అన్వేషణలో అన్నిప్రాంతాలనూ పరిశీలిస్తూ రాగా శ్రీహరికోట దీవి ఆయన కంటపడింది. రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు ఎంత దగ్గరగా ఉంటే భూమ్యాకర్షణను అధిగమించి పైకి వెళ్లేందుకు రాకెట్‌కు అంత తక్కువ ఇంధనం ఖర్చౌతుంది. శ్రీహరికోట భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం ఇస్రో ఈస్థలాన్ని ఎంచుకోవడానికి ఒక కారణం. భౌగోళికంగా సాంకేతికంగా, ప్రపంచంలోనే



ప్రథమ స్థానంలో ఉన్న ఫ్రెంచి గయానాలోని కౌరు రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు కేవలం ఏడు డిగ్రీల అక్షాంశంలోనూ, ఎంతో గొప్పదిగా చెప్పుకునే అమెరికాలోని కేఫ్ కెన్నెడీ రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు 28 డిగ్రీల అక్షాంశంలోనూ ఉండగా శ్రీహరికోట 13డిగ్రీల 43 సెకండ్ల అక్షాంశం మీద ఉంది. భూమధ్య రేఖకు అత్యంత దగ్గరగా ఉన్నకేంద్రాల్లో ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఇంకా రాకెట్ ప్రయోగ దిశలో భూభాగాలేవీ లేకపోవడం, ఒకవేళ ప్రయోగమేదైనా విఫలమైనా రాకెట్ శకలాలు సముద్రంలో పడిపోయేందుకు వీలుండడం లాంటి కారణాలు కూడా కలిసి రావడం దీనిప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 1969 లో శ్రీహరికోట రాకెట్ కేంద్రంగా ఎంపికైంది. ఇక్కడ నుంచి 1979 ఆగస్ట్ 10న ఎస్‌ఎల్వీ 3ఇ1 రాకెట్ ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని ప్రయోగించింది. కానీ ఈ ప్రయోగం సఫలం కాలేదు. షార్‌నుంచి ఇస్రో జరిపిన 99ప్రయోగాల్లో 9 మాత్రమే విఫలమయ్యాయి. విజయవంతమైన ప్రయోగాల్లో 129 స్వదేశీ ఉపగ్రహాలను, 433విదేశీ ఉపగ్రహాలను, రెండు ప్రైవేట్ ఉపగ్రహాలను, ఒక గగనయాన్ టెస్ట్ వెహికిల్ డీ వన్, 18స్టూడెంట్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. 2008 లో చంద్రయాన్1 , 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకేరాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ రికార్డు, 2017లోజీఎస్‌ఎల్‌వి మార్క్3 ప్రయోగం, 2023లో చంద్రయాన్ 3విజయవంతమయ్యాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను కూడా విజయవంతమైంది. నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ (ఎన్వీఎస్) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది మనదేశంలోని వినియోగదారులకు అలాగే భారతభూభాగానికి మించి1500 కి.మీ విస్తరించి ఉన్న ప్రాంతానికి కచ్చితమైనస్థానం, వేగం, సమయ (పివిటి) సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది రెండురకాల సేవలను అందిస్తుంది. అవి ఒకటి స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ (ఎస్పీఎస్), రెండు రిస్ట్రిక్టెడ్ సర్వీస్ (ఆర్‌ఎస్). ఎస్పీఎస్ 20 మీటర్ల కంటే మెరుగైన స్థాన ఖచ్చితత్వాన్ని, సేవా ప్రాంతంలో 40నానోసెకెన్‌కంటే మెరుగైన సమయ కచ్చితత్వాన్ని అందిస్తుంది. రెండో తరం ఉపగ్రహాల్లో మొదటిదైన ఎన్వీఎస్01ను 2023 మే 29న జీఎస్‌ఎల్వీఎఫ్ 12 ద్వారా ప్రయోగించారు. తొలిసారిగా ఎన్వీఎస్01లో స్వదేశీ అణు గడియారాన్ని ప్రయోగించారు. ఎన్వీఎస్ సిరీస్లోని రెండో ఉపగ్రహం ఎన్వీఎస్02ను ఎల్1, ఎల్5, ఎస్‌బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్తో కాన్ఫిగర్ చేయడంతో పాటు సీబ్యాండ్లోని పేలోడ్ను దాని మునుపటి ఎన్వీఎస్01 మాదిరిగానే రూపొందించారు. ఇది 2250 కిలోల లిఫ్ట్‌ఆఫ్ ద్రవ్యరాశి, 3కిలోవాట్ల పవర్ హ్యాండ్లింగ్‌సామర్థ్యంతోస్టాండర్డ్ 2కె బస్ ప్లాట్ఫామ్ పై కాన్ఫిగర్‌చేయబడింది. ఐఆర్ ఎన్‌ఎస్‌ఎస్ 1ఈ స్థానంలో 111.75 డిగ్రీల ఉష్ణోగ్రతను అమర్చనున్నారు. ఎన్వీఎస్02 కచ్చితమైన సమయ అంచనా కోసం స్వదేశీ, సేకరించిన పరమాణు గడియారాల కలయికను ఉపయోగిస్తుంది. ఎన్వీఎస్02 ఉపగ్రహాన్నిఇతర ఉపగ్రహ ఆధారిత వర్క్ సెంటర్ల సహకారంతో యుఆర్ శాటిలైట్ సెంటర్ (యుఆర్‌ఎస్సి)లో రూపొందించి అభివృద్ధి చేసి, ఇంటిగ్రేట్ చేశారు. ఉపగ్రహం వివిధదశల్లో దాని పని తీరు సమ్మతి సమగ్ర ప్రీషిప్‌మెంట్ సమీక్ష డిసెంబర్ 27, 2024న పూర్తయింది. ఈ ఉపగ్రహాన్ని 2025 జనవరి 05న భారత ప్రయోగ కేంద్రం ఎస్డీఎస్సీ షార్కు పంపారు. ఇది విజయవంతం అయింది. జై భారత్ ! జై భారత్! ●

# ట్రంప్ టారిఫ్ ఆంక్షల బెదరింపులు

బి.మధుపాళి

డెబ్బైఎనిమిదేళ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం నుంచి మొదలుకొని జనవరి 20, 2025 రోజుల ప్రమాణ స్వీకారం చేసే వరకు సంచనాలకు తెరలేపుతూనే ఉన్నారు. అమెరికాలో తిష్టవేసిన అక్రమ వలసదారులంటూ కొందరిని గుర్తించి, అమానవీయంగా వారి కాళ్లకు, చేతులకు బేడీలువేసి, అంతర్జాతీయ నేరస్తుల వలె వారివారి దేశాలకు అమెరికన్ మిలటరీ విమానాల్లో తరలించడం లేదా డిపోర్టెషన్ కూడా చూస్తున్నాం. ఏ దేశమైనా తమ పౌరులను వెనక్కి తీసుకోవడానికి నిరాకరిస్తే ఆ దేశాల వస్తు దిగుమతులకు భారీగా టారీఫ్‌లు లేదా సుంకాలు విధిస్తామంటూ ఆంక్షల కొరడాతో తన అతితెలివిని ప్రదర్శించి ఒప్పిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అంటూనే యూఎస్‌కు బంగారు భవిష్యత్తు ఇస్తానని, తన దేశ పౌరులను అధిక ధనవంతులుగా మార్చుతానని పలుమార్లు ప్రకటనలు కుమ్మరించారు. కాళ్లకు, చేతులకు బేడీలు వేసి అమానవీయంగా, అమెరికాకు నష్టం కలిగించే అన్ని దేశాల మెడలపై అధిక సుంకాల కత్తులను జులుపుతానని, భారత్‌తో సహా ఏ దేశాన్ని వదలనని బెదిరిస్తున్నారు. విదేశీ వస్తు దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తూ, అమెరికన్ పౌరులపై పన్నుభారాన్ని పూర్తిగా తగ్గిస్తానని, అసలు ఆదాయ పన్నువిధానాన్ని తొలగిస్తానని తన వీరప్రతాపం చూపిస్తున్నారు. డిపోర్టేషన్ చేస్తున్న సైనిక విమానాలను అనుమతించేది లేదని అడ్డుకునే ప్రయత్నాలుచేస్తున్న బ్రెజిల్, మెక్సికొలంబియా, గ్వాటెమారా, హోండూరస్, ఎల్‌సాల్వడార్ లాంటి దేశాలను టారీఫ్ ఆంక్షల బెదిరింపులతో లొంగదీసుకోవడం జరుగుతుంది. చైనా వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించడంతోపాటు మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామని నిర్ణయించడంతో ట్రంప్ టారీఫ్ సంక్షోభంతో ప్రపంచ దేశాలు గజగజవణుకుతున్నాయి. నిజానికి ఒక దేశ వస్తు దిగుమతులపై విధించే టారీఫ్ లేదా సుంకం అనేది దేశీయ పన్నుగా మాత్రమే పరిగణించబడుతుంది. విదేశాల నుంచి అమెరికాకుచేరే ప్రతి వస్తువుపై దిగుమతి సుంకం లేదా టారీఫ్ అనే పన్నును అమెరికన్ వినియోగదారులు మాత్రమే చెల్లిస్తారని విశ్లేషిస్తున్నారు. అందుకే కాబోలు, అమెరికన్ పౌరులకై పన్నుల భారాన్ని తగ్గించేందుకు సుంకాలను పెంచుతున్నామని ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. ఉదాహరణకు చైనాలో తయారై అమెరికాకు దిగుమతి అయిన ఒక కారు ఖరీదు 50,000 అయితే దానిపై 12,500 సుంకాన్ని దిగుమతి చేసుకున్న అమెరికన్ కంపెనీ మాత్రమే చెల్లిస్తుందని తెలుసుకోవాలి. ఇదే కారును అమెరికన్ వినియోగదారుడు కనీసం 70,000 చెల్లించి కొనాల్సి వస్తుంది. అనగా 50,000 ఖరీదైన కారును సుంకం విధించడంతో 70,000లకు అమెరికా వినియోగదారుడే కొనడం వల్ల ట్రంప్ పెంచిన టారీఫ్ భారం దిగుమతిచేసిన దేశంపై (చైనా)కాకుండా దిగుమతి చేసుకున్న దేశంపై (అమెరికా) మాత్రమే పడుతుందని గమనించాలి. అనగా ట్రంప్ పెంచనున్నా టారీఫ్ ఆర్థికభారం అమెరికా వినియోగదారులపై మాత్రమే పడడంతో నేటి ట్రంప్ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని తన పిడివాదాన్ని వినిపిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌లను పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు అమెరికాలో చుక్కలను చూస్తాయని, కొన్నవారికి పరోక్షంగా టారీఫ్ ఆర్థికభారం వాతలు పడతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఎగుమతి చేసే వస్తువులకు ఆ దేశాలు సుంకాలను పెంచవద్దని, ఆ హక్కు తమకు మాత్రమే ఉందని నేరుగానే ట్రంప్ చెబుతున్నారు. గెలిచినా, ఓడినా తానదే పైచేయిగా ఉండాలనేతత్వం ట్రంప్‌ది మాత్రమేకాదు. అమెరికన్లదికూడా అని గత చరిత్ర రుజువు చేసింది. ప్రస్తుత ట్రంపరితనం చేస్తున్నది. అమెరికన్ డాలర్‌ను అంతర్జాతీయ ద్రవ్యంగా గుర్తించకపోతే లేదా అలాంటి ఆలోచనలు చేస్తే ఆ దేశాల అంతుచూస్తానని ఆర్థికంగా ట్రంప్ ఆవేశపడుతున్నాడు. మేం ఏంచేసినా ప్రపంచదేశాలు తలవంచుకొని వినాల్సిందేఅంటూ ప్రత్యక్షంగానే హెచ్చరిస్తున్నారు. మేధో వలసలతో అన్ని దేశాల నుంచి సర్వోన్నత మేధావులను ఉచితంగా తమ దేశానికి రప్పించుకొని, పౌరసత్వం ఇస్తూ తను అగ్రరాజ్యంగా వెలు గొందుతున్న అమెరికా, ఒకవేళ వారందరినీ డిపోర్టేషన్ చేస్తే ట్రంప్ అమెరికా చుట్టు అజ్ఞానపు చీకట్లు కమ్ముకుంటాయని డొనాల్డ్ మరిచిపోయారు కాబోలు. ●

# ఉద్యోగ కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం పెట్టుబడిదారుల్లాగా ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే మన పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు. డెమోక్రసీ దేశంలో ప్లూటోక్రసీగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని మన కార్పొరేట్లో పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పన చేసేందుకు ఎన్ని రాయితీలు కల్పించిన ఉద్యోగ కల్పన అంతంత మాత్రంగానే ఉంది. అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలుపెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారివాదన. పెట్టుబడిదారులకు లాభాలు పెరిగేందుకు పని గంటలు పెంచుతారని 150సంవత్సరాల క్రితమే కార్ల్‌మార్క్స్ అన్నారు. యువజనులు సుదీర్ఘ గంటలపాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకు నేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా? యువతలో నిరుద్యోగత 2011–12లో ఆరుశాతం ఉండగా 2022–23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలో లేవు. ఇక పనిగంటలు పెంచి ఉన్న యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవుకదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేదని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాని శాసించే పరిస్థితి వచ్చింది. యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పనకు. కానీఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని, 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులుపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది. ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలోయువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. నిరుద్యోగంతో విదేశాలకు పోయేవారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యా ఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే మన




దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ప్రజలకు కనీస అవసరాలు తిండి వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకాపెరిగే, ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పని చేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగాపాలు పంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈదేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిరక్ష్యం చేస్తున్నందున యువతి జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే. అయితే శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నా రని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవదూరంకాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళ జాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీని వల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగిఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24శాతం, అమెరికాలో52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతోఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. నేడు మౌలిక వసతుల కల్పనకోసం ప్రభుత్వాలు భారీగా ఉద్యోగకల్పనతో ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల ఆదాయాలు, డిమాండు

# నీటి సమస్యను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి

## -మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,జనవరి 29,ప్రభాతవార్త:** చిట్టినగర్ సొరంగం నుండి కారుతున్న నీటి సమస్యను అరికట్టే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన చిట్టినగర్,మొగల్రాజపురం,శ్రీనగరాజపురం లోని కొండ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల క్షేమం ఎంతో ముఖ్యమైందన్నారు. నగర పరిధి లోని కొండ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి,ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలు నివసిస్తున్న కొండ ప్రాంతాల్లో ఉన్న కొండలను జియాలజిస్టులతో ప్రత్యేక పరీక్షలు చేయించి వాటి నివేదికలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీప్లానర్ జీవిజీఎస్వి ప్రసాద్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,సూపరిండెంటెంట్ ఇంజనీర్(వర్క్స్) పి.సత్యన్నారాయణ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

## -మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జనవరి 29, ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో చేసిన అప్పులు కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారాయని ఆంధ్ర రాష్ట్రం దివాళా తీసిన ఆర్థిక




వ్యవస్థతో అతలాకుతలం అయ్యిందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదలచేశారు. ఐదేండ్ల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పాలనంలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఏడాదికి రూ.71 వేల కోట్లు, వడ్డీ చెల్లింపు భారం రూ.1.40 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. జగన్ చేసిన అప్పులు అవినీతి అక్రమాలు నేటి కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారి ప్రజలపాలిట శాపంగా పరిణమించి తుదకు అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తంచేశారు. గడచిన ఏడునెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22,000ల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఐదేండ్ల పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.8 లక్షల ప్రజాధనాన్ని కొల్లగొట్టాటరని మండిపడ్డారు.

# జగ్గయ్యపేట యర్రకాల్వ, వేపలవాగు ప్రక్షాళనకు ప్రత్యేక నిధులు ఇవ్వండి

## -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.




**జగ్గయ్యపేట, జనవరి 29, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని యర్రకాల్వ, వేపలవాగు ప్రక్షాళనకు ప్రత్యేక నిధులు మంజూరు చెయ్యాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కోరారు. బుధవారం విజయవాడలో పట్టాభిని కలుసుకున్న రాఘవేంద్ర డంపింగ్ యార్డులోవున్న లెగసి మొత్తాన్ని క్లీర్ చేసేందుకు సహకరించాలని, చెత్త కలెక్షన్‌కు కావాల్సిన డంపర్ బిన్‌లు, ఎలక్ట్రికల్ ఆటోలు, పుష్‌గార్డులు కూడా ఏర్పాటు చేయాలని విన్నవించారు.

# గిరిజన మహిళపై ఎమ్మెల్యే దాడి ఆటవిక చర్య

## ఎంపి వైవి సుబ్బారెడ్డి ఖండన

**ఎ కొండూరు, జనవరి 29, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో రెండు గిరిజన కుటుంబాల మధ్య సిమెంటు రోడ్డు



నిర్మాణం విషయంలో ఏర్పడిన వివాదంలో తిరువూరు అధికార పార్టీ ఎమ్మెల్యే భూక్యా చంటి అనే గిరిజన మహిళపై ఎమ్మెల్యే అకారణంగా దాడి చేసి గాయపర్చి అవమానభారం భరించలేక పురుగుమందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి ఆసుపత్రి పాలై ప్రాణాలతో బైటపడటం ఎమ్మెల్యే దాడి ఆటవిక చర్య అని వైవి సుబ్బారెడ్డి ఖండించారు. ఈ దాడి వైనాన్ని వైసిపి ఎంపి (రాజ్యసభ) ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి ఇన్‌చార్జ్ వైవి సుబ్బారెడ్డిని మాజీ ఎమ్మెల్యే తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో కలిసి దాడి చేసిన సంఘటన గురించి వివరించినట్లు స్వామిదాస్ బుధవారం మీడియాకు తెలిపారు. స్వామిదాస్ వెంట వైసిపి రాష్ట్ర నాయకుడు నరెడ్ల వీరారెడ్డి మాజీ సర్పంచ్ భూకా శ్రీను వైసిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడు రవికుమార్ పాల్గొన్నారు.

# ఇస్రో నూరోప్రయోగం సూపర్ సక్సెస్‌తో హర్షం



**ఎ కొండూరు, జనవరి 29, ప్రభాతవార్త :** శ్రీహరికోట రాకెట్ ప్రయోగశాల నుండి బుధవారం ఇస్రో 100వ ప్రయోగం సూపర్ సక్సెస్ కావడంతో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు జడ్పీ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు. ఇస్రో శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా అభినందిస్తూ జయహో ఇస్రో జయహో ఇండియా నినాదాలతో హోరెత్తిస్తూ అక్షరరూపంలో అభినందనలు తెలిపారు. హెచ్ఎం జిఎం స్వర్ణ కుమార్ మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల శ్రమ కృషి విజయవంతం కావడం భారతదేశానికి గర్వకారణమని ఇలాంటి ప్రయోగాలు నిర్వహిస్తున్న ఇస్రో చైర్మన్ నారాయణన్‌ను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ఎం స్వర్ణకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.


# నీట్, జెఇఇల్లో ఉత్తమ ర్యాంక్‌ల కోసం ఆకాష్ ఎయిమ్

**విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త :** మెడిసన్ ఇంజనీరింగ్ సీట్ల సాధనకోసం ఎయిమ్ ఫర్ ఎక్స్‌లెన్స్ పేరిట సరికొత్త ప్రోగ్రాంకు రూపకల్పన చేసినట్లు ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్‌విఎస్ నరేష్ తెలిపారు. బుధవారం విజయవాడలోని తమ సంస్థ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతు స్క్రీనింగ్ పరీక్షద్వారా ఎయిమ్ ప్రోగ్రాంకు ప్రత్యేకంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని, ఎటువంటి ఫీజు



వసూలు చేయమన్నారు. వారికి దేశవ్యాప్తంగా ఏకీకృత సిలబస్ ప్రకారం అత్యుత్తమ బోధనను, మెటీరియల్‌ను అందిస్తామన్నారు. ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్ఐటిల్లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు సాధించేలా శిక్షణ ఇస్తామన్నారు. విజయవాడ గుంటూరు ల్లోని తమ కాలేజ్ క్యాంపస్‌ల్లో ఈ సదుపాయం వుంటుందన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్, అకడమిక్ హెడ్ మెడికల్, దినేష్, జితేంద్ర, అకడమిక్ హెడ్ ఇంజనీర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ విభాగంలో జాతీయ సదస్సు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 29,ప్రభాతవార్త :** వర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి,సదస్సు డైరెక్టర్,ఇన్‌చార్జీ విసి ఆచార్య కె.గంగాధర రావు తెలిపారు.జనరేటివ్ ఏఐ ఆపర్చునిటీస్ అండ్ థ్రెట్స్ అనే అంశంపై యూజిసి సహకారంతో ఫిబ్రవరి 14,15తేదీల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంలో డాక్టర్ బి.బసవేశ్వరరావు,డాక్టర్ కె.లావణ్య,డాక్టర్ జి.నీలిమ,డాక్టర్ యు.సూర్యకామేశ్వరీ,డాక్టర్ ఆర్.వసంత,ఏ.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ వార్త

# ఆహార నాణ్యతను నోడల్ ఆఫీసర్లు తరచూ తనిఖీ చేయాలి : మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 29,ప్రభాతవార్త:** నగర పరిధిలో ఉన్న అన్ని అన్నా క్యాంటీన్‌లలో ఆహార నాణ్యతను నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తప్పకుండా పరిశీలించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం



ఉదయం తన పర్యటనలో భాగంగా ఆయన ఆర్టీసి వర్క్‌షాపు రోడ్,హెచ్‌బి కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. ఆర్టీసి వర్క్‌షాప్ రోడ్,హెచ్‌బి కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్లను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అన్న క్యాంటీన్లో అవసరమైన సదుపాయాల్లో ఎటువంటి మరమ్మత్తులు ఉన్న ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, కిచెన్లో ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణం ఉండేటట్టు చూసుకోవాలని, త్రాగునీరు నిరంతరం ఉండేలా చూసుకోవాలని, వాడుక నీటి పైప్‌లైన్‌లలో ఎటువంటి లీకేజి లేకుండా చూసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ రమ్యకీర్తన,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు,సూపరిండెంటెండ్ ఇంజనీర్(వర్క్స్) పి.సత్యన్నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయించుకోండి : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,జనవరి 29,ప్రభాతవార్త:** విజయవాడ నగరపాలక సంస్థ జారీ చేసిన పట్టాలను గజం కేవలం 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గాను జనవరి 30 ఆఖరి తేదీ అని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.పాయకాపురం,కొత్త రాజరాజేశ్వరీపేట ప్రాంతాల్లో విజయవాడ నగరపాలక సంస్థ వారు కేటాయించిన పట్టాలను గజం రూ.100కే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రధాన కార్యాలయం లోని నూతన భవనం,గ్రౌండ్ ఫ్లోర్‌లో జరుగుతోందని, ఇంకా ఇళ్ళ రిజిస్ట్రేషన్లు ఎవరైతే చేయించుకోవాలో జనవరి 30వ తేదీకల్లా ఇంటి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని,ప్రభుత్వం వారు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# కంచికచర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి సోదాలు

**కంచికచర్ల జనవరి 29 ప్రభాతవార్త:** 30వేలు రూపాయలు



లంచం తీసుకుంటూ ఏసీబీ పట్టుబడిన తహశీల్దార్ జాహ్నవి రెడ్డ, వీఆర్వో రామారావు. 30వేలు రూపాయలు లంచం తీసుకుంటుండగా తాసిల్దార్ జాహ్నవి వీఆర్వ రామారావు లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఏసీబీ డిఎస్పికిశోర్ బాబు మీడియాకు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ డీఎస్పీ మాట్లాడు తూ పరిటాల గ్రామానికి చెందిన మాగంటి కోటేశ్వరరావు దగ్గర తన తాలూకా పొలం అడంగల్ నందు పేర్లు తప్పు పడటం వల్ల వాటిని సరి చేయడం కోసం కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు తాసిల్దార్ వద్దకు వెళ్ళగా ఆమె ఈ తప్పులను సరి చేయటం కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేసినట్లు కోటేశ్వరరావు తెలియజేశారు. కోటేశ్వరరావు తన అడంగల్ నందు తప్పులు సరి చేయడం కోసం 30 వేల రూపాయలకు పాసు పుస్తకాలు జారీ చేయడానికి ఎమ్మార్వో తో మాట్లాడుకున్నట్లు అని తెలిపారు. మాగంటి కోటేశ్వరరావు ఏసీబీ అధికరణం ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం 30వేల రూపాయలు తాసిల్దార్ విఆర్ఓ రామారవు తీసుకుంటుండగా మేము రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ కిషోర్ బాబు విలేకరులకు తెలిపారు.

# ప్రతి వీధికీ అభివృద్ధి తిలకం

## - గుంటూరు తూర్పులో అభివృద్ధోదయం

## - ప్రతి రోజూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 29 ప్రభాతవార్త :** నగరంలోని నెహ్రూనగర్, శారదాకాలనీలో రూ.91.లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్స్, వాటర్ పైప్‌లైన్స్‌కు బుధవారం



గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకూ అభివృద్ధి తిలకం దిద్దుతామన్నారు. నియోజక వర్గంలోని 56 వ డివిజన్ నెహ్రూనగర్‌లో రూ.67.50 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు, డ్రైన్లు, ఆర్‌సిసి కల్వర్టులు, రూ.23.8 లక్షలతో వాటర్ పైప్‌లైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చినుకు పడితే చాలు అడుగు తీసి అడుగు వేయడానికి కూడా ఇబ్బందులు పడుతున్న కాలనీలను సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు వంటి విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రానికి సిఎంగా ఉంటే ప్రతి కాలనీల్లో కష్టాలనేవి కనిపించవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికంగా రాష్ట్రం ప్రగతి ప్రధాన నడుస్తోందన్నారు. గత ప్రభుత్వంలో వెనక్కి వెళ్ళిన పరిశ్రమలు సైతం మళ్ళీ ఏపీ వైపు చూసేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. నమ్మకమైన నాయకుడు ఉంటే పెట్టుబడులు తరలివస్తాయని చెప్పడానికి చంద్రబాబునాయుడు నిదర్శనమన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రణాళికాయుతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, అన్ని కాలనీల్లో అభివృద్ధోదయం జరుగుతుందని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి వాణి, కార్పోరేట్ అయిశెట్టి కనకదుర్గ, బత్తిన శంకర్, ఎర్రగోపు నాగేశ్వరరావు, సముద్రాల గణేష్, మన్నం వంశీ, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష, సమావేశం

**వినుకొండ,జనవరి29,ప్రభాతవార్త:** వినుకొండ అటవీ రేంజ్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సమీక్ష, సమావేశం సోమవారం నిర్వహిం చారు. రేంజ్ పరిధిలోని సమస్యలు వాటి పరిష్కార మార్గలను చర్చించారు. అటవీ వనరులు, జీవ వైవిధ్యంను సంరక్షించాలని చెప్పారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం లేకుండా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ పలు సమస్యలను జీ.వీకి తెలియజేయగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వీధిలైట్లు కోసం హైకోర్టు తలుపు తట్టిన మునగచర్ల రైతు

**నందిగామ జనవరి 29 (ప్రభాతవార్త):** వీధిలైట్లు కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తలుపు తట్టిన ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మునగచర్ల గ్రామానికి చెందిన గంటా వెంకటేశ్వర్లు ఎస్/ఒ ఆదినారాయణ. సదరు వెంకటేశ్వర్లు ని వివరణ అడగగా మునగచర్ల గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి, నందిగామ మండలం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ.ఈ, నందిగామ మండల డెవలప్మెంట్ ఆఫీసర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వలమాన్ని సంప్రదించినా గానీ కనీసం స్పందించకపోవడం వలన గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకి వెళ్లడం జరిగిందని చెప్పడం జరిగింది.

# నందిగామ తహశీల్దార్‌ను సత్కరించిన రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు

**నందిగామ జనవరి 29 ప్రభాతవార్త:** 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహసీల్దారుగా ఎంపికై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందుకున్న నందిగామ తహసిల్దార్ అభినందనీయులని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సబ్ బ్రాంచ్ సభ్యులు బుధవారం తెలియజేశారు. రెడ్ క్రాస్ నిర్వహణైన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ రెవెన్యూలో తహసీల్దారుగా వృత్తి పట్ల నైపుణ్యం, అంకితభావంతో పనిచేసే వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే పేద-మధ్యతరగతి కుటుంబాల వారికి త్వరితగతిన పనులు చేస్తున్న తహసీల్దార్ కు మంచి అధికారిగా ఈ ప్రాంతంలో పేరు తెచ్చుకున్నందుకు అభినందనలు తెలియ జేయడం జరిగినది. కార్యాలయ సిబ్బందితో ఎప్పటికప్పుడు మమేకమై, అందరితో కలివిడి గా పనిచేస్తున్న అధికారి సురేష్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి పటాపంచల రామారావు కోశాధికారి గంటా విజయకుమార్ ఆర్ఐ వేణుకుమారి తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**నందిగామ జనవరి 29 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే రహదారి భద్రత నియమా నిబంధనలు తెలుసుకోవాలని ఆర్టీవో పద్మావతి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నందిగామ మండల పరిధిలోని అనాసాగరంలో గల ప్రభుత్వ జడ్పిహెచ్ మరియు కాకతీయ అపోలో స్కూల్ , నందిగామ లోని స్కూల్‌విద్యార్థులకు రహదారి ఈ భద్రత నియమాలపై అవగాహన సదస్సు ను బుదవారం ఆర్టీవో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో వై యం.పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు రహదారి భద్రతపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం జరిగినది. అనంతరం



విద్యార్థులతో ఈ క్రింది విధముగా ట్రాఫిక్ నియమాల పాటిస్తూ, ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ, వివేచనతో వాహనాలను వినియోగించడం మన అని ఈ కర్తవ్యం. కాబట్టి జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటడం, బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం, దిగడం చేస్తానని తెలుపుతున్నాను. ప్రాణం ఎంతో విలువైనది. హెల్మెట్ సీటు బెల్ట్ లేకుండా మితిమీరన వేగంతో నిర్లక్ష్యంతో, అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం ప్రమాదం అని, దిద్దుకోలేని తప్పు చేసినవారం అవుతమాని గ్రహిస్తున్నాను. రహదారులు నీడనిచ్చే చెట్లతో మెరిసిపోవాలి తప్ప రక్తపు మరకలతో తడిసిపోకూడదని విజ్ఞతతో వ్యవహరిస్తానని ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించామని చేయించారు. ఈకార్యక్రమంలో మోటార వాహన తనిఖీ అధికారి యం.పూర్ణిమ పరిపాలన అధికారి బిఎస్‌కె ప్రభాకర లింగం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస రావు కాకతీయ అపోలో స్కూల్ ప్రిన్సిపల్ కె.రవీంద్ర, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపల్ కె.రవీంద్ర , అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ సీనియర్ ఇన్స్ట్రక్టర్ సిహెచ్ రామరావు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపా మహిళ నేత నాగపద్మకు పలువురి నేతల పరామర్శ

**ఎ కొండూరు, జనవరి 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రం ఎ కొండూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తిరువూరు నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి బలుమూరి నాగపద్మ భర్త బలుమూరి రమేష్ (దొరగారు) ఇటీవల ఉరేసుకుని బలవన్మరణం చెందడం పట్ల బలుమూరి నాగపద్మ ఇంటికి పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు పరామర్శించి ఓదార్చి వెళుతున్నారు. బుధవారం మాజీ ఎంపి



కేశినేని నాని చరవాణిలో పరామర్శిం చగా, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ వనపర్ల డేవిడ్‌రాజు నాగపద్మను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని మాజీ మంత్రి జవహర్, గడ్డి కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజు ఓదార్చి భరోసా కల్పించారు.

# కోటప్పకొండ తిరునాళ్ళకు సమన్వయంతో ఏర్పాట్లు చేయండి: పల్నాడు కలెక్టరు

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళకు వచ్చే భక్తుల కొరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్



పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. బుధవారం కొండపై ప్రభుత్వ జిల్లా శాఖల అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు కొండ క్రింద బస్సు ఎక్కేటప్పుడు, దర్శనం అనంతరం కొండ దిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా త్రాగునీటి సమస్య కనిపించకూడదన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన చోట మ్యాట్‌లు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి వంద మీటర్లకు మంచినీటి వసతి ఉండాలన్నారు. నిరంతర విద్యుత్‌పై ఆశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. హై టెన్షన్ తీగలను దాటే ప్రభలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు అవసరమన్నారు. ఘాట్‌రోడ్డులో ఆర్టీసీ బస్సులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. చిన్నారుల చేతికి ట్యాగ్‌లను ఏర్పాటు చేసి వారి భద్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామివారి ప్రసాదాలు, క్యూలైన్లు, ప్రథమ చికిత్సకు అవసరమైన తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలు, 108 వాహనాలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అధికారుల నుండి సూచనలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, దేవాదాయశాఖ అదనపు కమిషనర్ చంద్రకుమార్, ఆర్డీవో మధులత, ఆలయ ధర్మకర్త రామకృష్ణకొండలరావు బహదూర్, ఆలయ ఈవో చంద్రశేఖరరావు, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖ ఉన్నతాధికారులను కలిసిన ఎమ్మెల్యేలు

పిడుగురాళ్ల, జనవరి 29 ప్రభాతవార్తః నరసరావుపేటలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం



డీజీపీ ద్వారకా తిరుమలరావు, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావులను గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పెదకూరపాడు శాసనసభ్యుడు బాష్యం ప్రవీణ్, యువనేత నిఖిల్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువలతో వారిని సన్మానించి పుష్పగుచ్ఛంలు అందించారు.

## పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**రాజుపాలెం, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని కోటనెమలిపురి డొంక కరెంట్ ఆఫీస్ దగ్గర సజీవుని ప్రార్ధనా మందిరంలో దైవ సేవకుల ఆత్మీయ సమావేశంలో బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులకై పాస్టర్లు ప్రార్ధనలు చేయడం మంచి పరిణామం అన్నారు. ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అన్నారు. ఆయన మార్గం అనుసరణీయమని తెలియజేశారు. ఏసు బోధనలను ప్రతి ఒక్కరూ ఆలపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను పాస్టర్లు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.



## నేడు గురజాల మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, జనవరి 29 ప్రభాతవార్త:** గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం మండల పరిధిలో పర్యటించనున్నారు. ఉదయం 7:30 గంటలకు మండలంలోని దైదలో శ్రీఅమరలింగేశ్వరస్వామిని దర్శించుకొని మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించనున్నారు. 10 గంటలకు గురజాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమై మహాశివరాత్రి ఏర్పాట్లపై రివ్యూ జరపనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు గురజాల నగర పంచాయతీలోని జంగమహేశ్వరపురంలో ఆచార్య నాగార్జున అగ్రికల్చర్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించనున్నారు.



## అఖిలభారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక సభలు

**గుంటూరు విద్య,జనవరి 29,ప్రభాతవార్త :** అఖిలభారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జనవరి 31,ఫిబ్రవరి 1,2తేదీల్లో అఖిల భారత ప్రజాసాహిత్య,కళా,సాంస్కృతిక సభలు




ఎన్జీవో కళ్యాణ మండపం వేదికగా జరగనున్నాయని వేదిక ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు, ఉపాధ్యక్షులు దివికుమార్,కోశాధికారి రమణ ప్రసాద్,జన సాహిత ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ తదితరులు తెలిపారు.స్థానిక బ్రాడీపేట లోని ఎన్హెచ్ఓలో జరిగిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు.జనవరి 31,ఫిబ్రవరి 1తేదీల్లో జరిగే కార్యక్రమాలు ఎన్జీవో కళ్యాణ మండపంలో జరుగుతాయని,ఫిబ్రవరి 2న రెవెన్యూ కళ్యాణ మండపంలో చివరి రోజు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సాహిత్య సభ కళా సాంస్కృతి ప్రదర్శనలు ప్రజా చిత్రకళ ప్రదర్శన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.ప్రజలు సాహిత్యకళాభిమానులు ప్రగతిశీల శక్తులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మతతత్వ ఫాసిస్టు నియంతృత్వ దోరణులకు వ్యతిరేకంగా నూతన ప్రజాతంత్ర సంస్కృతిని నిర్మించుకునే క్రమంలో అఖిల భారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక గుంటూరులో ఈ సభను నిర్వహిస్తుందని వెల్లడించారు.అఖిల భారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక అనుబంధ సంస్థ అయిన జనసాహితి సాంస్కృతిక కళారంగాల్లో నిబద్ధతతో కృషి సాగిస్తూ ఉందని,48ఏళ్ళుగా ప్రజాసాహితి సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రికను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ నేపథ్యంలో గుంటూరులో జరగనున్న ఈ సభలో పశ్చిమ బెంగాల్,ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,తమిళనాడు,బీహార్,ఒడిషా,ఢిల్లీ జార ఖండ్,మహారాష్ట్ర,కేరళ,కర్ణాటక తదితర రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు.

## జీవవైవిధ్య శాస్త్రం పై విస్తృత పరిశోధనలు జరగాలి

### -జువాలజీ - ఆక్వా కల్చర్ విభాగంలో ప్రారంభమైన రెండురోజుల జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 29,ప్రభాతవార్త :** నేటి వాతావరణ పరిస్థితుల నేపధ్యంలో జీవమనుగడ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో జీవవైవిధ్యంపై విస్తృత పరిశోధనలు జరిగే మానవాళి సంరక్షణకు పాటుపడాలని రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి




అన్నారు.వర్సిటీలోని జువాలజీ అండ్ అక్వాకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్సికాలజీ,ఇమ్యూనాలజీ,అండ్ బయోడైవర్సిటీ అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది.ప్రారంభ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిస్థితులు రోజుకు విషతుల్యంగా మారుతున్నాయని వాపోయారు. ఇలాంటి పర్యావరణ మార్పుల వల్ల జీవ మనుగడకు,ఆక్వాటిక్ మనుగడకు ముప్పు వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కీలక వక్తగా పాల్గొన్న ఎన్నారై మెడికల్ కళాశాల పల్మనాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్.రామకృష్ణ ఇమ్యూనో కాంప్రమైజ్డ్ అనే అంశంపై మాట్లాడుతూ జబ్బులు వచ్చినవారు వాటిని ఎదుర్కొనే విధంగా తగ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ నేటి సమకాలీన సమాజంలో ఇమ్యూనాలజీ,బయో డైవర్సిటీ,టాక్సికాలజి వంటి అంశాలపై ప్రజల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఆశించిన వికసిత్ భారత్ 2047అంశాని నేడు జరుగుతున్న జాతీయ సదస్సు అంశాలు సమకాలినయండా ఉండటం,ఆధునిక పరిశోధనలకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ రెక్టార్ ఆచార్య ఎం.భాస్కర్ టాకిక్ ఇంపాక్ట్ ఆఫ్ ప్లాస్టిక్ అనే అంశంపై మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన హానికరమైన పరిస్థితులు నెలకొంటాయన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు, పర్యావరణ పరిరక్షణకు అందరం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సదస్సు డైరెక్టర్ ఆచార్య వి.వెంకటరత్నమ్మ మాట్లాడుతూ బయోడైవర్సిటీ పై జరుగుతున్న ఈ సదస్సు ద్వారా పరిశోధకులకు,విద్యార్థులకు,పరిశోధన సంస్థల్లో జరిగే పరిశోధనలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.రెండు రోజుల జాతీయ సదస్సుకు 135పరిశోధన పత్రాలు వచ్చాయన్నా రు.యుజిసి సహకారంతో సదస్సు నిర్వహణకు అవకాశం ఇచ్చిన యూనివర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు సదస్సులో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య,కోడైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య జగదీష్ నాయక్, అధ్యాపకులు ఆచార్య సుమంత్ కుమార్,ఆచార్య పి.వి.కృష్ణ,ఆచార్య గోపాలరావు పాల్గొన్నారు.

## కిష్కింద కాండ పై చంద్రశేఖరశర్మ ప్రవచనం

**గుంటూరు కల్చరల్,జనవరి 29,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కీ.శే.ముప్పవరపు కేశవరావు శతజయంతిని పురస్కరించుకొని వారి కుమార్డు ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి నిర్వహిస్తున్న శ్రీవాల్మీకి మహర్షి ప్రణీత శ్రీమద్రామాయణ ప్రవచన నవాహ్ జ్ఞానయజ్ఞంలో భాగంగా చంద్రశేఖరశర్మ కిష్కిందకాండలోని అనేక అంశాలను ప్రసంగిస్తూ హనుమంతుడు శ్రీరామలక్ష్మణులను కలసిన విధానం,శ్రీరామ సుగ్రీవుల మైత్రి,వాలి వధ,సీతాన్వేషణ,హనుమత్ సంకల్పం వంటి అనేక ఘట్టాలను కనులకు కట్టినట్లు అనేక ఉపమానాలతో వివరించి ఆహుతులను అలరించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ ఆడిటర్ గబ్బిట శివరామకృష్ణమూర్తి,ఆలయ పాలకమండలి అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ మస్తానయ్య,ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముఖ్యఅతిథి మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు భిన్నంగా ముప్పవరపు వెంకట సింహాచలశాస్త్రి తన తండ్రి కేశవరావు శతజయంతి ఉత్సవాల్లో ఎన్నిసార్లు విన్నా కొత్తగా అనిపించే రామాయణ కథను,ఆ జ్ఞానాన్ని నలుగురికి అందించడం ఒక విశేషమన్నారు.

## ములకలూరు వక్ఫ్‌భూములు వేలంపాట

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని ములకలూరు గ్రామంలో ఉన్న వక్ఫ్‌బోర్డుకు చెందిన పీర్లమాన్యం భూములకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి మురళీ బుధవారం తెలిపారు. ఏడాది కాలంపాటు లీజుకు ఇచ్చేందుకు వేలంపాట జరుగుతుందన్నారు. ములకలూరు సచివాలయం పరిధిలోని 676 సర్వే నెంబర్‌లో 13.28 ఎకరాల భూమికి వేలంపాట జరుగుతుందన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. ఫిబ్రవరి 4వతేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి మురళీ తెలియజేశారు.

## నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డిఎం

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని డిపో ఆవరణలో నిర్వహిస్తున్నట్లు డిఎం జి.ఎస్.వి.వి.కుమార్ బుధవారం తెలియజేశారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. డిపో పరిధిలోని పట్టణాలు, గ్రామాల నుండి ప్రయాణికులు తమ సమస్యలను తెలియజేయాలన్నారు. 9959225428 అనే నెంబర్‌కు సలహాలు, సూచనలను ప్రయాణికులతో పాటు సాధారణ ప్రజలు తెలియజేయవచ్చని జి.ఎస్.వి.వి.కుమార్ కోరారు.

## పేద విద్యార్థులకు మెడికల్ విద్యను ప్రభుత్వం దూరం చేస్తుంది : ఏఐఎస్ఎఫ్

**నరసరావుపేట టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు మెడికల్ విద్యను ప్రభుత్వం దూరం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ అన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య పల్నాడు జిల్లా సమితి సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. నాసర్‌జీ మాట్లాడుతూ వైద్య విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఎన్నికలలో ఎంత మంది కుటుంబంలో చదువుకుంటే వారందరికీ తల్లికి వందనం డబ్బులు ఖాతాలలో జమ చేస్తానని కూటమి నాయకులు ఇప్పుడు మోసం చేస్తున్నారన్నారు. 12 మెడికల్ కళాశాలలు నిర్వహించలేమని ఎన్ఎంసికి ప్రభుత్వం లేఖ రాయడం దౌర్భాగ్యమన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని బందెల నాసర్‌జీ హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నాగేశ్వరరావు, గుడిపల్లి జగదీష్, మధు, మనోహర్, గోపికృష్ణ, అభి, శ్రీనాథ్, రాజేష్, యాసీన్ పాల్గొన్నారు.

## కోటప్పకొండ తీరునాళ్ల టీజర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోటప్పకొండ తిరునాళ్ళ టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదల



వాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ కోటప్పకొండ స్థల పురాణం - యధార్ధ గాథ టీజర్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. స్థల పురాణంపై టీజర్‌లో తెలియజేసే అనేక విశేషాలు, త్రికోటేశ్వరస్వామి మహిమలు, కోటప్పకొండ స్థల విశిష్టత, కోటప్పకొండపై జరిగే ప్రత్యేక కార్యక్రమాలు వివరించడం అభినందనీయ మన్నారు. టీజర్ దర్శకులు నరేష్‌ధోణి మణివరణ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు. పవిత్ర కార్యక్రమాలకు తమవంతు ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంఘం కార్యవర్గ సమావేశం

**నరసరావుపేట టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యవర్గ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు మానం సుబ్బారావు అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. గౌరవాధ్యక్షులు లంకా రంగనాయకులు, సెక్రటరీ ఆదెయ్య, ట్రెజరర్ ఎం.ఎస్.ఆర్.కె.ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ కంచపర్తి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.వి.చలపతిరావు, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం, నాయకులు ఈశ్వరరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు. ఇన్‌కంట్యాక్స్, హెల్త్‌కార్డులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించి సమావేశంలో నాయకులు చర్చించారు.

## బెల్లంకొండ బ్రాంచి కెనాల్‌లో యువకుని గల్లంతు

**నకరికల్లు, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో ఫిరంగిపురంకు చెందిన 32 సంవత్సరాలు వయస్సు ఉన్న మహ్మద్ తాజ్ అనే యువకుడు గల్లంతయ్యారు. పిడుగురాళ్ళలో జరిగిన ప్రసన్న ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో తాజ్ పాల్గొన్నారు. తిరిగి వచ్చే సమయంలో బ్రాంచ్ కెనాల్‌లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళి కెనాల్స్‌లో జారి పడిపోయారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఫైర్ ఇంజక్షన్ సహాయంతో కాలువలోని నీటిని తోడించి మృతదేహాన్ని వెలికితీశారు.

## చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు

**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో జరిగిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిసాయి. ప్రీమియర్ లీగ్‌ను 27,28,29 తేదీలలో నిర్వహించగా 16 కళాశాలల నుండి టీములు పాల్గొన్నాయి. సెమీస్ పోటీలలో విజేతగా ఏఎంరెడ్డి కళాశాల నిలిచింది. రెండవ సెమిస్‌లో విక్టోరియా కళాశాల జట్టుపై నరసరావుపేట ఫార్మసీ కళాశాల విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఏఎంరెడ్డి కళాశాల 14 బంతులు మిగిలి ఉండగానే ఆలౌట్ అయ్యింది. నరసరావుపేట ఫార్మసీ కళాశాల విజయం సాధించింది. కళాశాల సెక్రటరీ చెన్నుపాటి సత్యనారాయణ రూ.10,116లను ప్రిన్సిపాల్ చెన్నుపాటి సురేష్ రన్నర్లకు రూ.5,116లను అందజేశారు. కార్యక్రమంలో ఏఓ కె.రమేష్, డాక్టర్ రఘువీర్‌వర్మ, ప్రదీప్, సందీప్ పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసింది : కొమ్మాలపాటి



**నరసరావుపేట, జనవరి 29 ప్రభాతవార్త :** జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. దానికి ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, రూ.లక్షా 40 వేల కోట్లు వడ్డీ చెల్లింపు రాష్ట్ర ఖజానాపై భారం పడుతుందన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలకు సంబంధించి రూ.22 వేల కోట్లను పెండింగ్‌లో ఉంచిందని, వాటిని కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణాలకు తెచ్చిన అప్పులు వినియోగించకుండా విలాసాలకు గత ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 19 వేల కోట్లు దుబారా చేశారన్నారు. చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిలో కూడా వైకాపా హయాంలో అవినీతి జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయాలను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు.

## ఇంటూరులో ఇటీవల కాలిపోయిన ఇంటిని పరిశీలించిన అధికారులు

**అమృతలూరు, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని ఇంటూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి సీతారామయ్య పూరిల్లు ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్పందించిన తహశీల్దార్ కె.నెహ్రూబాబు, విఆర్ఓ ఆనంద్ బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. బాధితుడు సీతారామయ్య తమకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు హౌసింగ్ పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరావు, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, హౌసింగ్ ఎఇ శ్రీనివాసరావు బుధవారం కాలిపోయిన సీతారామయ్య ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి ధరఖాస్తుచేసుకుంటే ఇల్లు మంజూరుకు ఉన్నతాధికారులకు ప్రతిపాధనలు పంపిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. పరిశీలనలో అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది ఉన్నారు.



## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కెక్కిన స్ప్లో

**పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త:** సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్(స్ప్లో) ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కెక్కింది. స్ప్లో ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన సావిత్రీబాయిపూలే జాతీయ ప్రతిభా అవార్డులను




ప్రదానం చేసిన సందర్భంలో ఈ ఘనతను సాధించింది. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 800మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకే వేదికపై అర్హులైన 151మంది ప్రతిభావంతులైన స్కూల్స్‌కు సంబంధించిన మహిళా టీచర్స్‌ను, కళాశాలల డైరెక్టర్స్, ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సావిత్రీబాయిపూలే జాతీయ ప్రతిభా పురస్కారాలను మహిళా అభ్యర్థులకు ప్రదానం చేశారు. దీంతో ఏకకాలంలో ఇంత పెద్ద మొత్తంలో అవార్డును అందజేయడంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు స్ప్లో స్థానం సంపాదించింది. ఈ సంస్థ ఇండియన్ చీఫ్ కో-ఆర్డినేటర్ భింగి నరేంద్రగౌడ్ స్వయంగా కార్యక్రమానికి విచ్చేసి ప్రపంచ రికార్డును ప్రకటించారు. సంస్థ గౌరవాధ్యక్షులైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పయర్ల నాగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ తమ సంస్థ స్ప్లో ప్రైవేట్ సెక్టార్‌లోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఇతరుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఈ సంస్థ ముందుకు వెళ్ళేందుకు అప్పుమ నాయకులు కన్నా మాస్టారు, కాటూరి వెంకటేశ్వరరావు, అప్పసాని నాయకుడు మేకల రవీంద్రబాబు తదితరు సహకారంతో ఈ పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా స్ప్లో చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. స్ప్లో సేవలకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సంస్థ రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యారంగం లోని ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్న వారికి స్ప్లో ప్రోత్సాహం వారిని మరింత ఉత్సాహపరిచేవిధంగా ఉందన్నారు. ప్రైవేట్ సెక్టార్‌లోని వారు కూడా ఈ ఆర్గనైజేషన్ సేవలను గుర్తించి సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు ముందుకు రావాలని కోరారు.

## గాంధిక్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి29,ప్రభాతవార్త:** గాంధిక్లబ్ ఇంటర్నేషనల్ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గాంధిక్లబ్ ఇంటర్నేషనల్ సమాజంలో చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధిక్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు, మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, గాంధిక్లబ్ ఇంటర్నేషనల్ యువనాయకుడు మురికిపూడి యశ్వంత్, డైరక్టర్లు పసుమర్తి వెంకట సత్యనారాయణ, క్లబ్ మాజీ అధ్యక్షుడు చిలకల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు తహసిల్దార్‌గా నియమితులైన నాదెండ్ల డిప్యూటి తహసిల్దార్ ఎన్ ధనలక్ష్మి

**నాదెండ్ల,జనవరి29,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎన్ ధనలక్ష్మి పదోన్నతిపై పెదకూరపాడు తహసిల్దార్‌గా నియమితులయ్యారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ ఎవి రమణ, సిబ్బంది ఆమెను సత్కరించి అభినందనలు తెలియచేశారు.



## వైకాపాను ప్రజలు తిరస్కరించినా జగన్‌కు బుద్ధి రాలేదు

### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జనవరి29,ప్రభాతవార్త:** వైకాపాను ప్రజలు తిరస్కరించినా జగన్‌కు బుద్ధి రాలేదని కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు



చేయడం దుర్మార్గమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి జీ.వీ మాట్లాడారు. 2014-19 మధ్య నాటి ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ స్థానంలో నిలిపారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ అరాచక విధానాలు వల్ల రాష్ట్రంలో అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి పాలన వచ్చాక జగన్ పెట్టిపోయిన రూ.22 వేల ఓట్ల పెండింగ్ బిల్లులు చెల్లించామని అయినా తమ బురదజల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం నుంచి ఏపీని గట్టెంచేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుంటే తప్పుడు మాటలు మాట్లాడం విమర్శలు చేయడం తగదని జగన్ ఆత్మ విమర్శ చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో తెదేపా నాయకులు మీసాల మురళీ, ఆయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు,తెల్లబాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**నూజెండ్ల,జనవరి29,ప్రభాతవార్త:** వ్యవసాయ,అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడు,తెల్లబాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కంది, వరి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేశారు. రైతులతో సమావేశం నిర్వహించి పంట సస్యరక్షణ చర్యలను తెలియజేశారు. ప్రభుత్వ అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సుగుణాబేగం, ఉద్యానశాఖ అధికారి షేక్ నబిరసూల్, ఏఈవో ఎలీషా, విహెచ్ఏ తేజస్వి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను పరామర్శించిన డీఈవో చంద్రకళ

**నూజెండ్ల,జనవరి29,ప్రభాతవార్త:** మండలంలోని బుర్రిపాలెం గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులను డీఈవో చంద్రకళ బుధవారం పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఈవో వెంట మండల ఎంఈవో రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలపై మంత్రి గొట్టిపాటికి నూజెండ్ల రైతుల వినతి

**నూజెండ్ల,జనవరి29,ప్రభాతవార్త:** తెదేపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం నందు రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్‌కు మండలంలోని అప్పాపురం, తిప్పాపురం, జడ్డావారిపాలెం, మారెళ్ళవారిపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముంద్రు సుబ్బారావు, డిసి నక్కాబుల్లేశ్వరర్‌రెడ్డి, కంచుపాటి నరేష్, అమర వెంకటేశ్వర్లు, ఎన్. శ్రీను, పి సుధాకర్‌రెడ్డ, రామిరెడ్డి, ఎస్. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

**వినుకొండ,జనవరి29,ప్రభాతవార్త:** వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఎన్నార్టీ ఎం.వి రెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎం. మహతి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి రాయితీపై కళ్ళజోళ్లు మెడిసిన్స్ ఇవ్వడం జరుగుతుందని న్యాయవాదులు, గుమస్తాలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం నాయకులు కెఎస్ఎంవి నాయుడు, గౌస్‌మొహిద్దీన్, నాగరాజు, యలవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనగర్ గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం

**ఈపూరు,జనవరి29,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం,లేగదూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పాడి రైతులకు కార్యక్రమ ఉద్దేశాలను తెలియజేశారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పవువులకు చికిత్స, గొర్రెలకు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## సుబ్బమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**రాజుపాలెం, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో బుధవారం జరిగిన అంచుల సుబ్బమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్నా వెంట గ్రామ టిడిపి నాయకులు ఉన్నారు.



## రెడ్డిగూడెంలో ఉచిత పశు ఆరోగ్యశిబిరం

**రాజుపాలెం, జనవరి 29 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో బుధవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 20 గేదెలకు చూడి పరీక్షలు, రెండు గేదెలకు కృత్రియ గర్భధారణ ఇంజక్షన్లు, 12 గేదెలకు సాధారణ వ్యాధుల చికిత్సలు చేశారు. 40 దూడలకు, 62 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అన్ని రకాల పశువులకు డీవార్మింగ్ మందు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తామన్నారు. మొక్కపాడు పశు వైద్యాధికారి డాక్టర్ కంచుపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అల్లాభక్షు, రైతులు, సిబ్బంది రమ్య, అనూక్, ఆదినారాయణ, ఇందూ, తేజ తదితరులు పాల్గొన్నారు.




## చలువాది ఫౌండేషన్, కూటమి నేతల సేవలు అభినందనీయం

**పిడుగురాళ్ల, జనవరి 29 ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం అత్యంత వైభవోపేతంగా



నిర్వహించిన శ్రీసువర్చల సమేత శ్రీప్రసన్నాంజనేయస్వామి కళ్యాణ మహోత్సవం, రథోత్సవంలో చలువాది ఫౌండేషన్, కూటమి నేతలు నిర్వహించిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని భక్తులు కొనియాడుతున్నారు. జనసేన నేత పెడకొలిమి కిరణ్‌కుమార్ (కిరణ్ ఆటోమొబైల్స్), చలువాది ఫౌండేషన్ అధ్యక్షుడు చలువాది శివశంకర్, వ్యవస్థాపకుడు ముక్కంటేశ్వంరావు, కార్యదర్శి చలువాది శివ ఆధ్వర్యాన ఐదేళ్లుగా ప్రసన్నాంజనేయస్వామి రథోత్సవంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం కూడా వీరు తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు శ్రీపాండురంగ శ్రీను, 16వ వార్డు ఇన్‌చార్జి జెమిని, టీడీపీ పట్టణ అధికార ప్రతినిధి మందా డేవిడ్, ఆర్ఎంపీ అసోసియేషన్ డివిజనల్ ప్రెసిడెంట్ డాక్టటర్ కెపి వెంకయ్య, హెచ్ఎం టివి సీనియర్ పాత్రికేయుడు కొమ్మా మహేష్‌కుమార్, టీఎస్ రెడ్డి విద్యాసంస్థల అధినేత తియ్యగూర యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకొంటాం

## -సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన డ్వామా పీడి శంకర్

**పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవినీతికి, అక్రమాలకు పాల్పడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొంటామని ద్వారా ప్రాజెక్టు డైరెక్టర్ వి.శంకర్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ఈ ప్రజావేదికలో మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన అవినీతి, అక్రమాలపై, ఇతర విషయాలపై తనిఖీ సిబ్బంది చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ కొంతమంది సిబ్బంది మూలంగా ఉపాధిహామీ పథకం పూర్తిస్థాయిలో ఆశించిన మేర ఫలితాలను సాధించలేకపోయిందన్నారు. అనేక గ్రామాల్లో సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానాలు, రికవరీ చేయడం జరగడంతోపాటు క్రిమినల్ చర్యలు తీసుకొంటామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎపిఓ, సీవోలకు షోకాజ్ నోటీసులు జారీచేయడంతోపాటు రూ.3వేలు జరిమానా విధించారు.గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు బినామి పేర్లతో కూలీలను సృష్టించి నిధులను స్వాహా చేశారన్నారు. ఈ విషయంలో కొంతమందిని షోకాజ్ నోటీలు ఇవ్వాలని ఆదేశించారు. సీతారామ పురంలో జరిగిన రూ.1.30లక్షల అవినీతిని సంబంధిత వ్యక్తి నుంచి రికవరీ చేయాలని, చెల్లించని పక్షంలో క్రిమనల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొంత మంది సబ్బంది నిజమైన కూలీలకు పని కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి పథకం పనీతీరును నీరుకార్చారన్నారు. కొంత మంది పనిచేసిన కూలీలకు కూడా డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేశారన్నారు. వారిపై కూడా చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సునీల్, ఎంపిపి భవనం పద్మలీల, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్, ఎపిఓ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# తెగులు నివారణపై చర్యలు చేపట్టండి

## -డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటలక్ష్మి

పొన్నూరు, జనవరి 29,ప్రభాతవార్త: మినుము, పెసర పంటలో అల్లాకు తెగులును గుర్తించడం జరిగిందని, దీని నివారణపై రైతులు చర్యలు చేపట్టాలని డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి, ఆరెమండ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ పల్లాకు తెగులు తట్టుకోలేని రకాలలో మాత్రమే అల్లాకు తెగులు కనిపిస్తుందన్నారు. ఎల్బీజీ-904, ఎల్బిజి-932మినుము రకాలలో పల్లాకు తెగులు ఉనికి లేదన్నారు. పల్లాకు తెగులు తెల్ల దోమ ద్వారా ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాపిస్తుందన్నారు.ఈ వ్యాప్తిని నివారించేందుకు దయామిత్హాగ్జం 25శాతం డబ్ల్యుజి(అక్టారా) అనే



పురుగుమందును 100గ్రాములు ఒక ఎకరానికి చొప్పున 200లీటర్ల నీళ్ళలో కలిపి పిచికారి చేయాలన్నారు. లాం మృత్తిక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శైలజారాణి మాట్లాడుతూ భూమి ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఎరువులు అధిక మోతాదులో వాడరాదన్నారు. స్థానిక వ్యవసాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ కౌలుదారులకు రుణ సదుపాయం కల్పించే క్రమంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మామిళ్ళపల్లి స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి.అనీల్కుమార్ మాట్లాడుతూ కౌలుదారులకు భూమి యజమాని పంట రుణం తీసుకోకుండా ఉన్న పక్షంలో లోన్ ఇవ్వడానికి అభ్యంతరం లేదని తెలిపారు. మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది భానురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సదస్సు పోస్టర్లు ఆవిష్కరణ



**సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినుకొండలో జరిగే సదస్సు పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి 2వతేదీన జరిగే విద్యా సదస్సు విజయవంతం కావాలన్నారు. అసోసియేషన్ నాయకులను ఆయన అభినందించారు. పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పూజల వెంకటకోటయ్యతో పాటు అసోసియేషన్ నాయకులు ఎస్.సి.ఎం.సుభాని, మాతంగి సాంబశివరావు పాల్గొన్నారు.

# గ్రేడ్-2 మునిసిపల్ కమిషనర్‌గా షమ్మీకి



**సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీకి పదోన్నతి లభించింది. గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ షమ్మీకి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ తాను ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వయోవృద్ధుల పరిరక్షణకు చట్టాలు



**సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** వయోవృద్ధుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని సీనియర్ న్యాయవాది కళ్ళం వీరభాస్కరరెడ్డి అన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సును నిర్వహిం చారు. కార్యక్రమంలో న్యాయవాది భాస్కరరెడ్డి మాట్లాడుతూ సీనియర్స్ సిటిజెన్స్ వ్యక్తిగత జీవనానికి, ఆస్తుల పరిరక్షణకు చట్టాలు ఉన్నాయన్నారు. న్యాయస్థానంలో వారి తరపున కేసులను త్వరగా విచారించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ వేరేవారికి చేసినా, తల్లిదండ్రులను సక్రమంగా చూడకపోతే ఆ ఆస్థిని తిరిగి తల్లిదండ్రులు పొందే చట్టాలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన 75 తాళ్ళూరు విద్యార్థులు



**పెదకూరపాడు, జనవరి 29 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలం 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.భార్గవ్‌సాయిరెడ్డి, కె.హేమంత్ సాయిరెడ్డిలు శ్రీహరికోటలో ఇస్రో ప్రయోగించిన రాకెట్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థి ఎం.రాజశేఖర్‌రెడ్డితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరుదైన అవకాశాన్ని తమ విద్యార్థులు పొందారన్నారు. ఇస్రోకు ఈ ప్రయోగం 100వ ప్రయోగం అన్నారు. దేశీయ న్యావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత పటిష్ఠమవుతుందన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం అనంతరం పులికాట్ సరస్సును సందర్శించి అక్కడి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ జి.పున్నారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అంగన్‌వాడీలు



**పెదకూరపాడు, జనవరి 29 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వానికి అంగన్‌వాడీలు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ నాయకులు కొల్లి లక్ష్మీనరసమ్మ, సి.హెచ్.సామ్రాజ్యం, గోగులపాటి కుమారి, సుబ్బమ్మ, సూరమ్మ, శాంతకుమారి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చనిపోయిన అంగన్‌వాడీ కుటుంబాలకు మట్టి ఖర్చుల కోసం రూ.15 వేలు కూటమి ప్రభుత్వం ప్రకటించడం సంతోషమన్నారు. పేద కుటుంబాలకు ఈ నిర్ణయం వలన ఎంతో మంచి జరుగుతుందన్నారు. అదే విధంగా చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబానికి అవకాశం కల్పించాలని కోరారు.

# శివరామకృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జనవరి29,(ప్రబాతవార్త): గణతంత్ర వేడుకలు సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ పంచాయితీ సర్పంచ్‌గా సందెపూడి గ్రామ సర్పంచ్ మద్దినేడి శివరామకృష్ణ ఎంపికైన విషయం విదితమే. బుధవారం మాజీమంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యు లు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో మద్దినీడి శివరామకృష్ణను ప్రత్తిపాటి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని తమ అభివృద్ధిగా భావించి సర్పంచ్‌లు పనిచేస్తే గొప్ప నాయకులు అవుతారని ప్రత్తిపాటి అన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసి ఉత్తమ సర్పంచిగా దేశస్థాయిలో అవార్డు తీసుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేళ్ళసుబ్బారావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, పార్టీనాయకులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వం,చంద్రబాబు పనితీరు పై విమర్శలు తగవు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జనవరి29 (ప్రభాతవార్త): రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం సిగ్గుచేటని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాలు అంగీకరించే దమ్ము, ధైర్యం వైసిపి నేతలకు లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారటానికి జగన్‌రెడ్డి ఆయన ప్రభుత్వమే కారణమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఐదేళ్ల అధికారం వెలగబెట్టి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచేసిన, జగన్‌రెడ్డి, వైసిపి నేతలు వాస్తవాలు విస్మరించి ప్రజలపై తమకే ప్రేమ ఉన్నట్టు అసత్యాలు, అవాస్తవాలు చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సంక్షేమం అంతా నేతిబీరకాయలో నెయ్యిచందమేనని, మాయమాటలు మోసాలతో ప్రజలను ఏమార్చి గోరంతా సాయం చేసి కొండంత దోచేసిన ఘనత వైసిపి నాయకులదే అన్నారు. జగన్‌రెడ్డి ఆయన పరివారం రాష్ట్రాన్ని ఆర్థికంగా, భౌగోళికంగా పీల్చిపిప్పి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి అంటే రోజువారి వసూళ్ళు నెలవారీ మామూళ్ళుగా జగన్‌రెడ్డి తాడేపల్లి కేంద్రంగా కొనసాగించారని అన్నారు. ప్రకృతి వనరులను, ప్రజల ఆస్తులను అడ్డగోలుగా దోచేసిన జగన్‌రెడ్డి, కంపెనీ రాష్ట్రంపై 10లక్షల కోట్ల అప్పుల భారం మోపిందన్నమాట వాస్తవంకాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తన విలాసాల కోసం కోట్లాది రూపాయల సొమ్మును దుర్వినియోగం చేశారని అన్నారు. అప్పుల భారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి జగన్ చేసిన విధ్వంస ప్రభావం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం, రాష్ట్రాభివృద్ది కోసం పట్టు వదలని విక్రమార్కుడిలా శ్రమిస్తున్నాడని ప్రత్తిపాటి వివరించారు.

# సీనియర్ జర్నలిస్ట్ గాదె అంజిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి29, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గాదె అంజిరెడ్డి సంస్మరణ సభ పట్టణంలోని ఫైర్ ఆఫీసు సమీపంలోని కార్ ట్రావెల్స్ కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని గాదె అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయుడు, మంచి వ్యక్తి గాదె అంజిరెడ్డి మృతి తీరని లోటు అని,వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, పట్టణానికి చెందిన వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు, పాత్రికేయులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని అంజిరెడ్డితో తమకు గల అనుబంధాన్ని గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక నిర్ణయం పేదలందరికి ఇళ్లు పథకం

## -జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట, జనవరి20, ప్రభాతవార్త:** పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పేదలకు పట్టణంలో 2,గ్రామాలలో 3 సెంట్లు చొప్పున నివాసయోగ్యమైన భూమిని అందచేస్తామని ఇచ్చిన హామీని అమలుచేసే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పేద ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని బాలాజీ తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయంలో ఊరూరా జగనన్న కాలనీల పేరిట పేదలను వంచించారని బాలాజీ మండిపడ్డారు. పేదలకు నివాసయోగ్యం కానీ భూములను, ముంపుకు గురయ్యే ప్రాంతాలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వైసిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని బాలాజీ ఎద్దేవా చేశారు. ఊరూరా వెలసిన జగనన్న కాలనీలు నిర్మాణాల దగ్గరనుంచి మౌలిక వసతుల కల్పనవరకు అన్నీ సమస్యలుగా మారాయని అన్నారు. మాటల ప్రభుత్వానికి, చేతల ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనిస్తున్నారని బాలాజీ తెలిపారు.

# ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేది జాబ్‌మేళా

**చిలకలూరిపేటటౌన్, జనవరి29, ప్రభాతవార్త:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రాగన్న పాలెంలో గల కమ్యూనిటి హాల్‌నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజిరావు తెలిపారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు జె సురేష్ 9100566581, 7330698119 సెల్‌ఫోన్ నెంబర్లను సంప్రదించ వలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

# 279మంది ప్రాంగణ ఎంపిక ఉద్యోగ అవకాశాలు సాధించడం హర్షణీయం

## -మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, జనవరి 29 (ప్రభాతవార్త) :** పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చిదిద్దే విద్యాయజ్ఞంలో ఊహించని విజయాలు సాధించడం గర్వంగా ఉందని ఎవిఎన్ విద్యా సంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఉద్యోగ



అవకాశాలు అందిపుచ్చుకున్న విద్యార్థినీ, విద్యార్థులను ప్రశంశించారు. ప్రకాశం రోడ్డులోని ఎవిఎన్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ మల్టీ నేషనల్ సంస్థ సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో అందిపుచ్చుకున్న ఉద్యోగ అవకాశాల విశిష్టతను వివరించారు. తమ కళాశాలలో బీఎస్సీ, బీసీఏ, బీకాం చివరి సంవత్సరం చదువుతున్న 279మంది విద్యార్థినీ విద్యార్థులు సదర్ ల్యాండ్ మల్టీ నేషనల్ గ్లోబల్ సర్వీసెస్లో ఉద్యోగాలు అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 20వ తేదిన సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ప్రతినిధులు కళాశాలకు వచ్చినట్లు తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో డిగ్రీ పూర్తి చేయకముందే ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులను విద్యా సంస్థల ఛైర్మన్ శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ మల్టీ నేషనల్ సంస్థలో ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు సాధించడం అనేది, సామాన్య విషయం కాదని ఆ విధంగా విద్యార్థులను తమ సంస్థలో తీర్చిదిద్దుతున్న తీరును వివరించారు. ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులను, విద్యా సంస్థల ఛైర్మన్ శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపల కొలసాని రాంచంద్ మాట్లాడుతూ మల్టీ నేషనల్ సంస్థలో ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు సాధించడం అనేది సామాన్య విషయం కాదని, ఆ విధంగా విద్యార్థులను తమ సంస్థలో తీర్చిదిద్దుతున్న తీరును వివరించారు. ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకున్న వారికి 2.4లక్షల నుండి 2.7లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# ఫిబ్రవరి 3న పెదవడ్లపూడిలో శ్రీసత్య షిర్డి సాయిబాబా వార్షికోత్సవం

మంగళగిరి,జనవరి 29,ప్రభాతవార్త : నగర పరిధిలోని పెదవడ్లపూడి శ్రీసత్యషిర్డి సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవం ఫిబ్రవరి 3న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్,రాష్ట్ర భాజపా మీడియా ఇన్‌చార్జీ పాతూరి నాగ




భూషణం తెలిపారు.బుధవారం పెదవడ్లపూడి సాయిబాబా సన్నిధిలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఆలయ కమిటీ చైర మ్మన పాతూరి నాగభూషణం మాట్లాడుతూ ఫిబ్రవరి 3తేదిన వేకువజామునే 4గంటలకే బాబా వారి ప్రతే ్యక పూజా కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.సుమారు 70వేల మందికి భారీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడమైందని తెలిపారు.మంగళగిరి చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం శ్రీబాబా వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ స్థాయిలో తరలివస్తున్న క్రమంలో పటిష్టమైన ఏర్పాటు చేస్తున్న ఆయన తెలిపారు.ముఖ్యఅతిథి టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులు శాంతారామ్ మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవ ఏర్పాట్లకు సంబంధించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ అధినేత ధర్మప్రచారక్, నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ రాఘవరావు ,బిజెపి సీనియర్ నాయకులు జవ్వాది అమ్మయ్య చౌదరి,పెదవడ్లపూడి గ్రామస్తులు,ఆలయ కార్యనిర్వాహక అధికారి జవా ్వది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# డిజిపిని కలిసిన ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగాధిపతి ద్వారా తిరుమలరావు బుధవారం పల్నాడు జిల్లా ఎ స్పీ కార్యాలయాన్ని సందర్శించారు. విషయం తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్‌లతో కలిసి డీజీపీ ద్వారా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ ద్వారా తిరుమలరావుకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం పల్నాడు నియోజకవర్గాల పరిస్థితుల గురించి ఎమ్మెల్యేలతో డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కంచికచర్ల శ్రీనివాసరావులతో చర్చించారు.

## పట్టణంలోని ఫ్లెక్సీలు, బ్యానర్లు వెంటనే తొలగించండి: కమిషనర్ వేణుబాబు

**మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, రహదారి వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను వెంటనే తొలగించాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. ఫ్లెక్సీలు, బ్యానర్ల వల్ల ప్రజల భద్రతకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కాబట్టి పట్టణంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసిన వారు మూడు రోజుల్లోగా వాటిని తొలగించకపోతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అప్పులభారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** అప్పులభారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.71 వేల కోట్ల అసలు, రూ. లక్షా 40 వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. గత ఏడు నెలల్లో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ధాన్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రూ.22 వేల కోట్లు చెల్లించిందన్నారు. ప్రస్తుతం అప్పులు కూడా పుట్టడం లేదన్నారు. తెచ్చిన అప్పులను సాగునీటి ప్రాజెక్ట్‌లకు, అమరావతి నిర్మాణం వంటి వాటిపై ఖర్చు చేయలేదన్నారు. జలసాలకు ఖర్చు పెట్టడం శోచనీయమన్నారు. ఇళ్ళ స్థలాలు, రేషన్ బియ్యం, సచివాలయాలకు రంగులు, ప్రకటనలకు పూర్తిగా దుబారా చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి అప్పులు గుదిబండగా మారాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఐటీఐ బ్రిడ్జి కోర్సులను సద్వినియోగం చేసుకోండి



**మాచర్ల, జనవరి 29 ప్రభాతవార్త:** ఐటీఐ కళాశాలల్లో బ్రిడ్జి కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కన్వీనరు, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ అన్నారు. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో బ్రిడ్జి కోర్సులకు అవకాశం ఉంటుందన్నారు. ఐటీఐ 60 శాతం మార్కులతో పాసైన వారు ఈ కోర్సులకు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు మాచర్ల ఐటీఐలో సంప్రదించాలన్నారు.

# సత్రశాలలో మౌని అమావాస్య పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**రెంటచింతల, జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని సత్రశాల మల్లికార్జునస్వామి



ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మౌని అమావాస్య ప్రత్యేక పూజలు జరిపించారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం మౌని ప్రకారం మౌని అమావాస్య పర్వదినాన ప్రవహించే నీటిలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగడమే కాకుండా, పూర్వీకులను స్మరించుకుంటూ పిండ ప్రదానం, పూజలు చేయడం ద్వారా మోక్షాన్ని పొంది వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని చెబుతారు. పురాణాల ప్రకారం మౌన ఉపవాస దీక్ష ఆచరించిన వారికి ఆధ్యాత్మిక పురోగతి లభించి, మోక్ష ప్రాప్తి కలుగుతుందని పండితులు అంటున్నారు. మౌని అమావాస్య సందర్భంగా పురాతన శైవ క్షేత్రం సత్రశాలలోని గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున ఆలయంలో అర్చకులు చిట్యాల మల్లికార్జునశర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. పలువురు సమీప కృష్ణా ప్రవాహ నీటిలో స్నానమాచరించి తమ పూర్వీకులకు పితృతర్పణాలు చేశారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డితోపాటు పలువురు పాల్గొని జయప్రదం చేశారు.

# బండలాగుడు పోటీల్లో బాపట్ల మండలం ఎడ్లు ప్రథమం

**రెంటచింతల, జనవరి 29 ప్రభాతవార్త:** కానుకమాత 175వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా



మైదానంలో నిర్వహిస్తున్న జాతీయ ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీల్లో రెండో రోజు బుధవారం నాలుగు పళ్ల విభాగంలో జరిగిన ఎడ్ల పోటీలను ఎంపీడీఓ సరోజినీదేవి ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామానికి చెందిన శీలం పద్మనాయుడు ఎడ్ల జత, బాపట్ల మండలం జె.పంగులూరుకు చెందిన చిలుకూరి నాగేశ్వరరావు ఎడ్ల జత 3900 అడుగులు లాగి ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచి రూ.40 వేల నగదు బహుమతి కైవసం చేసుకుంది. రెండోస్థానంలో పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం మతుకుమల్లి ఎడ్ల జత (ముండ్రు జీవప్రసాద్), బాపట్ల మండలం సంతమాగులూరుకు చెందిన ఎడ్ల జత (వజ్రాల తేజశ్రీరెడ్డి) 3711 అడుగులు లాగి రూ.30 వేల నగదు, తృతీయస్థానంలో దాచేపల్లి మండలం కేసానుపల్లికి చెందిన ఎడ్ల జత (నెల్లూరి రామకోటయ్య) 3705.10 అడుగులు లాగి రూ.25 వేల నగదు బహుమతి పొంది నాలుగు పళ్ల విభాగంలో విజేతలుగా నిలువగా విజేతలకు బహుమతులు నిర్వాహకులు అందజేశారు. మొత్తం 15 ఎడ్ల జతలు పాల్గొనగా ఆరు జతలకు రూ.3 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు కానుకమాత కోడెగిత్తల ప్రదర్శన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహంగా జరిగిన ఎడ్ల పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు విశేషంగా తరలివచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



**వెల్దుర్తి, జనవరి 29 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డిని స్మరించుకుంటూ ఆయన కుమారుడు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం నివాళులర్పించారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని నాగిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల సమితి ప్రెసిడెంట్‌గా ఎనిమిది సంవత్సరాలు పనిచేసి పల్నాడు ప్రాంత ప్రజల మనసును చూరగొన్నారన్నారు. ఆ సమయంలోనే పల్నాడు ప్రాంతంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వేయించి పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేసి సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి నాగిరెడ్డి అని కొనియాడారు. మాచర్ల, గురజాల శాసనసభ్యునిగా పనిచేసిన సమయంలో ఆయా ప్రాంతాల అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఆయన లోకం వదిలి వెళ్లి 26 సంవత్సరాలు అయినప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లినా నాగిరెడ్డి కుటుంబం అంటే వారు చూపిస్తున్న ఆదరణ, ప్రేమాభిమానాలు మరువలేనివని అన్నారు. నీటిపారుదల అభివృద్ధికి ఆగ్రోస్ కార్పొరేషనన ఛైర్మన్‌గా అన్నదాలకు అండగా నిలిచిన సంఘటనలు నేటికీ ఆనాటి తరం ప్రజలు మరచిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ నాయకులు, గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

# ఉచిత పశువైద్యశిబిరాలతో రైతులకు మేలు

## -మండల పశువైద్యాధికారి సతీష్‌పాల్‌రాజ్

**కొల్లిపర, జనవరి 29 ప్రభాతవార్త:** ఉచిత పశువైద్యశిభిరాల వలన రైతులకు మేలు జరుగుతుందని మండల పశువైద్యాధికారి సతీష్‌పాల్‌రాజ్ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర శివారు కొత్త బొమ్ము వానిపాలెంలో ఉచిత పశు ఆరోగ్య శిభిరాన్ని రైతులతో కలసి పశువైద్యాధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సతీష్‌పాల్‌రాజ్ మాట్లాడుతూ పశువుల పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అనంతరం పశువైద్యాధికారులు పశువులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.కార్యక్రమంలో పశువైద్యాధికారులు జయశ్రీ,సుజాత,నవ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి : ఎంఈవో సాల్మన్‌రాజు



**కొల్లిపర, జనవరి 29 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎంఈవో సాల్మన్‌రాజు పేర్కొన్నారు.బుధవారం కేంద్రం కొల్లిపర ఉర్దూ పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు..హాజరు పట్టీలు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ..విద్యార్థుల యొక్క పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.

# 4గురు జూదరులు అరెస్టు

**కొల్లిపర, జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాత బొమ్మువానిపాలెంలో పంట పొలాలలో పేకాట ఆడుతున్న 4 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నున్న రూ.6810 రూపాయిలను స్వాధీనం చేసుకోవటంతో పాటు 4 బైకులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

# 'తండేల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. 'కార్తికేయ2' లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్



చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్‌ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేస్తున్న చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్‌ను వైజాగ్‌లోని రామా టాకీస్ రోడ్డులోని శ్రీరామ పిక్చర్ ప్యాలెస్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేసింది. అభిమానుల మధ్య ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ వేడుకకు మెగా నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు హీరో అక్కినేని నాగచైతన్య హాజరయ్యారు. నాగచైతన్యకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ట్రైలర్ విషయానికి వస్తే.. లవ్ స్టోరీ తర్వాత జంటగా వచ్చిన నాగచైతన్య, సాయిపల్లవి స్క్రీన్‌పై అదరగొట్టేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య అదిరిపోయిన కెమెస్ట్రీకి తోడు కాస్త దేశభక్తిని కూడా జోడించి డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమాను భారీగా ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఇద్దరి నోటా ఉత్తరాంధ్ర యాస బాగా పలికింది. తండేల్ అంటే లీడర్ అనే విషయాన్ని ఈ ట్రైలర్ ద్వారా తెలియజేశారు. 'రాజూ.. ఊళ్లో అందరూ మన గురించి ఏటేటో మాట్లాడుకుంటున్నారు రా' అనే సాయి పల్లవి డైలాగుతో ట్రైలర్ మొదలవుతుంది. వాళ్లు అనుకుంటున్నదే నిజం చేసేద్దామని ఆమె అనగానే ఇద్దరి లవ్ స్టోరీ మొదలవుతుంది. అయితే తరచూ చేపల వేటకు వెళ్లే అతడు.. ఆమెకు దూరమవుతూ ఉంటాడు. కానీ ఓసారి పాకిస్థాన్ సరిహద్దుకు వెళ్లి అక్కడే చిక్కుకుపోతాడు. అక్కడితో ట్రైలర్ కాస్తా లవ్ ట్రాక్ నుంచి దేశభక్తి వైపు వెళ్తుంది. మా దేశంలోని ఊరకుక్కలన్నీ ఉత్తరం వైపు తిరిగి పోస్తే.. ప్రపంచ పటంలో పాకిస్థాన్ లేకుండా పోతుంది.. మా యాసను మాత్రం ఎటకారం చేస్తే రాజులమ్మ జాతరే అని రెండు పవర్ ఫుల్ డైలాగులు చైతూ నోటి వెంట వినిపిస్తాయి. మొత్తం ట్రైలర్ ఒక పవర్ ప్యాక్డ్‌గా ప్రేక్షకులను తొలిరోజే థియేటర్లకు రప్పించేలా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్స్, పాటలు అన్నీ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను ఆకాశానికి పెంచేసింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో హీరో నాగచైతన్య మాట్లాడుతూ, మన పుష్ప కా బాప్ అల్లు అరవింద్. ఏడాదిన్నర నుంచి నా లైఫ్‌లో నిజమైన తండేల్ ఆయనే. చివరికి వచ్చేసరికి ఆయన లేకుండా ఇంకో సినిమా నేను ఎలా చేయగలను అనే ఫీలింగ్ వచ్చేసింది. ఈ సినిమాలో ఆయన ఇన్వాల్వ్‌మెంట్ చాలా ఉంది. ఆయన గైడెన్స్ చాలా విలువైనది. నేను జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటా. వైజాగ్ విషయానికి వస్తే, ఏ సినిమా రిలీజ్ అయినా వైజాగ్ టాక్ ఏంటి అనేది కనుక్కుంటా. ఇక్కడ సినిమా ఆడిందంటే ప్రపంచంలో ఎక్కడైనా ఆడాల్సిందే. వైజాగ్ నాకు ఎంత క్లోజ్ అంటే నేను ఇక్కడి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా.

# 'బాపు' టీజర్ రిలీజ్


కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై సీనియర్ హాస్య నటుడు బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'బాపు'. ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. బలగం సుధాకర్ రెడ్డి, ఆమని, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు ప్రధాన పాత్రల్లో నిజ జీవిత ఘటనల ఆధారంగా దర్శకుడు దయా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని రాజు, సీహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచింది. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియా వేదికగా 'బాపు' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ, నా ఫస్ట్ సినిమా కూడా ఇండిపెండెంట్ సినిమా. ఇండిపెండెంట్ సినిమా గెలవడం చాలా ముఖ్యం. ఇలాంటి సినిమా సక్సెస్ అయితేనే మేకర్స్‌కు ఉత్సాహం వస్తుంది. అలాగే ఇలాంటి సినిమాలు చేయాలనుకునే మిగతా వాళ్లకు కూడా ధైర్యం వస్తుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ, మలయాళ సినిమాలు చూసి మన తెలుగులో నేటివిటీ సినిమాలు రావని అనుకుంటారు. కానీ బాపు సినిమా చూస్తే అది తప్పని అర్థమవుతుంది. పల్లెటూర్లలో మానవసంబంధాలు ఎలా ఉంటాయి? డబ్బు అవసరాలు వచ్చినప్పుడు ఎలా ఆలోచిస్తారు అనే విషయాలు చాలా ఆసక్తికరంగా ఇందులో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సినిమాను సపోర్ట్ చేయాలనే ఉద్దేశంతో ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకొస్తున్నాం. చిన్న సినిమాలకు ప్రేక్షకులు రావట్లేదని చాలా మంది అన్నారు. కానీ పెళ్లి చూపులు, కేరాఫ్ కంచెరపాలెం సినిమాలకు ఎలా వచ్చారో అలా సినిమాకు కూడా వస్తారనే గట్టినమ్మకంతోఉన్నాం. అందుకే సినిమా 21న విడుదల చేస్తున్నా.. వారం ముందుగానే ఫిబ్రవరి 14 నుంచి ప్రీమియర్ షోలు వేయాలని డిసైడ్ అయ్యాం. మంచి సినిమాను అందరికీ తెలియజేయండి అని చెప్పారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, చాలా సినిమాలకు చిరంజీవి వచ్చి బ్లెస్సింగ్స్ ఇచ్చేవారు. అలాగే ఇప్పుడు చిన్న సినిమాలకు విశ్వక్ సపోర్ట్ చేస్తున్నారు. విశ్వక్ లాంటి వాళ్లు ఉండడం వల్ల ఇండస్ట్రీ చాలా బాగుంది. థ్యాంక్యూ వెరీ మచ్. సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ, ఈ సినిమా గురించి చాలా చెప్పొచ్చు కానీ చెప్ప కూడదు. చాలా మంచి సినిమా. ఇందులో కథే హీరో. మేమంతా చాలా ఇన్వాల్వ్ అయి చేశాం. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ దయగారు చాలా బాగా తీశారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు చూశాను. చాలా పెద్ద హిట్ అవుతుందనిపించింది అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, విశ్వక్ అన్నకు థ్యాంక్యూ. నా నిర్మాతలకు థ్యాంక్యూ. టీజర్ చూశారు కదా.. సినిమా ఇంతకంటే చాలా బాగుంటుంది అన్నారు. బలగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక కుటుంబ సమస్యతో చాలా గొప్ప సినిమా తీశారు దర్శకుడు దయాకర్ రెడ్డి. బ్రహ్మాజీ, ఆమని లాంటి గొప్ప నటులతో యాక్ట్ చేయడం సంతోషంగా ఉంది. బలగంలో నటించినప్పుడు నాకు ఏమీ తెలీదు. ఈ సినిమాలో నేను ఒక ప్రధాన పాత్రలో కనిపిస్తా



అన్నారు. సంగీత దర్శకుడు ధ్రువన్ మాట్లాడుతూ, బాపు సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ. మధుర శ్రీధర్ అన్న నాకు 'మైల్స్ ఆఫ్ లవ్' సినిమాకు పని చేసే అవకాశం కల్పించారు.

# రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'సంహారం'

గతంలో దాసరి, మోహన్ బాబు, జగపతిబాబు, శ్రీకాంత్ తదితరుల వద్ద వందకుపైగా సినిమాలకు స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేసిన ధర్మ ఇప్పుడు మెగా ఫోన్ పట్టారు. రత్న మేఘన క్రియేషన్స్ పతాకంపై దర్శక, నిర్మాతగా ఆయన తెరకెక్కించిన చిత్రం సంహారం. ఆదిత్య, కవిత మహతో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. చిత్రం పాటలను, ప్రోమోస్‌ను ప్రదర్శించారు. దీనికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ



దర్శకుడు రాజా వన్నెం రెడ్డి మాట్లాడుతూ, గురువు దాసరి కాంపౌండ్‌లో పలు చిత్రాలకు ధర్మ పనిచేయడం వల్ల నాకు పరిచయం ఉంది. చిత్రపరిశ్రమలోని ఆటుపోట్లను సుదీర్ఘ అనుభవంలో అర్థం చేసుకుని, అవహగాన చేసుకున్న టెక్నీషియన్ ధర్మ ఈ చిత్రం ద్వారా దర్శక, నిర్మాతగా మారడం అభినందనీయం. పాటలు, ప్రోమోస్ చాలా బావున్నా యన్నారు. దర్శక, నిర్మాత ధర్మ మాట్లాడుతూ, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఒక అమ్మాయి తనకు, తన అక్కకు అనుకోని ఘటనలు ఎదురైనపుడు తను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్‌తో దుష్టులను ఎలా ఎదుర్కొంది అన్న పాయింట్‌తో ఈ సినిమాను మలిచాం. తమను తాము కాపాడుకునేందుకు అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ అత్యంత ఆవశ్యకమని ఈ చిత్రంలో చూపించాం.

# 'ప్రేమిస్తావా' ట్రైలర్ లాంచ్




ఆకాష్ మురళి, అదితి శంకర్ (స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా 'పంజా'ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రేమిస్తావా'. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో 'నేసిప్పాయా' పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో కంటెంట్ ఉన్న సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు ముందుకొచ్చింది. గతంలోనూ ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను వేరే భాషల నుంచి తెలుగులో విడుదల చేసిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగువారికి నచ్చేలా డబ్ చేసి, తెలుగు నేటివిటీ ఎక్కడా దెబ్బతినకుండా టైటిల్‌ను కూడా తెలుగులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుని మరీ రిలీజ్ చేస్తోంది. 'ప్రేమిస్తావా' అనే చక్కటి తెలుగు టైటిల్‌తో జనవరి 30న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్. ఈ నేపథ్యంలో తెలుగు ట్రైలర్ లాంచ్ వేడుకను మంగళవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు మేకర్స్. ట్రైలర్ విషయానికి వస్తే ప్రేమజంట మధ్య లవ్, రిలేషన్ షిప్, గొడవలు ఇలా ఎంతో ఆసక్తికరంగా ట్రైలర్‌ను డిజైన్ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన లవ్ స్టోరీస్‌కు డిఫరెంట్‌గా ఈ సినిమా ఉందని చెప్పేలా ట్రైలర్‌ఉంది. ఆకాష్ మురళి ఎంతో అనుభవం ఉన్న నటుడిగా తొలి సినిమాతోనే అదరగొట్టాడని ట్రైలర్ చూస్తే అర్థమవు తోంది. ఇక అదితి శంకర్ విషయానికి ప్రేమికురాలిగా తనలోని కొత్త కోణాన్ని చూపించారు. శరత్ కుమార్, ఖుష్బూ ఎమోషనల్ సీన్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్‌ను కట్ చేశారని తెలుస్తోంది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి మాట్లాడుతూ మేము ఒకప్పుడు చిరంజీవి ఫ్యాన్స్. పవన్ కల్యాణ్‌తో పంజా సినిమా చేసిన డైరెక్టర్‌తో ఇప్పుడు పని చేయడం సంతోషంగా ఉంది. మురళి నటించిన 'హృదయం' సినిమా మాథియేటర్‌లో అప్పట్లో 50డేస్ ఆడింది. ఆయన కుమారుడు ఆకాష్ ఇప్పుడు ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. నిర్మాత స్నేహ బ్రిట్టో మాట్లాడుతూ, ప్రేమిస్తావా మూవీకి అందరూ సపోర్ట్ చేయండి. విష్ణువర్ధన్ గారి స్టైలిష్ మేకింగ్ ఇందులో చూస్తారు. అదితి స్క్రీన్ మీద చాలా బబ్లీగా కనిపించి ఆకట్టు కుంది. ఆకాష్‌కి ఇది మంచి డెబ్యూ సినిమా. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌తో అసోసియేట్ అవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. డైరెక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, ఏడెనిమిదేళ్ల తర్వాత తెలుగువారిని కలుస్తున్నా. నేను తెలుగులో మాట్లాడితే మా అమ్మ సంతోషపడుతుంది. మా సినిమాను సపోర్ట్ చేసి రిలీజ్ చేస్తున్నందుకు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌కు చాలా థ్యాంక్స్. ఈ సినిమా ఆకాష్ అదితి మధ్య ప్రేమ గురించి చెబుతుంది అన్నారు.

# 'పరాశక్తి' నుంచి టైటిల్ పోస్టర్

విభిన్న కథా చిత్రాలతో ఆకట్టుకుంటున్న విజయ్ ఆంటోనీ ఎప్పటికప్పుడు ఆడియన్స్ పల్స్ పట్టేస్తున్నారు. వినూత్న కథాంశాలతో వైవిధ్యభరితమైన పాత్రలతో అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు తన 25వ చిత్రాన్ని ఓ డిఫరెంట్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పరాశక్తి అనే పేరుతో ఈ సినిమా రాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. అరువు, వాజిల్ వంటి ప్రసిద్ధ చిత్రాలను రూపొందించిన ప్రముఖ దర్శకుడు, రచయిత అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విజయ్ ఆంటోనీ ఈ సినిమాలో అసాధారణమైన నటన, అంకితభావాన్ని ప్రదర్శించనున్నారట.



ఈ చిత్ర టైటిల్ పోస్టర్ మరింత ఆకట్టుకోవడమే గాక, ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది. పరాశక్తి ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని అందించేందుకు మాస్ అప్పీల్, అత్యుత్తమ యాక్షన్, హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథ ఎలిమెంట్స్ కలిగి ఉంది. విజయ్ ఆంటోనీ ఫిల్మ్స్ కార్పొరేషన్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రాన్ని మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఈ సినిమా గ్రాండ్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమాలో విజయ్ ఆంటోనితో పాటు వాగై చంద్రశేఖర్, సునిల్ కృష్ణ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ వంటి ప్రతిభావంతమైన నటీనటులు భాగంగా ఉన్నారు. టెక్నికల్ విభాగంలోనూ అత్యుత్తమ బృందం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ షెల్లీ కాలిస్ట్, సంగీతం విజయ్ ఆంటోనీ, ఎడిటింగ్ రేమండ్ డెరిక్ క్రస్టా, యాక్షన్ కొరియోగ్రఫీ రాజశేఖర్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ సినిమా 2025 వేసవిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: విజయ్ ఆంటోనీ, వాగై చంద్రశేఖర్, సునిల్ కృష్ణ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్, టెక్నికల్ టీం: రచయితదర్శకుడు: అరుణ్ ప్రభు, సినిమాటోగ్రఫీ: షెల్లీ కాలిస్ట్.



మాళవిక మోహనన్ నయా లుక్

# 'తల' ట్రైలర్ విడుదల

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన చిత్రం తల. అంకిత నాస్సర్ హీరోన్ నటించింది. పి.శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ రాధ రాజశేఖర్ వ్యవవహరించారు. రోహిత్, ఎస్తేర్ నోరోన్హా, సత్యం రాజేష్, ముక్కు అవినాశ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ గాండ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్లో జరిగింది. సోహైల్, హీరో అశ్విన్ చేతుల మీదుగా ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిటర్ శివ సామి మాట్లాడుతూ, ట్రైలర్లో ఎంత గూస్ బంప్స్ ఉన్నాయో సినిమాలో అంతకు మించి ఉంటాయి. ప్రతి సీన్‌లో ఎలివేషన్స్ ఉంటాయి. ట్రైలర్తో చాలా తక్కువ చూపించాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఫిబ్రవరి 14న మీముందుకు వస్తున్నాం ఆశీర్వదించండి అన్నారు. డి వెంకట్ మాట్లాడుతూ, అమ్మ రాజశేఖర్ సినిమాలు ఇది వరకే చూసి ఉన్నారు. చాలా గ్యాప్ తీసుకుని మీ ముందుకు వస్తున్నారు. చాలా కసితో తల తాకట్టు పెట్టైనా హిట్ కొట్టాలనుకున్నారు. ఈ సినిమాను నిర్మించిన శ్రీనివాస్‌కి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు. మీ బ్లెస్సింగ్స్ మాకు ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా ఎఫర్ట్స్ పెట్టి చేశాం. ఈ సినిమా ట్రైలక్కు మించి ఉంటుంది. ఈ సినిమాని ఫిబ్రవరి 14న మీ ముందుకు తీసుకొస్తున్నందుకు దీపా ఆర్ట్స్ వారికి ధన్యవాదాలు. రాగిన్ రాజ్ చాలా బాగా యాక్ట్‌చేశాడు. సినిమా అంతా చాలా నాచురల్‌గా ఉంటాడు అన్నారు. సందీప్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. సెట్లో చాలా సౌకర్యకరమైన వర్క్ చేశాం. ఈ సినిమాతో చేయడంలో చాలా ఆనందంగా ఉంది. చాలా ఎంజాయ్ చేశాను. అమ్మ రాజశేఖర్‌కి కృతజ్ఞతలు, ప్రతి ఒక్కడూ ఈ సినిమాను ఇష్టపడతారు. రాగిన్ చాలా బాగా నటించారు అన్నాడు. ఎస్తర్ మాట్లాడుతూ, ఈ క్యారెక్టర్ మీరే చేయాలని చెప్పి నాతో నటింపజేశారు. ఫస్ట్ చూసినప్పుడు చాలా బాగా అనిపించింది. అంకితను కూడా చాలా బాగా చూపించారు. సినిమా బాగా రావాలి అనుకున్నప్పుడు ఒక్కరు పని చేస్తే చాలదు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన సినిమా. ఈ సినిమా మా మమ్మీని హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆమెతో కలిసి చూడాలని ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా చూడండి. మీ బ్లెస్సింగ్స్ వల్ల ఈ సినిమా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి టర్నింగ్ పాయింట్ అవ్వాలి. అంతేకాక కెరియర్ గ్రాఫ్ డబుల్, ట్రిబుల్ అవుతుందని నా కోరిక. ప్రొడ్యూసర్‌కి స్పెషల్ థ్యాంక్స్ అని తెలిపాడు. హీరోయిన్ అంకిత మాట్లాడుతూ, నాకు తెలుగు రాదు. నేను బెంగాలీ. ఇదినా ఫస్ట్ సినిమా. ఫస్ట్ ఎక్స్పీరియన్స్. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు అమ్మ రాజశేఖర్‌కి థాంక్యూ. ఫిబ్రవరి 14న మా సినిమా వస్తోంది వాలెంటైన్స్‌డే రోజున. ప్రతి ఒక్కరూ సినిమా చూసి మమ్మల్ని ఆదరించండి అన్నారు. హీరో అమ్మ రాగిణ్ రాజ్ మాట్లాడుతూ, మూవీలో అంతా చాలా కష్టపడ్డారు. వారందరికి ధన్యవాదాలు చెబుతున్నాను. క్లైమేట్ చేంజెస్ కారణంగా బాగా ఇబ్బంది పడ్డాం. మాఅమ్మ, నాన్న ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సహాయం చేశారు. శ్రీనివాస్ గౌడ్ ఈ సినిమాను నిర్మించినంచుకు ధన్యవాదాలు. మీ డబ్బులకు ఈ మూవీ న్యాయం చేస్తుంది. ఫిబ్రవరి 14న తప్పక చూడండి వైలెంట్ వాలెంటైన్స్ థాంక్యూ అన్నారు. రాద రాజశేఖర్ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన వారందరికి ధన్యవాదాలు. ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదల అవుతుంది.



వైలెంట్ వాలెంటైన్ ఈచిత్రం అనిపిస్తుందని కోరుకుంటున్నాం. ఈసినిమా మిమ్మల్ని ఎక్కడికో తీసుకెళుతుంది. యాక్షన్, సాంగ్స్ అన్నీ కంటెంట్‌లు ఉంటాయి. కథకు ఇచ్చి అమ్మ రాజశేఖర్ ఈ సినిమాను చెక్కాడు అన్నారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, రాగిన్ రాజ్ నాకు చిన్నప్పటి నుంచి తెలును. అమ్మ రాజశేఖర్ ఫస్ట్ సినిమా రణం చేస్తున్నప్పుడు నుంచి వేషం ఉందని చెప్పారు. ఆ సినిమాలో వేషం ఇవ్వలేదు. అదే అడిగితే నెక్స్ సినిమా అన్నారు. రెండు సినిమాల తర్వాత అవకాశం ఇచ్చారు. ఒకసారి అనుకోకుండా మేం కలిశాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చెన్నై మొత్తం తిప్పి చూపించారు. రాగిన్ పుట్టినరోజుకి వెళ్లాను.

# 'ఎల్2ఇ ఎంపురాన్' టీజర్

ది కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటించి 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన చిత్రం 'లూసిఫర్'. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఎల్2ఇ ఎంపురాన్' రూపొందుతోన్న సంగతి తెలిసిందే. మలయాళ, తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. కంటెంట్ సినిమాలతో పాటు స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. లూసిఫర్, బ్రో డాడీ చిత్రాల తర్వాత మోహన్ లాల్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా ఇది. ఈ క్రేజీ మూవీతో జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మలయాళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. తొలి భాగం లూసిఫర్ హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమా ఎలా ఉంటుందోనని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఎల్2ఇ ఎంపురాన్' సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లేలా మేకర్స్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రియదర్శిని రాందాస్ పాత్రను పోషించిన మంజు వారియర్ మాట్లాడుతూ, 'ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్లో ఎన్ని చిత్రాలు చేశానో కూడా నాకు గుర్తులేదు. లూసిఫర్‌లో నా పాత్ర కెరీర్ బెస్ట్‌గా నిలిచింది. ఈ సీక్వెల్‌ని కూడా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. టోవినో థామస్ మాట్లాడుతూ, నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తుందని పృథ్వీరాజ్ నాతో చెప్పారు. ఆర్టిస్ట్‌గా జతిన్ రాందాస్ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎంపురాన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. లలెట్టాన్‌తో స్క్రీన్‌ను పంచుకునే అవకాశం రావడం ఎంతో అదృష్టం. ఈ ప్రయాణంలో ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నాను' అని అన్నారు. దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంతో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న లైకా ప్రొడక్షన్స్‌కు స్వాగతం. వారికి ఈ ఎంపురాన్ సినిమా గొప్ప డెబ్యూ అవుతుందని ఆశిస్తున్నాను. మా సోదరుడు, మా నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్ మొదటి నుంచీ ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తూనే వచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రయాణంలో ప్రతీ క్షణం ఆయన నాతోనే ఉన్నారు. మోహన్ లాల్ లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఈ ప్రయాణంలో ఆయననాకెంతో సపోర్ట్ ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మోహన్ లాల్‌ని ఓ వారం మొత్తం ఖాళీగా కూర్చోబెట్టాను. అప్పుడు ఆయన పరిస్థితిని అర్థం చేసుకున్నారు అన్నారు.



# అందరికి ఆరోగ్యం.. రూ. 25 లక్షల బీమా

## ఢిల్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ మేనిఫెస్టో



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికలంటేనే అన్ని రాజకీయపార్టీలకు ప్రతిష్టాత్మకం అవుతుంది. ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే రెండు మేనిఫెస్టోలు విడుదలచేసింది. ఇక అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అయితే రోజుకొక కొత్త హామీ వినిపిస్తోంది. అన్ని పార్టీలతోను పోలిస్తే చివరికి కాంగ్రెస్ పార్టీకూడా తన మేనిఫెస్టో రెండోసారి విడుదలచేసినట్లే భావించాలి. అందరికీ ఆరోగ్యం పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామంటూ ముందుకువచ్చింది. కీలకంగా ఐదు గ్యారంటీలతో కూడిన మేని ఫెస్టోతో ముందుకువచ్చింది. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఆర్థికసాయం ఇస్తామని వెల్లడించింది. మెహంగై ముక్తియోజన కింద సిలిండర్‌కు రూ.500 చప్పున వంటగ్యాస్; ఉచితరేషన్ కిట్, సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నిరుపేదలకు నెలకు ఐదువేల చొప్పునపింఛన్ ఇస్తామని ప్రకటించింది. యువతకోసం ప్రైవేటు లేదా ప్రభుత్వరంగంలో ఒక ఏడాది అప్రెంటిస్ షిప్ నెలకు రూ.8500 భృతి కల్పిస్తామని వెల్లడించింది. ప్యారీదీదీ కింద మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు హస్తం పార్టీప్రకటించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ పార్టీ అధ్యక్షుడు దేవేంద్రయాదవ్ బుధవారం ఈమేనిఫెస్టోను విడుదలచేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీప్రజలకోసం ఐదు గ్యారెంటీలుప్రకటించారు.

గ్యారంటీ అంటే పౌరుల హక్కు. అర్థం. ఆప్, బిజెపిలు ఢిల్లీ కాలుష్యాన్ని కట్టడిచేయలేక పోతున్నాయని విమర్శించారు. ఇక ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని పూర్వాంచల్ వాళ్లకోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని దేవేంద్ర యాదవ్ తెలిపారు. కాగా ఫిబ్రవరి ఐదున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్ బిజెపి, కాంగ్రెస్‌లు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి.

## పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

**కారంపూడి, జనవరి 29 ప్రభాతవార్త:** పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. కారంపూడి మండలం చింతపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశుఆరోగ్య శిబిరానికి



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పశువైద్యాధికారి డా॥ డి.దిలీప్ పశువులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, చింతపల్లి గ్రామ సర్పంచ్ ఉన్నం మాధవి – మల్లికార్జునరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గమిడి పూర్ణయ్య, తెదేపా నాయకులు నేలపాటి శివయ్య, బేతపూడి బాపనయ్య, చిరుమామిళ్ల చిన్న సాంబయ్య, పశు వైద్య సిబ్బంది బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసునమోదు

**న్యూఢిల్లీ,జనవరి 29:** ఆమ్ ఆద్మీ పార్టీఅధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై హరియాణాప్రభుత్వం కేసునమోదుచేస్తున్నట్లు మంత్రి విపుల్‌గోయల్ వెల్లడించారు. యమునా నదిని బిజెపి ప్రభుత్వం విషపూరితంచేస్తోందని కేజ్రీవాల్ చేసిన అసంబద్ధమైన ఆరోపణల నేపథ్యంలో ఈచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హర్యానా ఢిల్లీప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేం ఊరికే విడిచిపెట్టమని దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కేజ్రీవాల్‌మాటలు అవాస్తవమని నిరూపిస్తామని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానాలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యమునానదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు.

నదిలో విషం కలపడంద్వారా ప్రజలను హత మార్చాలని చూస్తోందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి విలేకరులతో మాట్లాడుతూ యమునను కలుషితంచేయడం జల ఉగ్రవాదం అని అభివర్ణించారు. హరియాణా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమ్మోనియం స్థాయిలు ఆరురెట్లు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కేజ్రీవాల్‌చేసిన ఆరోపణలను ఢిల్లీ జల్‌బోర్డు కొట్టిపడేసింది. ఈ ఆరోపణల్లో నిజం లేదని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని ఢిల్లీ జల్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి హితవుపలికారు. ఈ అంశాన్ని ఎల్జీదృష్టికి తీసుకెళ్లాలని ఛీఫ్ సెక్రటరీని కోరారు.

# 30 లక్షల ఉద్యోగులకు ట్రంప్ ఉద్వాసన!



## ఖర్చు ఆదా పనిలో ట్రంప్ సర్కార్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికాలోప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బై ఔట్‌ను ప్రకటించింది. ఆఫీస్ ఆఫ్ పర్సనల్‌మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో కూడా జారీ అయింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు పంపించారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఫిబ్రవరి ఆరవతేదీలోపు తమ నిర్ణయం వెల్లడించాలని స్పష్టంచేసారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకుని ఆగిపోయిన వారు ఈ విధానంఎంచుకోవచ్చని కొవిడ్ తర్వాత చాలా మంది ఉద్యోగులు రిమోట్ విదానంలో పనిచేస్తున్నారని, తాజాగా వారు వారానికి ఐదురోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. విధులకు హాజరుకావడం ఇష్టలేని ఉద్యోగులు ఈకొత్తపద్ధతి ఎంచుకోవచ్చని చెపుతున్నారు. పదినుంచి 15శాతం మంది ఈ కొత్త వ్యవస్థను ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతం అయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్లవరకూ తగ్గుతాయనిఅంచనా. ఓవైపు ఫెడరల్ నిధులు రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త వెలుగులోకి రావడం ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అయింది. స్థానిక సంస్థల ప్రభుత్వాలు, లాభాపేక్షలేని సంస్థలపై ఈప్రభావం ఎక్కువ ఉంటుంది.

2023 చివరినాటికి సుమారు 30 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెపుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి కేంద్రం లెక్కలప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పనిచేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్దిశాతం మంది ఆమోదించినా అది ప్రభుత్వపాలన ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావంచూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, నీటిపరీక్షల విభాగం వైమానిక రంగం నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని అంచనా. మరోవైపు అమెరిన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీమాట్లాడుతూ వలంటరీ బైఔట్‌గానే చూడాలని డిమాండ్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్, ఆప్‌ల పాలనలో చితికిన ఢిల్లీ ప్రజల బతుకులు



## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధానిలో వచ్చేనెల 5వ తేదీ తర్వాత ఆప్ సర్కారు పోయి బిజెపి ప్రభుత్వం వస్తుందని, ఈమాట తాను చెప్పడంలేదని యావత్ ఢిల్లీప్రజలంతా ఆదే అంటున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికీ నల్లానీళ్లు కావాలని ట్యాంకర్ మాఫియానుంచి విముక్తికల్పించాలని కోరుకుంటున్నారని ప్రధానిచెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలం అయిందని విమర్శించారు. ఆప్ అబద్ధపు ఆహామీలను ఇపుడు ఢిల్లీప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని, ప్రజలు డంబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈసభకు హాజరయిన జనసంఖ్యే చెపుతోందన్నారు.

ఢిల్లీ బిజెపి విడుదలచేసిన మేనిఫెస్టోను ప్రధాని ప్రశంసించారు. అన్ని వర్గా లకు సంక్షేమఫలాలు అందించేలా మానిఫెస్టో ఉందన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని, అయినా ఢిల్లీప్రజల బతుకుల్లో చెప్పుకోదగిన మార్పులు రాలేదని ప్రధాని విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు పేలవమైన మౌలిక సదుపాయాలుడ్రైనేజి వ్యవస్థ కాలుష్యం మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీప్రజలను వేధిస్తున్నాయన్నారు.

కాగా సుమారు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బిజెపి ఈసారి కచ్చితంగా అదికారంలోకి రావాలని పట్టుదలగా ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోందని మళ్లీ అధికారం తమదేనని ఆప్‌కూడా ధీమాతో ఉంది. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఢిల్లీ నియోజకవర్గాల్లో ప్రధానిమోడీ తన ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రధానితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా తదిత రులు కూడా ప్రచారంలో తమ జోరుహోరును కొనసాగిస్తున్నారు. మోడీ తన ప్రచారం మొత్తం కాంగ్రెస్, ఆప్‌లపైనే ఎక్కుపెట్టారు. హర్యానా యమునానదిని కలుషితం చేస్తోందని విష పూరితంచేస్తోందని ఆరోపించడంపై మోడీ మండి పడ్డారు.

హర్యానా ఢిల్లీలో నివసించేప్రజలు ఒకరు కాదా అని హరియానా ప్రజల బంధు వులు ఢిల్లీలోలేరా, తమ సొంతప్రజలు తాగే నీటిని హర్యానా విషపూరితంచేస్తుందా అని ప్రశ్నించారు. హర్యానాపంపిస్తున్న నీటిని ఢిల్లీలో ప్రతి ఒక్కరు వాడుకుంటున్నారని, అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారనికేజ్రీవాల్ వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో ట్రాఫిక్ జామ్‌లు, నీళ్ల నిలవడం కాలుష్యం అన్ని సమస్యలు అలాగే ఉన్నాయని, మీ ఓటుమాత్రమే వీటికి విముక్తి కల్పిస్తుందని అన్నారు.

# లోక్‌సభలో మెజారిటీ లేకున్నా బిజెపికే అధికారం..



## అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణం! : మమతా బెనర్జీ

**కోల్‌కతా, జనవరి 29:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి అధికారం రావడానికి కాంగ్రెస్సే కారణమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా బంగ్లార్ నిర్బచోన్ ఓ అమ్రా పేరుతో తాను రాసిన మూడు పుస్తకాలను ఆమె విడుదల చేశారు. ఆ పుస్తకంలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. అయితే బిజెపి గెలుపుకు కాంగ్రెస్ కారణమని అందులో దీదీ పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లాయి.

కానీ నాయకత్వం కోసం కూటమి లోని అభ్యర్థులు పరస్పరం పోటీకిదిగారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేసి నప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయింది. మెజారిటీ రాకపోయినా బిజెపి అధికారం దక్కింది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు కూడా మిత్రపక్షాల మద్దతు వల్లే దక్కాయి. ఇండియా కూటమికి ఎక్కువ మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్ కారణం. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజా మద్దతు లభించింది. రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకున్నప్పటికీ టిఎంసికి వ్యతిరేకంగా తీవ్రంగా పనిచేసింది. బిజెపితో రహస్య ఒప్పందం చేసుకుంది అని ఆమె ఆరోపించారు.

గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 240 స్థానాలు గెలుచుకుని భారీ విజయం సాధించింది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఇండియా కూటమి కూడా గట్టిపోటీ ఇచ్చింది. అయిన ప్పటికీ అధికారం సొంతం చేసుకోలేక పోయింది. దీనికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ భాగస్వామ్య పార్టీలన్నీ విమర్శలు చేస్తున్నాయి. తాజాగా టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తన పుస్తకంలో లోక్‌సభ ఎన్నిలపై లోతుగా విశ్లేషణ చేశారు.

## బెస్ట్ ఫ్రీడమ్ ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా వీరస్థలి తెనాలి

### -దర్శకుడు రత్నాకర్ వెల్లడి

**తెనాలి, జనవరి 29 (ప్రభాతవార్త) :** వీరస్థలి తెనాలి, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డుకు, అర్హత సాధించినట్లు దర్శకులు రత్నాకర్ కనపర్తి పేర్కొన్నారు. బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం రత్నాకర్ వివరాలు వెల్లడించారు. తెనాలి సమీపంలోని కంచర్లపాలెం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు చుక్కపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన వీరస్థలి తెనాలి చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ తరపున అవార్డు దక్కడంపై దర్శకుడు రత్నాకర్ చిత్ర యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్శిటీలో అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. చుక్కపల్లి రామయ్య యదార్థ జీవిత చరిత్రను ఐదేళ్ళ రీసెర్చ్ చేసి వాస్తవికతను అద్దం పట్టేల మలిచినట్లు రత్నాకర్ వివరించారు. తెనాలి స్వాతంత్ర్య చరిత్రను 1920నాటి గ్రామీణ వాతావరణం నాటి ప్రజా ఉద్యమాలను సంస్కృతి సంప్రదాయాలు గ్రామీణ క్రీడలను అద్భుతంగా చిత్రీకరించిన ఫలితంగా ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా వీరస్థలి తెనాలి ఎంపికైనట్లు పేర్కొన్నారు. జ్ఞానశేఖర్, గల్లా నిర్మాతగా చిత్రాన్ని రూపొందించామని చెప్పారు. తన తదుపరి ప్రాజెక్టు శిశిరం సినిమా త్వరలో పూర్తి చేయనున్నట్లు, వాస్తవానికి దగ్గరగా ఉండే కథాంశమని, ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకముందన్నారు. కార్యక్రమంలో పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి గరికపాటి సుబ్బారావు, ఐనాలమల్లేశ్వరరావు, బొల్లిముంత కృష్ణ, బడుగు మోహన్‌రావు, దర్శి జీవన్, శ్రీతులసీ, సంజీవరావు, ఎస్ఎన్ జహీర్, పట్నాల సాయి, పి.పున్నయ్య, అంబటి శ్యామ్‌సాగర్, మునిపల్లి శ్రీకాంత్, ప్రకాశరావు, మహేష్, మధు, వి.భూషణం, శేఖర్, రవికిరణ్, కోటేశ్వరరావు, మేకల సుబ్బారావు, సినీ కొరియోగ్రాఫర్ అమ్మ సుధీర్, కిరణ్, హేమంత్, కనపర్తి బెన్‌హర్, చిత్ర నటీనటులు పాల్గొన్నారు.



సెంచరీ కొట్టేశాం.. రాకెట్, ఉపగ్రహ నమూనాలు చూపిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

# ఇస్రో, నాసా సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం త్వరలోనే

## ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** ఇస్రో, నాసాలు కలిసి సంయుక్తంగా నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. జీఎస్ఎల్‌వి–ఎఫ్16 రాకెట్‌ద్వారా ఈ ప్రయోగం ఉంటుందన్నారు. బుధవారం ఆయన షార్‌లోని మీడియా సెంటర్లో సహచర శాస్త్రవేత్తలతో కలిసి మాట్లాడారు. రాకెట్ ప్రయోగం జరుగుతున్నంత సేపు నూతన సారథి నారాయణన్ కొంత ఉద్విగ్నతతో కనిపించారు. మూడు దశలు రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత ఆయన ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పక్కనే ఉన్న షార్ డైరెక్టర్ తదితరులను హత్తుకొని ఆనంద భాష్పాలు కార్చారు. బుధవారం తమిళులకు అత్యంత ఇష్టమైన తైఅమావాస్య కావడంతో పక్కా తమిళవాసి నారాయణన్‌కు అదేరోజు తొలి విజయం లభించింది. అనంతరం మీడియా సెంటర్లో ఆయన సహచర శాస్త్రవేత్తలతో కలిసి ఉపగ్రహం, రాకెట్ నమూనాలు ప్రదర్శించారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదిక శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానిస్తున్నామని, త్వరలోనే కార్యక్రమాల వివరాలు అందుతాయన్నారు. నాలుగవ ప్రయోగ వేదిక తమిళనాడులోని కులశేఖరపట్టణంలో నిర్మాణంలో ఉన్న సంగతిని గుర్తుచేస్తూ అక్కడ మరో రెండేళ్ల తర్వాత మాత్రమే రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. మిషన్ డైరెక్టర్ థామస్ కురియన్ మాట్లాడుతూ ఖచ్చితమైన ప్లేస్‌కి నావిక్ ఉపగ్రహం ప్రవేశించినట్లు చెప్పారు. వెహికల్ డైరెక్టర్ ధన, అసోసియేట్ వెహికల్ డైరెక్టర్ మేరీ మాథ్యూ, శాటిలైట్ డైరెక్టర్ కార్తీక్‌తోపాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, వీఎస్ఎస్‌సి డైరెక్టర్ కున్హికృష్ణన్, యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, శాట్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ మోహన్, ఇశాక్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, హెచ్ఎఫ్ఎఫ్‌సి డైరెక్టర్ టికె సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువు కడుపులో పిండం..

**మహారాష్ట్రలోని బుల్డానా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఘటన..**

**ముంబయి, జనవరి29:** మహారాష్ట్రలో ఓ అరుదైన ఘటన వెలుగు చూసింది. ఓ గర్భిణి కడుపులో పెరుగుతున్న శిశువు కడుపులో పిండం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర బుల్దానా జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో 32 ఏళ్ల గర్భిణి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆ పరీక్షల్లో గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉన్నట్లు బయటపడింది. దీన్ని ఫీటస్ ఇన్ ఫీటుగా పిలుస్తుంటారని వైద్యులు తెలిపారు. కవలలు ఏర్పడే క్రమంలో అడ్డంకులు కలిగి ఇలాంటివి జరుగుతాయట. ఇలాంటి అరుదైన కేసులు ప్రపంచవ్యాప్తంగా 200 నమోదు కాగా భారత్‌లో 15,20 కేసులు వెలుగచూశాయని అక్కడి డాక్టర్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యంగానే ఉన్నారని ఆమెకు సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అయితే పుట్టిన వెంటనే ఆ బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు.

## విశ్వశాంతిని కోరుతూ అహింసామూర్తి గాంధీజీ మార్గాన్ని అనుసరిద్దాం

### -వజ్రాల రామలింగాచారి

తెనాలి, జనవరి 29 (ప్రభాతవార్త) : విశ్వశాంతి కోసం పూజ్య బాపూజి అహింసా, సేవా మార్గాన్ని అనుసరిద్దామని శ్రీమహాత్మ సేవా శాంతి ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు వజ్రాల రామలింగాచారి పేర్కొన్నారు. ఈనెల 30వ తేదిన దేశ వ్యాప్తంగా నిర్వహించే మహాత్మాగాంధీ ఆత్మార్పణ దినోత్సవాన్ని మహాత్మా సేవాశాంతి ఆశ్రమంలో ఆరాధనావారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆశ్రమంలో మహాత్మాగాంధీజీకి కస్తూర్బా గాంధీలకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగాచారి మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నిరాశ్రయ వృద్దులకు ఆశ్రయం కల్పించి గాంధీజీని సేవా మార్గాన్ని శాంతి అహింసల విశిష్టతను ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఆశ్రమ ప్రాంగణంలో విశేషంగా విశ్వశాంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆశ్రమ వృద్దులు పాల్గొన్నారు.

## వర్ధమాన దర్శకులను ప్రశంశించిన ఎమ్మెల్యే అరవిందబాబు

**తెనాలి, జనవరి 29 (ప్రభాతవార్త) :** తెనాలి పట్టణానికి చెందిన దర్శకులు నరేష్ దోనే, మణివర్ధన్‌లు మహాశివరాత్రి సందర్భంగా చిత్రీకరించిన కోటప్పకొండ స్థలపురాణం యదార్థ గాథ చిత్రం టీజర్‌ను నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవిందబాబు బుధవారం నరసరావుపేటలో విడుదల చేసిన సందర్భంలో దర్శకుల ప్రతిభను ప్రశంశించారు. కాగా కోటప్పకొండ స్థలంపురాణ కథను ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సారధ్యంలో ఓటీటీ సినిమాగా రూపొందించినట్లుగా దర్శకులు నరేష్ దోనే, మణివర్ధన్ తెలియజేశారు. ఎమ్మెల్యే అరవిందబాబు టీజర్‌ను చూసిన అనంతరం దర్శకులను ప్రశంశిస్తూ సత్కరించడం పట్ల మా ఎపి సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరు

### రూపురేఖలు మారనున్న రహదారులు

**కారంపూడి, జనవరి 29 ప్రభాతవార్త:** గత వైకాపాల పాలనలో సిమెంటు రహదారులు అంగుళం కూడా వేయలేదు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు పాడైపోవడంతో వాటిపై రాకపోకలు సాగించడానికి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిపై దృష్టి సారించిది. అందులో భాగంగా లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. పేటసన్నెగండ్ల గ్రామంలో సీసీ రోడ్డు పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకాలంగా నడవడానికి ఇబ్బంది ఉన్న రహదారిర రూపురేఖలు మార్చారని గ్రామస్థులు ఆనందంగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం సిమెంటు రహదారుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఇంకేముంది గ్రామాల్లో రోడ్ల రూపురేఖలు మారిపోతున్నాయి. మండలంలో మూడు నాలుగు నెలల్లోనే 17 రహదారులు నిర్మాణాలు పూర్తయ్యాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి, మిర్యాల గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఏఈ సత్యం మాట్లాడుతూ కారంపూడి మండలంలోని 15 గ్రామాల్లో 20 రోడ్లకు రూ.2.25 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే దాదాపు 90 శాతం పూర్తి చేశాము. మిగిలిన నిర్మాణాలు ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.



## 300 మందికి అన్నదానం

కారంపూడి, జనవరి 29 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద వాసవీ సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో బుధవారం 300 మందికి అన్నదానం చేశారు. సూరే వెంకట రామాంజనేయులు జ్ఞాపకార్థం వారి వారసులు సూరే జ్యోతి, ఈశ్వర్‌కుమార్, మౌనిక, తమన కేదార్, ప్రత్యూషలు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో కళాసిల్క్స్ సూరే బాబు, కమిటీ కన్వీనరు భవిరిశెట్టి రామారావు, పొట్టుమూర్తి నాగబాబు, భవిరిశెట్టి గురవయ్య, వెచ్చ రాము, చిన్ని లక్ష్మి, సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, కందుకూరి దేవి, అనంతలక్ష్మి, శారద, ధనలక్ష్మి, మహేశ్వరి, రమాదేవి, హైమావతి, సుశీల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

30-1Pg6exHMNWJQE.qxd:30-1Pg6exHMNWJQE.qxd 01/01/01 9:46 AM Page 1



# పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి

## - కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ దక్కిన అరుదైన గౌరవం దక్కిందిజ న్యూఢిల్లీలో జరుగుతున్న అఖిల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రివర్యులతో పాటుగా వేదికను పంచుకునే అవకాశం దక్కడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసార వేదిక పైన అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక సంస్కరణలలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ముందంజలో ఉందన్నారు. విజనరీ లీడర్ అయినటువంటి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కార్మిక సంస్కరణలు 2015 నుండే అమలు చేశారని వాటినే ఇప్పుడు కేంద్రము చాలావరకు అమలు చేస్తుంది అని చెప్పారుఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పెట్టుబడుల ఆకర్షణతో పారిశ్రామికీకరణలో ముందంజలో ఉండడంతో పాటు కార్మికుల సంక్షేమం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహిస్తుందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా 4000 నుండి 15000 వరకు పెన్షన్లను అందిస్తున్నారని, ఇది దేశంలోనే అత్యధికమని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల వరకు బీమా అందిస్తున్నారని ఇది కూడా దేశంలోనే అత్యధికమని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పేదల ప్రజల పట్ల కార్మికుల పట్ల ఉండే నిబద్ధతకు ఇది నిదర్శనం అని కేంద్రమంత్రి కొనియాడారు. ప్రస్తుతం కేంద్రం అమలు చేయాలనుకుంటున్న చాలావరకు కార్మిక సంస్కరణలు 2015 లోనే చంద్రబాబు నాయుడు గారు అమలు చేయడం ఆయన విజనరీ నాయకత్వానికి నిదర్శనమని కేంద్ర మంత్రి కొనియాడారు అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్ర సాధన 2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.. వికసిత్ భారత్ లో స్వర్ణాంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివృద్ధే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏటువంటి చర్యలు తీసుకుంటే ఈ రాష్ట్రంలో రాబోయే కాలంలో కార్మికుల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఏ రాష్ట్రానికి లేని విధంగా మన ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ఎన్నో విషయాలను పొందుపరిచి రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని , రాష్ట్రంలో పరిశ్రమ ప్రోత్సాహకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను ప్రణాళిక బద్దంగా సాగుతున్నాం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూటమిగా పని చేస్తున్నామని మంత్రి తెలిపారు.



హత్య కేసులో పట్టుబడ్డ అక్కాతమ్ముడు

# వృద్ధురాలి హత్య కేసులో అక్కా, తమ్ముడు అరెస్టు

## - రూ.12 లక్షలు విలువైన బంగారం స్వాధీనం

**బంగారుపాళ్యం, జనవరి 29 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం సమీపంలోని ఆర్ఆర్ నగర్ నందు ఈ నెల 19వ తేదీన ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 12 లక్షల రూపాయలు విలువైన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిస్తూ ఆర్ఆర్ నగర్ నందు జిఆర్ సునందమ్మ(71) హత్యకు గురైందన్నారు. సునందమ్మ, వసంతమ్మలు ఒకే కాంప్లెక్స్‌లో వేరు వేరుగా అద్దె ఇళ్ళల్లో వుంటున్నారు. సునందమ్మ కుమారుడు హైదరాబాదులో ఒకరు వుండగా మరో కుమారుడు సంతోష్‌కుమార్ ఆర్ఆర్ నగర్‌లోనే మరో అద్దె ఇంట్లో నివాసం వుంటున్నాడు. సునందమ్మ ఒక్కటే అద్దె ఇంట్లో వుండి జీవనం సాగిస్తుండేది. ప్రక్కఇంట్లో వున్న వసంతమ్మ కుటుంబసభ్యులతో కలిసి మెలసి వుండేది. ఈ నేపథ్యంలో వసంతమ్మ కుమార్తె దుర్గ పలమనేరు రూరల్ మండలం కన్నమాకులపల్లిలో వివాహం చేసుకుంది. దుర్గకు చెందిన బంగారు నగలను దుర్గ తమ్ముడు లీలా మనోహర్ బ్యాంకులో తాకట్టు పెట్టి 8 లక్షలు రుణం తీసుకున్నాడు. ఈ బంగారు నగల విషయమై దుర్గను అత్తింటి వారు ప్రశ్నించడంతో ఆర్ఆర్ నగర్‌లోని తల్లి ఇంటికి దుర్గ చేరుకుంది. బెంగళూరులో వుంటున్న తమ్ముడు లీలా మనోహర్ ఇంటికి రావడంతో తాకట్టు పెట్టిన బంగారు నగల విషయంపై అక్క తమ్ములు ఇద్దరు చర్చించుకున్నారు. అదే సమయంలో ప్రక్క ఇంట్లో వున్న సునందమ్మ ఒంటరిగా వుందని ఆమె వద్ద బంగారు నగలు వున్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఒంటరిగా వున్న సునందమ్మ ఇంట్లోకి లీలా మనోహర్, దుర్గలు ప్రవేశించి సునందమ్మ ముక్కు, గొంతును దుర్గ పట్టుకోగా కాళ్ళను లీలా మనోహర్ అదిమిపెట్టి హత్య చేశారు. అనంతరం సునందమ్మ ఒంటిపై వున్న రెండు బంగారు గాజులు, ఒక చైను, బీరువాలో వున్న రెండు నక్లెస్‌లను దోచుకుని వెళ్ళారు. సునందమ్మ మృతి చెందిన విషయం సమీపంలో వున్న కుమారుడు సంతోష్‌కుమార్‌కు తెలియగా తల్లి మృతిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి సునందమ్మ నివాసం వున్న ఇంటి పరిసర ప్రాంతంలో సిసి కెమెరాలు, వేలిముద్రలు, టవర్ లోకేషన్‌లు పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రక్క ఇంటిలో వున్న దుర్గ, లీలామనోహర్‌లపై అనుమానం రావడంతో విచారణ చేపట్టారు. చేసిన నేరంను అంగీకరించి తాము దొంగలించిన బంగారు నగలను ముత్తూట్ ఫైనాన్స్, ఇండియన్ బ్యాంకులో తాకట్టు పెట్టినట్లు వారు విచారణలో తెలిపారు. ఈ మేరకు తాకట్టులో వున్న బంగారంను విడిపించి ముద్దాయిలను పాలేరు ఫ్లైఓవర్ బ్రిడ్జివద్ద బుధవారం సాయంత్రం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ హత్య కేసును చేధించిన సిఐ, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ మణికంఠ చందోలు అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

## - తులసిబాబును మూడు రోజులు విచారించిన పోలీసులు
## - ఆ ఒక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పిన తులసిబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త** అప్పటి ఎంపీ, ఇప్పటి ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరిస్తున్న రఘురామకృష్ణమరాజుపై 2021లో జరిగిన హత్యాయత్నంకేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న తులసిబాబు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. వైసీపీ సానుభూతి పరుడిగా కృష్ణాజిల్లాలో హడావుడి చేసే అతని ఇటీవల పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అతణ్ణి రఘురామకృష్ణమరాజు కేసులో విచారిస్తున్నారు. విచారణలో తులసిబాబు తీరుతో పోలీసులు ఫ్రస్టేషన్‌కు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్ని ప్రశ్నలు అడిగిన దేనికి సమాధానం చెప్పని అతని తీరు చర్చగా మారింది. బాపట్ల జిల్లాకు చెందిన తులసిబాబు కృష్ణా జిల్లాలో అందులో గుడివాడ రాజకీయాలతో అతడికి ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నేతలతో తిరిగే అలవాటు ఉన్నతులసిబాబు తీరును ఆరా తీస్తున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం విచారణ కొనసాగింది. వైద్య పరీక్షలు అనంతరం ఆయనను పోలీసులు గుంటూరు తరలించారు. మూడు రోజుల పాటు తులసిబాబును సుమారు వంద ప్రశ్నలు అడిగారు. ఆయన నుంచి పలు వివరాలు రాబట్టారు. 2021 మే 14నాటి ఎంపీ రఘురామకృష్ణమరాజుపై హత్యాయత్నం కేసులో తులసిబాబు నిందితుడు. రిమాండ్‌లో ఉన్న అతడిని సోమవారం ఉదయం 11గంటలకే కస్టడిలోకి తీసుకున్నారు. హైబీపీ కారణంగా తులసిబాబు ఆ రోజు సాయంత్రం 5.30గంటల వరకు గుంటూరు జీజీహెచ్‌లోనే ఉండటంతో రాత్రి ఒంగోలు తీసుకువచ్చి గంటన్నర పాటు విచారించారు. మంగళవారం ఉదయం 8.56గంటలకే ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయానికి తీసుకొని వెళ్లారు. రోజంతా దర్యాప్తు చేసినట్లు సమాచారం. న్యాయవాది సమక్షంలో సాక్షాలు చూపుతూ ప్రశ్నించడంతో జావాబు చెప్పడానికి తులసిబాబు తడబడినట్లు తెలిసింది. బాపట్ల జిల్లా వాసివి నీకు కృష్ణా జిల్లా గుడివాడ రాజకీయాలకు సంబంధం ఏమిటి..? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రజాప్రతినిధులతో అంటకాగుతున్నావు. ప్రభుత్వ కార్యాలయాల్లో తిరుగుతావు. ఏమి లాభం చేకూరుతుంది.

# తై అమావాస్య భక్తులకు పండగ

**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. షోడషాభిషేకాల సందర్భంగా ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి సంకల్పంతో పూజలు,అభిషేకాలకు శ్రీకారం చుట్టరు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కుటుంబసభ్యులు బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి,బిజెపి నాయకుడు కొలా ఆనంద్‌కుటుంబసభ్యులు, వేలాది మంది భక్తులు విశేషంగా మహిళా భక్తులుహాజరయ్యారు. దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈ ఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.

# అటవీ భూముల ఆక్రమణ..అభూత కల్పనే

## - చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే నిరాధార ఆరోపణలు
## - మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త:** అటవీ భూములు ఆక్రమించారనే ఆరోఫణలు పూర్తిగా అవాస్తవమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతోనే అసత్యపు కథనాలు ప్రచురిస్తున్నారని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. లేనిది ఉన్నట్లుగా క్రియేట్ చేసి అభూత కల్పనతో ప్రజలను పక్కదారి పట్టించడంలో



చంద్రబాబు దిట్ట అనే విషయం అందరికి తెల్సిందే అన్నారు. బుధవారం తిరుపతి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 2001లో ప్రవేట్ వ్యక్తుల నుండి 75 ఎకరాలు భూమిని తమ కుటుంబ సభ్యుల పేరిట కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 1981లోనే ఆ భూమి అటవీ భూమి కాదని 1981లో డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ నిర్ధారించినట్లు తెలిపారు. కేంద్ర అటవీశాఖ అనుమతితోనే తారురోడ్డు నిర్మాణం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా నిరాధార ఆరోఫణ చేస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మదనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఫైల్స్ ను పెద్దిరెడ్డి దగ్ధం చేసారంటూ ఆరోఫణలు చేసారు...ఘటన జరిగి 9 నెలలు అయిన ఒక ఆధారాన్ని చూపలేకపోయారని, రూ.40కోట్ల రుపాయాలు ఇసుక దందా చేసారని, నేపాల్‌కు ఎర్రచందనం రవాణా చేసారని ఆరోఫలు చేసారని ఏ ఒక్కదానికైన ఆధారం ఉందా అని ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా ఒక ఎకరం భూమి అయిన కబ్జా చేసినట్టు నిరూపించగలరా అని పెద్దిరెడ్డి ప్రశ్నించారు. పులిచర్ల ప్రాంతంలో 75 ఎకరాలు అటవీ భూమిని ఆక్రమించారనే, అటవీశాఖ అధికారులకు తెలియకుండానే రోడ్డు వేసారని వచ్చిన కథనం మాజీ మంత్రి మండిపడ్డారు. 1981లోనే ఇవి ప్రవేట్ భూములని నిర్ధారించినట్లు తెలిపారు. కుట్రలు కుతంత్రాలకు పెట్టింది పేరు చంద్రబాబు అని, తప్పుడు వార్తలు వ్రాయించడం ఆయనకే సాధ్యం అన్నారు.

# జగన్ క్వాష్ పిటిషన్ కేసు వాయిదా

**విజచవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** తనపై నమోదైన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ఏపీ హైకోర్టులో వేసారు.ఈ ఫిర్యాదు పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. జగన్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మంత్రి నారాయణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టును కోరారు. జగన్ తరపు న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలు వినిపిస్తూ వరుసగా విచారణకు సమయం అడుగుతున్నారని... పిటిషన్ పై రెగ్యులర్ విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. పరువునష్టం కేసు వివరాల్లోకి వెళితే... అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పుల వెనుక అప్పటి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాత్ర ఉందంటూ ఒక పత్రికలో కథానాలు వచ్చాయి. సదరు పత్రిక కథనాలతో తన పరువుకు భంగం వాటిల్లిందని విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో నారాయణ దావా వేశారు. దీనిపై ఆ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ జగన్ కు కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాలేదు. ఆ తర్వాత కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# పోలీసులకు బాస్‌లు ఎస్పీలా..అధికార పార్టీ నాయకులా..

## - లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు మీ కార్యాలయం ఎదుట కూర్చుంటాం
## - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలోని పోలీసులకు బాస్ ఎస్పీ, డిఐజిలా అధికార పార్టీ నేతలా అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో తాము చెప్పిందే వేదం, మేము ఏమి చెబితే అదే శాసనం అనేలా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నా వారిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యం అయిందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు నిస్సహాయ స్థితికి చేరాయని, ఎస్‌పి, డిఐజిలు చేతకాని వారిలా ఏమి చేయలేని పరిస్థితికి వెళ్లారని ఆరోపించారు. కూటమి ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు లాండ్ ఆర్డర్ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. పోలీసులకు బాస్‌లు ఎస్‌పి, డిఐజిల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులా అని ప్రశ్నించారు. వైసీపీ శ్రేణులపై దాడులు చేస్తే తమకు అన్యాయం జరిగిందని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే కేసులు కూడా రిజిస్టర్ కావడం లేదని, ఒకవేళ చేసిన టిడిపి నాయకులను పోలీసులు పిలిపించుకుని కౌంటర్ కేసులు నమోదు చేసి బాధితులపైనే నాన్ బెయిలబుల్ కేసులు, టిడిపి వారిపై బెయిలబుల్‌కేసులు పెడుతున్నారని విమర్శించారు. డిఎస్‌పి, సిఐ స్థాయి వ్యక్తులే కొద్ది రోజులు ఊరు విడిచి వెళ్లాలని వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు చెప్పే పరిస్థితి తొలిసారిగా చూస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్‌లోనే కొట్టడం, మీడియాలో కథనాలు వస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామని బహిరంగంగా వ్యాఖ్యానించడం, మాజీ ఎమ్మెల్యేను కూడా నియజకవర్గాలకు వెళ్లలేని పరిస్థితి ఉంటున్నా, పోలీసులు చేతకాని వారిలా కళ్లు, చెరువులు మూసుకుంటున్నారని విమర్శించారు. పోలీసులు ప్రజా స్వామ్య యుతంగా వ్యవహరించకుంటే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

తాము మీ కార్యాలయాల వద్దకు వచ్చి మీ బాధ్యతలను గుర్తు చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంపై మాకు నమ్మకం ఉందని మళ్లీ అధికారంలోకి వస్తే అందరిలా అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పమని, ప్రజల హక్కులను కాపాడేందుకు ఎందాకైనా వెళ్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా గత ఎన్నికల సమయంలో ఫీజు రీయెంబర్స్, అమ్మఒడి పెంచు తామని ప్రకటనలు చేసి చెల్లించకపోవడం పరిస్థితి ఏర్పడిందన్నారు.

# విఆర్‌ఓల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలం

**విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త :** విఆర్‌ఓల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ఏపి విఆర్‌ఓ సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు లు తెలిపారు. బుధవారం వీఆర్‌ఓ రాష్ట్ర సంఘం డైరీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయనకు విఆర్‌ఓల సమస్యలు విన్నవించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# గుమ్మనూరు జయరాంపై టిడిపి అధిష్టాన వర్గం సీరియస్

## - ఇది మన పార్టీ పద్ధతి కాదని హెచ్చరిక
## భగ్గుమన్న జర్నలిస్ట్ సంఘాలు

**అనంతపురం, జనవరి 29, ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం సీరియస్ అయింది. పాత్రికేయుని బెదిరించడం మన పార్టీ సాంస్కృతి కాదని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యేని హెచ్చరించింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు ఎమ్మెల్యేకి ఫోన్ చేసి చివాట్లు పెట్టినట్లు సమాచారం.. అనంతపురం జిల్లా గుంతకల్లు టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవారం రోజు విలేకరులపై నోరు పారేసుకున్నారు.. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు విలేకరులతో ఏమన్నాడంటే నేను అన్ని చేసి వచ్చినొన్ని.. రాసుకోండి ..ఏం రాసుకుంటారో. తప్పు చేస్తే రాయండి.. ఆధారాలు లేకుండా రాస్తే తాటతీస్తా అని బహిరంగ హెచ్చరించారు.. ఎలక్ట్రానిక్ మీడియా ,పత్రిక ప్రతినిధులకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బహిరంగంగా వార్నింగ్ ఇవ్వడం మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్రానికి గత 7నెలల్లో రూ.6.33లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం : మంత్రి పార్థసారధి

**సచివలాయం,జనవరి 29,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేయగా సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరలా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పెద్దఎత్తున కృషి చేయడం జరుగుతోందనిరాష్ట్ర సమాచార పౌరసంబంధాల గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్ళేందుకు గత 7నెలల్లో రాష్ట్రానికి రూ.6.33లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగిందని తద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిపారు.ముఖ్యంగా విశాఖలో టిసిఎస్,ఎన్టీపిసి,అరిసెలర్ మిట్టల్,హెచ్‌పిసి,రిలయన్స్ వంటి కంపెనీలు భారీ ఎత్తున పెట్టుబడులుపెట్టనున్నాయన్నారు.ఒకవ్యక్తి మూర్ఖత్వ పాలనతో ఏరాష్ట్రమైనా దేశమైనా ఏవిధంగా నష్టపోతుందనేందుకు గత ప్రభుత్వ పాలనే నిదర్శనమన్నారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అధోగతి పాలు చేసి సుమారు 10లక్షల కోట్లు అప్పుల ఊబిలోకి నెట్టేశారని మంత్రి పార్థసారధి అన్నారు.గతప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి రూ.2800కోట్లు,అంగన్‌వాడీ ల్లో చిన్నపల్లలకు అందించే చిక్కీలు,గుడ్లుకు సంబంధించి రూ.1700కోట్లు,ఉద్యోగులకు సంబంధించి రూ.20వేల కోట్లు బకాయిలు చెల్లించలేదని వివరించారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరోపెద్ద హామీ అయినా దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయడం జరుగుతోందని దాని వల్ల 90లక్షల మందికి లబ్ధిచేకూరుతోందని మంత్రి తెలిపారు.గడిచిన 7నెలల్లో 7ఏళ్ళ అభివృద్ధిని చేసి చూపించిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.రూ.1000ల పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వానికి ఐదేళ్ళు పట్టింది కానీ సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజునే రూ.3వేలు ఉన్నా సామాజిక పెన్షన్‌ను రూ.4వేలు చేశారన్నారు.ఇచ్చిన హామీ మేరకే ప్రతి నెల ఒకటో తేదిన ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ వస్తుందన్నారు.

# మంగళగిరిలో 10.80 ఎకరాల్లో మెగా హ్యాండ్లూమ్ పార్క్

## - స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవిత

**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరిలోని ఆటో నగర్ ను ఆనుకుని మెగా హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత కార్మికులకు 365 రోజులు భృతి కల్పించే లక్ష్యంలో భాగంగా ఆ పార్కు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బుధవారం మంగళగిరిలోని ఆటోనగర్ కు ఆనుకుని ఉన్న 10.80 ఎకరాలను చేనేత జౌళిశాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన అయిదేళ్లు చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందకపోవడంతో పాటు ఉత్పత్తి అయిన వస్త్రాలు విక్రయించే మార్కెట్ సదుపాయం లభించకపోవడంతో, ఎందరో నేతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. కొందరు చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని విచారం వ్యక్తంచేశారు.

టీడీపీ పాలనలో చేనేతలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న సమయం చేనేతకు స్వర్ణయుగమన్నారు. 2014 19లో చేనేతల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నూలు కొనుగోలుకు రాయితీ అందజేశారని, ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించారని మంత్రి గుర్తు చేశారు.

# అటవీ సంపదను దోచుకున్న పెద్దిరెడ్డిని ప్రజలు సహించరు

## రవాణా, యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనవరి 29: ప్రభాతవార్త** గతంలో మంత్రిగా పనిచేస్తూ ప్రభుత్వ భూములు, అడవి భూములు ఆక్రమించుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరిగి ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో అటవీ శాఖ మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేల ఎకరాల పేద ప్రజల భూములు, అటవీ భూములు అటవీ సంపదను దోచుకోవడం జరిగిందని ఇవన్నీ తిరిగి ప్రభుత్వానికి అప్పగించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు గతంలో చేసిన అక్రమాలు అన్యాయాలు వెలకట్టలేనివని ఇప్పుడు వాటిని బయటకు తీసే సమయం వచ్చిందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె మదనపల్లె నియోజకవర్గం మరియు పుంగనూరు తిరుపతిలో ఎక్కడ చూసినా వేలాది ఎకరాల భూమిని దొంగ రికార్డులు సృష్టించి కబ్జా చేయడం జరిగిందన్నారు. పెద్దిరెడ్డి భార్య పేరు మీద మదనపల్లెలో ఐదు ఎకరాల చెరువును కబ్జా చేసి ఆమె పేరు మీద ఎక్కించడం జరిగిందన్నారు. ప్రపంచానికే తలమానికమైనదన్నారు.

# పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణకు కమిటీ ఏర్పాటు

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జాయింట్ కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో చిత్తూరు కలెక్టర్ సుమిత్, ఎస్పీ మణికంఠ ,చందోలు, ఐఎఫ్ఎస్ అధికారి యశోదాబాయ్‌ను సభ్యులుగా నియమించింది. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. కమిటీ నివేదిక అనంతరం ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

# డా.బిఆర్ అంబేద్కర్‌ను ఓడించి నేడు కపట నాటకాలా?

## - కాంగ్రెస్ నేతల తీరుపై లంక దినకర్ విమర్శలు

**అనంతపురం సిటీ, జనవరి 29 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్‌ను గతంలో ఓడించిన కాంగ్రెస్ నేడు అంబేద్కర్ పట్ల కపట నాటకాలను ఆడుతోందని 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌ను ఎన్నోసార్లు ఘోరంగా అవమానించిన కాంగ్రెస్ పార్టీ నేడు అంబేద్కర్ పట్ల కపట ప్రేమ చూపిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎన్నికల్లో నిలబడితే అవమానించి ఓటమి పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పెట్టుకొని అపద్దాలు మాట్లాడుతున్న తీరు ప్రజలంతా చూప్తున్నారన్నారు. కాంగ్రెస్ కుయుక్తులను బిజెపి కార్యకర్తల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందించేలా చూడాల్సిన బాధ్యత బిజెపిదన్నారు.

# పారదర్శకమైన సేవలందించాలి: మంత్రి నాదెండ్ల మనోహర్



సివిల్‌సప్లై కమీషనర్ సౌరబ్‌గౌర్‌ను అభినందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించడం, నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా మెరుగైన సేవలందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. నూతనంగా సివిల్‌సప్లయ్ శాఖ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిర సౌరబ్‌గౌర్ బుదవారం మంత్రిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆయనకు సూచించారు.

30-1P g7exHMNWJQE.qxd:30-1P g7exHMNWJQE.qxd 01/01/01 9:46 AM Page 1



# ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యం

## వ్యవసాయ రంగానికి రూ.50 వేలకోట్ల ఖర్చు: అగ్రివర్సిటీ విద్యార్థులతో ఇష్టాగోష్టిలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




బుధవారం ఇష్టాగోష్టి కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**అత్తాపూర్ జనవరి29,ప్రభాతవార్త:** ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యతాంశమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, వడ్లకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలని అమలు చేస్తున్నామని వివరించారు. ఏడాదికి వ్యవసాయ రంగానికి సుమారు 50వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించి విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో ప్రసం గించారు. తన సొంత జిల్లాలో ఉన్న ఈ విశ్వవిద్యాలయం అంటే తనకెంతో అభిమా నమన్నారు. అలాగే తన జిల్లా పరిధిలోని తాండూర్ కందికి భౌగోళిక గుర్తింపు లభించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం సంతోషదాయకం అని స్పీకర్ అన్నారు. ఈ గుర్తింపు వెనక పిజెటీఏయూ కృషి ఎంతో ఉందన్నారు. సమర్థుడు, మేధావి అయిన ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆకాంక్షి ంచారు. విశ్వవిద్యాలయం భూ ములు మరియు ఆస్తుల పరిర క్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అందుకు తాను పూర్తిగా సహ కరిస్తానన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధులు, నియామకాలు, బోధన బోధనేతర సమస్యల గురించి స్థానిక శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్, ఉపకుల పతిని తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. రైతుల కళ్ళల్లో కొత్త వెలుగులు తీసుకురా వడానికి కృషి చేస్తామని ఆల్దాస్ జానయ్య వివరించారు. స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాల యానికి నిధులు పెంచాలని, నియామకాలు చేప ట్టాలని, కొత్త వసతి గృహాలు నిర్మించాలని విద్యార్థులు కోరారు. అలాగే పరిశో ధనలకి నిధులు అత్యధికంగా కేటాయించాలని, ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ రీయింబర్స్ నిధులు మంజూరు చేయాలని బోధన, బోధ నేతర సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవి ద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త విస్తరణ పద్ధతులను అభివృద్ధి చేయాలి

## ఐకార్-క్రిడా ఆధ్వర్యంలో వర్షాధార వ్యవసాయంపై అంతర్జాతీయ సదస్సు



బుధవారం జరిగిన సదస్సులో అవార్డులను ప్రదానం చేస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి29:** వర్షాధార రైతులను ఆదుకోవడానికి, వ్యవసాయ ఆదాయాన్ని పెంచడానికి విధాన మద్దతు ఎంతో అవసరం ఉందని ఐకార్-క్రిడా ఆధ్వర్యంలో వర్షాధార వ్యవసాయంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు అభిప్రా యపడింది. కొత్త విస్తరణ పద్ధతులను అభివృది చేయడానికి కృషి చేయాల్సి ఉందని పేర్కొంది. వర్షాధార వ్యవసాయంపై స్థితిస్థాపకత, స్థిరమైన జీవనోపాధి కోసం మార్గాలను నిర్మించడం అనే అంశంపై ప్రధానంగా చర్చించారు. బుధవారం హైదరాబాద్ లోని క్రిడా(సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డ్రైలాండ్ అగ్రికల్చర్) పరిశోధనా కేంద్రంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 750మందికి పైగా ప్రతినిధులు, రైతులు, స్వచ్ఛంద సంస్థ అధికారులు, వివిధ వ్యవసాయ ఇన్‌పుట్‌లతో వ్యవహరించే ప్రైవేట్ రంగ అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐకార్ డైరెక్టర్ జనరల్ హిమాంశు పాటక్ సదస్సు కార్యక్రమాలను వివరించారు. ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎఐసిఆర్‌పిడిఏ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జెవిఎన్ఎస్ ప్రసాద్, ఐఎస్‌డిఏ ప్రతినిధులు, విశిష్ట ప్రముఖులందరికీ స్వాగతం పలికారు. క్రీడా డైరెక్టర్ డాక్టర్ జురీ సింగ్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థకు వర్షాధార వ్యవసాయం ప్రాముఖ్యత గురించి సభకు తెలియజేసారు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కె. చౌదరి మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయంలో ఎదురవుతున్న వివిధ ఒత్తిళ్లు, సమస్యలను అధిగమించడంలో రైతు సమాజానికి సహాయపడే సాంకేతికతలు, సిఫార్సులు మరియు విధాన క్లుప్తాలను తీసుకురావాలని ప్రతినిధులను కోరారు. ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డ్రైల్యాండ్స్ వ్యవసాయంపై క్రీడా చేస్తున్న అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. ఐకార్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయం ఉత్పాదకతను పెంపొం దించడానికి స్థితిస్థాపకతను తీసుకు వచ్చినందుకు పరిశోధకులను అభినం దించారు. ఈ సదస్సు విస్తారిత సారాంశాలు సమావేశానికి సంబంధించిన ఇతర ప్రచురణల సంగ్రహాన్ని ప్రముఖులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైలాండ్ అగ్రికల్చర్‌కు చెందిన ప్రముఖులకు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఎస్‌డిఏ కోశాధికారి డా.పి.కె.పంకజ్ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ప్రారంభోత్సవం అనంతరం ఎగ్జిబిషన్ స్టాల్‌ను ప్రారంభించారు.

# మతతత్వశక్తులను ఓడించడానికి లౌకికశక్తులు కలిసిపోరాడాలి

## సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీకి మహేష్‌కుమార్‌గౌడ్ అభినందనలు

**హైదరాబాద్,జనవరి 29 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో మతతత్వ శక్తులను అవినీతి పరులను నియంతలను ఓడించేందుకు లౌకికభావ సిద్ధాంతాలలో కలిసి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ కొత్తగా ఎన్నికైనా రాష్ట్రసిపిఎం కార్యదర్శిని కోరారు. నూతంగా ఎన్నికైన కార్యదర్శికి జాన్‌వెస్లీకి మహేష్‌కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు. బుధవారం ఫోన్‌చేసి తాను నమ్మిన సిద్ధాతంను నిబద్ధతతో ఆచరిస్తూ ప్రజలను పోరాటాలకు సమీకరించడంలో అద్వితీయమైన పాత్రను పోషిస్తువచ్చారని అదేవిధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలను సమీకరించడానికి మీ కార్యదర్శి పదవి తోడ్పాటు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సిపిఎంలో సామన్య కార్యకర్తగా అంచెలం చెలుగా ఎదిగిన వెస్లి ప్రజలను పోరాట్లో సమీకరిస్తూ ఇంకా ఉన్నత నాయకుడిగా ఎదుగాలని అభినందిస్తూ టిపిసిసి చీఫ్ హర్షం తెలిపారు.

# కుంభమేళా బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** కుంభమేళా తొక్కిసలాటలో చనిపోయిన బాధిత కుటుంబాలకు కేంద్రప్రభుత్వం,ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం బాసటగా నిలువాలని అన్ని విధాలుగా వారిని ఆదుకోవాలని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ డిమాండ్‌చేశారు. కుంభమేళా తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన సంఘటనపై మహేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

మౌని అమావాస్య కావడంతో దేశవ్యా ప్తంగా భక్తులు కోట్లమంది తరలివచ్చారని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టాల్సి ఉండాల్సిందని అన్నారు.

# బిజెపిది గాడ్సేఆలోచన..కాంగ్రెస్‌ది మహాత్మాగాంధీ విధానం

## రేవంత్ ప్రజాయజ్ఞంకు అడ్డుపడుతున్న బిజెపి, బిఆర్ఎస్‌లు: నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** బిజెపిది గాడ్సే ఆలోచన కాంగ్రెస్‌ది మహాత్మాగాంధీ ఆలోచన విధానం రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తుండని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు భుజాన వేసుకోవాలని ఆయన కోరారు. బిజెపి, మోడీ ప్రభుత్వం అంబెద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు. అమిత్‌షా రాజ్యసభలో అంబెద్కర్‌ను అవమానించాడని అన్నారు. అమిత్‌షాను లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పమన్నాడు కానీ చెప్పలేదు.రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డిని సవ్యసాచి అని అందరు పిలుస్తున్నారని రాజకీయాలు చేస్తూనే ఆయన అభివృద్ధి సంక్షేమం తెలంగాణలో పరిగెత్తి




స్తున్నారని అన్నారు. దేశనేతగా జాతీయనేతగా ఎదుగుతున్నాడని పేరును అనతికాలంలోనే తెచ్చుకున్నాడని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికోట్లు రూపాయలు ఇచ్చిందో చర్చకు కెటిఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు.హరీష్‌రావు, కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ క్యాడర్‌కోసం మాట్లాడితే కాంగ్రెస్ ప్రజల కోసం మాట్లాడుతోందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పేద రైతులను ఆదుకొంటున్నదని పదేళ్ళలో భూమి లేనివారిని మీరు ఆదుకోలేదని ఆయన అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల కోసం యజ్ఞం చేస్తూంటే బిజెపి,బిఆర్ఎస్ నాయకులు చెడగొడుతున్నారని ఆవేదన చెందారు. తెలంగాణలో ఫెడరల్ వ్యవ స్థకు వ్యతిరేకంగా బిజెపి నాయకులు మాట్లా డుతున్నారని ఆరోపించారు. మేం ఇందిరమ్మ ఇళ్ళు కేవలం కాంగ్రెస్‌పార్టీకి మాత్రమే ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గద్దర్‌కు అవార్డు ఇవ్వాలని కోరారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రధానం చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చి దావోస్‌లో లక్షా 78వేల కోట్లు పెట్టుబడులు ముఖ్యమంత్రి తీసుకొచ్చారని చెప్పారు.

# ఉపాధ్యాయ వృత్తిలో లేని వారిని గెలిపించొద్దు

## టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 27న జరగనున్న నల్గొండ, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, వై అశోక్ కుమార్ లను గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలు ఉపాధ్యాయ లోకానికి విజ్ఞప్తి చేశాయి. రెండు సంఘాల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి సంఘాల నాయకులు బుధవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, సిహెచ్ అనిల్ కుమార్, ఎ వెంకట్, ఎన్ తిరుపతి, ఎమ్మెల్సీ అలు గుబెల్లి నర్సిరెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్‌కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టిపిటిఎఫ్ మాజీ అధ్యక్షుడు వై అశోక్ కుమార్‌ను గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. రెండు సంఘాల తరపున పోటీ చేస్తున్న నాయకులు మూడు దశాబ్దాలకుపైగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసి, నిబద్ధతతో వ్యవహరించారని తెలిపారు. 2019 మార్చిలో నల్లగొండ నియో జకవర్గం నుండి ఎన్నికైన నర్సిరెడ్డి గత 6 సంవత్సరాలుగా ఆదర్శవంతమైన పనితీరు కనబరిచారని తెలిపారు. వై అశోక్ కుమార్ టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో టిజెఎసి నాయకునిగా ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి పనిచేశారని గుర్తు చేశారు.

# విద్యతోనే వికాసం: మంత్రి సీతక్క




బుధవారంవిద్యాదన్ స్వచ్ఛంద సంస్థ స్కాలర్‌షిప్‌ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** జీవితంలో అన్నిటికంటే ఉత్తమమైనది విద్య అని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం లకిడికాపూల్‌లోని ఫిక్కి కార్యాలయంలో విద్యాదన్ స్వచ్ఛంద సంస్థ స్కాలర్‌షిప్‌ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే వికాసం సాధ్యపడుతుందన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం విద్యా హక్కు చట్టం తెచ్చి 6-14 సంవత్సరాల మధ్య పిల్లలకు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టిందని, విద్యను ఎవరు దోచుకోలేరు, విద్య పంచుకుంటేనే విజ్ఞానం పెరు గుతుందన్నారు. ఆ ఉద్దేశంతో విద్యదన్ ఫౌం డేషన్ పనిచేయడం అభినందనీయం అన్నారు. మీ ప్రయత్నాలకు మా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్య ద్వారానే నా లైఫ్ ఈ స్థాయికి వచ్చిందన్నారు. నేను టెన్త్ క్లాస్ వరకు చదువుకున్నానని, తర్వాత పదేళ్లపాటు అజ్ఞాత జీవితం గడిపానన్నారు. బయటకొచ్చిన తర్వాత తిరిగి విద్యార్థిగా చదువును కొనసాగిం చానని అన్నారు. చదువుకోవాలి అన్న పట్టుదలతో ఎల్.ఎల్.బి, ఎంఎ, పిహెచ్‌డి పూర్తి చేశానని, ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నా విద్యను ఆపలేదన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఎంఏ కోర్సును జాయిన్ అవ్వాలనుకుంటున్నానని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పది, జ్ఞానాన్ని లక్షల మందికి పెంచడం ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేసిన వాళ్లమ వుతామన్నారు. విద్య, అభివృద్ధిలో నేటికీ అంత రాలు కొనసాగుతున్నాయన్నారు. మానవ విలువలను, సంబంధాలను పటిష్టం చేసే విద్యను ప్రోత్సహించాలన్నారు. పేదలకు విద్య అందించే విద్యాధన్ ఫౌండేషనుకు మా ప్రభుత్వ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

# సంజయ్ నువ్వు కార్పొరేటర్ కాదు..కేంద్రమంత్రివి

## జిఎస్‌టి నిధులు రాబట్టడంలో పదేళ్లలో బిఆర్ఎస్ విఫలం: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29,ప్రభాతవార్త:** బిజెపి నాయకుడు బండి సంజయ్‌కుమార్ కార్పొరేటర్ కాదని కేంద్రమంత్రి అని గుర్తు పెట్టుకోవాలని భువగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పద్మ అవార్డుల విషయంలో బండి సంజయ్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని విమర్శించారు.పద్మశ్రీ అవార్డుల విషయం పార్లమెంట్‌లో జిరో అవర్‌లో లేవనెత్తుతామని అన్నారు.తెలంగాణ ప్రజలు ఎనిమిది మంది బిజెపి ఎంపిలను గెలిపించారు విభజన హామిల గురించి మాట్లాడాలని ఆయన డిమాండ్ ఇచ్చారు.కేంద్రం బీహార్,ఏపికి ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వట్లేదు అందుకే బడ్జెట్‌లో మొండి చేయిచూపిస్తున్నారని అని అన్నారు. కిషన్‌రెడ్డి దావోస్ పర్యటనను, కంపెనీలపై నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్ళారో కెటిఆర్‌ను అడిగితే వ్యంగనయంగా చెప్పాడు. ఆదిలాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీని రాష్ట్రానికి పెద్దన్నలాగా ఉండమన్నారు హైదరాబాద్ త్రిపుల్ ఆర్ రోడ్డుకోసం కేంద్రమంత్రి గడ్కారిని సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. హైదరాబాద్ లైఫ్‌లైన్‌కు 45వేల కోట్లు అవసరం అని తెలిపారు. నల్లగొండ జిల్లా రైతులు ఎవ్వరు కూడా కెటిఆర్ ధర్నానుపట్టించుకోలేదని ఆయన వివరించారు. మూసి ప్రాజెక్టుకోసం తెలంగాణ ఎంపిలు కలసికట్టుగా పార్లమెంట్‌లో కొట్లాడాలని ఆయన కోరారు. మహారాష్ట్రకంటే మనరాష్ట్రం కేంద్రానికి ఎక్కువ జిఎస్‌టి కడుతోందని పదేళ్ళలో రావాల్సిన నిధులు రప్పించడంలో బిఆర్ఎస్ విఫలమైందని ఆయన అన్నారు.హరీష్‌రావు ముందు కెసిఆర్ ప్రజలకు దర్శనం ఇవ్వమని చెప్పు అని ఆయన కోరారు

# అభివృద్ధి, సంక్షేమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలి: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి29:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కోసం, తద్వారా లబ్దిపొందడం కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండరును మంత్రి హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్, డి.యస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు సూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్యలు లేకుండా చర్యలు

## ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో మిషన్ భగీరథపై మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. మిషన్ భగీరథ పంపులను, నల్లా పైపులను తనిఖీ చేయాలన్నారు. ఏదైనా సమస్యతో మిషన్ భగీరథ సరఫరాలో సమస్యలు తలెత్తినా ఇతర పద్ధతిలో నీరు సరఫరా చేసేలా ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. వచ్చే ఐదు నెలల కోసం మిషన్ భగీరథ సిబ్బంది ప్రణాళిక రూపొందించుకోవాలని, వేసవి ముగిసే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి మనిషికి 100 లీటర్ల నీటిని ప్రతిరోజు అందించాల్సిందే అన్నారు. గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కమిటీ వేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడంతోపాటు, మిషన్ భగీరథ నీళ్లపై నమ్మకం కలిగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చు చేసినా, ప్రజలు ఎందుకు ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదో అధ్యయనం చేయాలన్నారు. ఎంతమంది మిషన్ భగీరథ నీరు తాగునీటి కోసం వినియోగించడం లేదో సర్వేలు చేపట్టాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంత మేర మిషన్‌భగీరథ తాగునీరు సరఫరా చేస్తున్నాము? ఎన్నిగృహాలకు నీరు అందటంలేదు వంటి వివరాలను ఎమ్మెల్యేలకు అందజేయాలన్నారు.

ఈసందర్భంగా తెలంగాణ గ్రామీణ తాగు నీటి సరఫరా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని మంత్రిఆవిష్కరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై విచారణ జరగాలి

## సిఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** ఇళ్లులేని బీదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చే ఉద్దేశంతో సర్కారు తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బాగానే వున్నా ఇందులో అ వినీతికి తావులేకుండా చూడాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఉమ్మడి ఏపి హయాంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఇదే రీతిన నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భారీగా అక్రమాలు జరిగాయని దీనిపై వెంటనే విచారణ చేసి వాస్తవాలను నిగ్గు తేల్చాలని సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. 2004 నుంచి 2014 మధ్యన 33.4 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అప్పటి సర్కారు మంజూరు చేసిందని ఇందులో 20.49 లక్షల ఇళ్ల పూర్తి అయినట్లు ప్రభుత్వం చెప్పిందని ఆయన తెలిపారు. కానీ ఇందులో సగం వరకు ఇళ్ల నిర్మాణ దశలోనే ఆగిపోగా, మరికొన్నింటి పనులు మొదలు పెట్టలేదని, ఇంకొన్ని నిర్మాణం కాకుండానే జరిగినట్లు చూపారని, మరికొన్ని ప్రాంతాలలో ఇదివరకే నిర్మాణం అయిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చూపారని ఇలా జరగడానికి కొందరు స్థానిక నాయకులు, అధికారులు కారణమని పద్మనాభ రెడ్డి తెలిపా రు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తెలంగాణలో 2004 నుంచి 2014 వరకు జరిగిన ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సిఐడి విచారణకు ఆదేశించారని ఆయన తెలిపారు. సిఐడి విచారణలో అనేక విషయాలు వెలుగు చూశాయని, వీటిలో ముఖ్యమైనది లక్షల సంఖ్యలో పూర్తి కాని ఇళ్లతో పాటు అక్రమాలు వున్నాయని ఆయన వెల్లడించారు. ఇక తెలంగాణలో కొత్త సర్కారు పూర్తికాని ఇందిర మ్మ ఇళ్లను పక్కనపెట్టి కొత్తగా డబుల్ బెడ్‌రూంల నిర్మాణం చేబట్టిందని ఆయన తెలిపారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంలో అక్రమాలపై సిఐడి విచారణ సవ్యంగా సాగలేదని, రాష్ట్రంలో 12 వేల గ్రామాలు వుండగా కేవలం 36 గ్రామాలను సందర్శించిన అధికారులు తూతూ మంత్రంగా విచారణను పూర్తి చేశారని ఆయన విమర్శి ంచారు. దీనివల్ల అవినీతి అధికారులు చెలరేగి పోతున్నారని ఆయన తెలిపారు.

ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేబట్టిందని, ఇది నిజమైన లబ్దిదారులకు చేరాలంటే అధికార యంత్రాంగం కచ్చితంగా పనిచేయాలని ఆయన కోరారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతిపై విచారణ చేబట్టి దోషులను శిక్షించాలని, దీనివల్ల ప్రస్తుతం జరిగే ఇళ్ల నిర్మాణం సవ్యంగా సాగే వీలుందని ఆయన తెలిపారు.

# ప్రాక్టికల్ పరీక్షలకు సెంటర్లను ఇవ్వలేం

## నేడు డిఐఇఒలకు వినతిపత్రాలు

## టిపిజెఎంఎ రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజెస్ అసోసియేషన్ తమ కాలేజీల్లో ప్రాక్టికల్ పరీక్షలకు, థియరీ పరీక్షలకు సెంటర్లను ఇవ్వలేమని తెగేసి చెప్పాయి. ఇదే విషయాన్ని తెలియజేస్తూ రాష్ట్రం లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారుల(డీఐఈవో)కు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు రాష్ట్రంలో ప్రాక్టికల్ పరీక్షలకు షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన విషయాలను తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతన్న ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలతో బుధవారం హైదరాబాద్‌లో అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వ హించినట్టు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం విష్ణు వర్ధన్ రెడ్డి, గౌర వాధ్యక్షులు ఏ వరదారెడ్డితోపాటు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరైనట్టు తెలిపారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. తమకు 2014 నుంచి ఇప్పటి వరకు పెంచని ట్యూషన్ ఫీజు బకాయిలను ఇప్పించేలా బోర్డు సెక్రటరీ చర్యలు తీసుకో వాలన్నారు. ఇంటర్ బోర్డు ఉన్నతాధి కారులు ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రే విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నందున వీటిపై తగిన నిర్ణయాలు తీసుకొని ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు కొనసాగేలా చూస్తారని ఆశిస్తున్నట్టు గౌరి సతీష్ తెలిపారు.

# చార్మినార్ జోన్‌లో 163 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఎఎస్‌ఐలుగా పదోన్నతులు

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలోని చార్మినార్ జోన్‌లో సుధీర్ఘ సర్వీసు కలిగిన 163 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతులు కల్పిస్తూ మల్టీ జోన్ 2 ఐజిపి వి.సత్యనారాయణ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతులు పొందిన వారు ఇప్పుడు పనిచేసే పోలీసు స్టేషన్లలోనే పనిచేయాల్సి వుంటుంది.

# ఎఐ సాయంతో సమగ్ర హెల్త్ ప్రొఫైల్

## ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా రూపకల్పన

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు




బుధవారం హైదరాబాద్‌లో ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించి రాష్ట్రంలోని ప్రతి పౌరుడి హెల్త్ ప్రొఫైల్‌ను సమగ్రంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం జూబ్లిహిల్స్‌లో ఒక హాస్పిటల్ సర్వీసెస్ రూపొందించిన ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇటీవలి కాలంలో వ్యాధిగ్రస్తులు ముందుగా ఒక ఆసుపత్రికి వెళ్తున్నారు. అన్ని వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకుంటున్నారన్నారు. నమ్మకం కుదరక మళ్లీ ఇంకో ఆస్పత్రికి వెళ్తున్నారు. అక్కడ కూడా మళ్లీ అన్ని వైద్య పరీక్షలను చేయించుకోవాల్సి వస్తుంది. ఫలితంగా ఆర్థికంగా ఇబ్బంది పడు తున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ అందుబాటులోకి వస్తే రోగులపై పడే అదనపు భారం తగ్గుతుంది. వేగంగా మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులకు సాయపడుతుంది. భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి వీలవుతుంది అని అన్నారు. హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాము. ఏఐ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా రూపొందిస్తామని వివరించారు. ఆరోగ్య సమా చారాన్ని కచ్చితత్వంతో అందించేలా ఏఐ ఆధారిత మొబైల్ యాప్‌ను రూపొందించిన యాజమా న్యాన్ని ఆయన అభినందించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్య రంగంలో ఇలాంటి తరహా ఆవిష్కరణలు మరిన్ని రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి అధ్య క్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్, మాద్యూర్ హాస్పి టల్స్ సర్వీసెస్ చైర్మన్ మోటూరి ఉన్నారు.

30-1pg10exT.qxd:30-1pg10exT.qxd 01/01/01 8:35 AM Page 1





# బ్రేక్ కాని రికార్డులు

## వీటిని అధిగమించడం అసాధ్యం

### అద్భుతాలు చేసిన టీమిండియా స్టార్‌లు

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో రికార్డుల జాబితా చాలా పెద్దది. ఎన్నో రికార్డులు నమోదవుతూనే ఉన్నాయి. మరెన్నో బద్దలవుతున్నాయి. అయితే, కొన్ని మాత్రం ఎప్పటికీ బ్రేక్ కాకుండా అలానే ఉండిపోతున్నాయి. ఇది బద్దలు కొట్టడం అసాధ్యం అనిపిస్తోంది. ఇలాంటి వ్యక్తులను క్రికెట్‌లో అద్భుతాలుగా పేర్కొంటుంటారు. ఇలా ఎవరూ అధికమించలేని భారీ రికార్డులు కొట్టిన ప్లేయర్ల జాబితాలో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. వారిని గూర్చి తెలుసుకుంటే ఎంఎస్ ధోని కెప్టెన్ కూల్, ఫినిషర్ లేదా ఫాస్టెస్ట్ వికెట్ కీపర్ అని పిలుస్తుంటారు. క్రికెట్‌లో మహి సాధించిన విజయాలను ఎవరైనా లెక్కించవచ్చు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్టంపింగ్‌లు చేసిన ఆటగాడిగా ధోనీ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ కెరీర్‌లో స్టంపింగ్ ద్వారా 195 వికెట్లు పడగొట్టాడు. అలాగే లిటిల్ మాస్టర్‌గా ఫేమస్ అయిన సునీల్ గవాస్కర్ కూడా తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. వాటిలో కొన్ని బద్దలు అయ్యాయి. కానీ, ఆ రికార్డును ఇంకా ఎవరూ సరిచేయలేకపోయారు. గవాస్కర్ టెస్టులో 4 ఇన్నింగ్స్‌ల్లోనూ డబుల్ సెంచరీలు సాధించిన ఘనత సాధించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డును ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇక 60 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో అద్భుతం చేసిన భారత బౌలర్. 1964లో బ్రిటిష్ వారి ముందు వరుసగా 21 మెయిడిన్ ఓవర్లు బౌలింగ్ చేసి అద్భుత రికార్డు సృష్టించాడు నాదకర్ణి. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. మరో ప్లేయర్ గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల గొప్ప రికార్డు గురించి అందరికీ తెలుసు. వన్డేల్లో సచిన్ సెంచరీల రికార్డును విరాట్ కోహ్లీ బద్దలు కొట్టాడు. అయితే, ఇప్పటి వరకు ఎవరూ 100 సెంచరీల సంఖ్యను అందుకోలేకపోయారు. కాగా ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను హిట్‌మ్యాన్ అని పిలుస్తుంటారు. రోహిత్ వన్డేల్లో ఎన్నో ఫీట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన రికార్డ్ ఒకటి ఉంది. మూడుసార్లు డబుల్ సెంచరీ చేసి రికార్డులు సృష్టించాడు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 264 పరుగులు చేసిన రోహిత్ రికార్డును ఇంకా ఎవరూ చేరుకోలేకపోయారు.

# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో.. సత్తా చాటిన టీమిండియా ప్లేయర్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకుని తొలిసారి టాప్5లోకి చేరాడు. ఇంగ్లండ్ సిరీస్లో తొలి మూడు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసిన వరుణ్ 679 రేటింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వెటరన్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఈ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. రషీద్ స్పిన్నర్ అకీల్ హుసేన్‌ను రెండోస్థానానికి దించి అగ్ర పీఠాన్ని అధిరోహించాడు. రషీద్ ఖాతాలో 718 రేటింగ్ పాయింట్లు ఉండగా, అకీల్ ఖాతాలో 707 పాయింట్లు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గణనీయంగా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. ఆర్చర్ 13 స్థానాలు ఎగబాకి 6వ స్థానానికి చేరాడు. భారత బౌలర్ అక్షర్ పటేల్ కూడా 5 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిచేరాడు. కాగా భారత్ నుంచి టాప్10లో వరుణ్ చక్రవర్తి (5), అర్షదీప్ సింగ్ (9), రవి భిష్ణోయ్ (10) ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఆశించి నంతగా రాణించ లేకపోయిన భిష్ణోయ్ 5 స్థానాలు కోల్పోయి ఐదో స్థానం నుంచి 10వ స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్ మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి భారత్‌ను గెలిపించిన తిలక్ ఈ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఆసీస్ విధ్వంసకర ఆటగాడు ట్రవిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత్ నుంచి తిలక్‌తో పాటు, సూర్యకుమార్ యాదవ్ (4), యశస్వి జైస్వాల్ (9) టాప్10లో ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో తొలి మ్యాచ్లో చెలరేగిన అభిషేక్ శర్మ, ఆతర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికీ 59 స్థానాలు మెరుగుపర్చుకుని 40వ స్థానానికి చేరాడు. మరో భారత ఓపెనర్ సంజూ శాంసన్ వరుసగా మూడు వైఫల్యాల కారణంగా 12 స్థానాలు కోల్పోయి 29వ స్థానానికి పడిపోయాడు. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే భారత ఆటగాడు హార్దిక్ పాండ్యా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు.

# మహిళల అండర్19 వరల్డ్ కప్‌లో.. శ్రీలంక హ్యాట్రిక్



### అయినా లంకకు సెమీస్ ఆశలు గల్లంతు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్ 2025 చివరి సూపర్ సిక్స్ మ్యా చ్‌లో శ్రీలంక ఆస్ట్రేలియాకు షాకిచ్చింది. ఈ మెగా టోర్నీలో ఓటమి ఎరుగని ఆసీస్‌కు శ్రీలంక ఓటమి రుచి చూపించింది. మలేసియాలోని బంగి వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆసీస్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు సంజన కవిండి (19), సుముదు నిసంసల (18), కెప్టెన్ మనుడి ననయక్కార (15), హిరుని హన్సిక (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్ల కేపరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో లిల్లీ బాస్సింగ్‌వైత్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టింది. హస్రత్ గిల్, టెగాన్ విలియమ్సన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి చెరి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా లంక బౌలర్లు మూకుమ్మడిగా అటాక్ చేయడంతో ఒక్కో పరుగు చేసేందుకు నానా ఇబ్బందులు పడింది. చమోది ప్రబోద, ప్రముది మెత్సర, అసేని తలగుణే తలో 2 వికెట్లు తీయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేశారు. లిమాంస తిలకరత్న ఓ వికెట్ పడగొట్టింది. లంక బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి కూడా 8 వికెట్ల నష్టానికి 87 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బే (27) టాప్ స్కోరర్‌గా నిలువగా, మెక్కియోన్ (10), కెప్టెన్ హ్యామిల్టన్ (10), వికెట్ కీపర్ గ్రేస్ లయన్స్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కాగా ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండానే ఆసీస్ ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరోవైపు శ్రీలంక సైతం ఈ ట ర్నీలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ జట్టుకు అదృష్టం కలిసిరాలేదు. గ్రూప్ దశలో శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్ జట్లపై విజయాలు సాధించినప్పటికీ, భారత్ చేతిలో ఘోరంగా ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఆతర్వాత సూపర్6లో తప్పక గెలుస్తుందనుకున్న మ్యాచ్‌కు వరుణుడు అడ్డుతగిలాడు.

ఆట



## క్రికెట్ చరిత్రలో అసాధారణ రనౌట్

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఓ విచిత్రమైన రనౌట్ నమోదైంది. సౌతాఫ్రికా అండర్ 19 జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆటగాడు ఆర్యన్ సావంత్ అసాధారణ రీతిలో రనౌటయ్యాడు. మ్యాచ్ 3వ రోజు బుధవారం సావంత్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తూ జేసన్ రౌల్స్ వేసిన బంతిని స్లాగ్‌స్వీప్ చేశాడు. అయితే బంతి షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జోరిచ్ వాన్ షాల్క్‌విక్ హెల్మెట్‌ను బలంగా తాకి, స్టంప్స్ పైకి తిరిగి వచ్చింది. ఆ సమయంలో సావంత్ క్రీజ్ బయట ఉన్నాడు. సెకెన్ల వ్యవధిలో జరిగిపోయిన ఈ తంతు చూసి కొందరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు రనౌట్‌కు అప్పీల్ చేయగా, మరి కొందరు బంతి హెల్మెట్‌కు తాకి గాయపడిన జోరిచ్‌ను పరామర్శించే పనిలో పడ్డారు. దక్షిణాఫ్రికా ఫీల్డర్ల అప్పీల్‌తో ఔటయ్యానన్న విషయాన్ని గ్రహించిన సావంత్ మెల్లగా పెవిలియన్ బాట పట్టగా, బంతి బలంగా తాకడంతో జోరిచ్ మైదానంలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. గాయపడిన అత డిని హుటాహుటిన అసుపత్రికి తరలించారు. జోరిచ్‌కు ఎలాంటి అపా యం కలగలేదని తదనంతరం దక్షిణాఫ్రికా మేనేజ్మెంట్ వెల్లడించింది. కాగా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌ను ఇంగ్లండ్ కొనసాగించింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 255 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో థామస్ ర్యూ (71) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్సలో 299 పరుగలకు ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులు చేసింది.

# సహజ, రష్మిక శుభారంభం

### వైదేహి, వైష్ణవి, అంకిత, ప్రాంజల నిష్క్రమణ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 మహిళల టోర్నమెంట్లో భారత్ నంబర్ వన్, యామలపల్లి సహజ, భారత్ మూడో ర్యాంకర్, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేశారు. పూణేలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో సహజ 6-7 (4/7), 6-1, 6-3తో జపాన్‌కు చెందిన నహోసాటోపైన, శ్రీవల్లి రష్మిక 6-1, 6-2తో అలానా అమెరికాకు చెందిన స్మిత్‌పై గెలిచారు. క్వాలిఫయర్ నహోసాటోతో 2 గంటల 35 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను టైబ్రేక్‌లో కోల్పోయింది. తొలి సెట్ చేజార్చుకున్నా ఆందోళన చెందకుండా సంయమనంతో ఆడి పుంజుకుంది. ఆ తర్వాత కేవలం 4గేములు కోల్పోయిరెండు సెట్లు నెగ్గి విజయాన్ని ఖరా రు చేసుకుంది.



అలా నా స్మిత్‌తో 80 నిమి షాల్లో ముగిసిన మ్యా చ్‌లో రష్మిక కేవలం మూడు గేములు మాత్రమే చేజార్చుకుంది. భారత్‌కే చెందిన వైదేహి, వైష్ణవి, అంకిత రైనా తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. వైదేహి 3-6, 3-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 3-6, 4-6తో చైనాకు చెందిన ఫాన్‌గ్రాన్ టియాన్ చేతిలో, అంకిత రైనా 7-6 (8/6), 4-6, 3-6తో రష్యాకు చెందిన ఎలీనా ప్రిదాన్కినా చేతిలో ఓడిపోయారు. ఇకడబుల్స్ తొలి రౌండ్లో రష్మిక-వైదేహి ద్వయం 2-6, 1-6తో రష్యాకు చెందిన మరియా కొజిరెవా-ఇరీనా శ్యామనోవిచ్ జోడీ చేతిలో ఓడిపోయింది. మరో ప్లేయర్ యడ్లపల్లి ప్రాంజలకు నిరాశ ఎదురైంది. క్వాలిఫయింగ్ సింగిల్స్ తొలిరౌండ్‌లో ప్రాంజల4-6, 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. డబుల్స్ మెయిన్ డ్రా తొలిరౌండ్‌లో ప్రాంజల-జీల్‌దేశాయ్ 2-6, 4-6తో దయానా మర్సిన్‌కెవికా (లాత్వియా)-నహో సాటో (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

# వాణిజ్యం

# కొత్త బడ్జెట్‌లో టాక్స్ శ్లాబ్‌ల సడలింపులు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోడీ 3.0 ప్రభుత్వం తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ ముందుకు తీసుకురానుంది. దీనిలో ఏదోరకంగా ఊరట లభిస్తుందని వేతనజీవి ఆశగా ఎదురు చూస్తున్నాడు. సంకీర్ణ ప్రభుత్వం కావడం, కీలక భాగస్వామి జెడియు పాలించే బీహార్‌లో ఎన్నికలు ఈ యేడాదే ఉండడంతో కచ్చితంగా ప్రజాకర్షక నిర్ణయాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్రజలను దీనివైపు మళ్లించే యత్నం జరగొచ్చన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచే అవకాశాలున్నాయి. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని 2020-21లో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దీనిలో చాలా మార్పులు చేర్పులు చేసి పన్ను చెల్లింపుదారులకు ఆకర్షించేలా చేశారు. 2024 బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచారు. జాతీయ పింఛన్ స్కీమ్ లబ్ధిలను కూడా కల్పించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ.50వేలుగానే ఉంది. వేతన ఆదాయంపై పన్ను విధించడానికి ముందు స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని తీసేస్తారు. దీంతో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. స్వల్ప మొత్తంతో అధిక ట్యాక్స్ శ్లాబ్‌లో చేరేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. 1974లో తొలిసారి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 16 కింద దీనిని తొలి సారి పరిచయం చేశారు. పన్ను సంక్లిష్టతల ను తగ్గించి సరళతరం చేయడం దీని ఉద్దేశం. ఉద్యోగి ఆఫీసుకు వెళ్లి వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు, ఆరోగ్య వైద్య ఖర్చులను వారికి తిరిగి ఇవ్వడం కూడా దీనిలో మరోకోణం. కానీ 2005లో దీనిని పూర్తిగా తొలగించారు. దాదాపు దశబ్దానికి పైగా ఎటువంటి పన్ను లబ్ధి ఇవ్వలేదు. తిరిగి 2018లో రూ.40వేల స్టాండర్డ్ డిడక్షన్‌తో దీనిని ప్రవేశపెట్టారు. ప్రయాణ ఖర్చులు కింద రూ.19,200, మెడి కల్ రీఎంబర్స్ మెంట్ రూ.15 వేల నుంచి తొలగించారు. ఇక 2019లో తాత్కాలిక బడ్జెట్‌లో రూ.50 వేలకు పెంచారు. 2023లో దీనికి కొత్త పన్ను విధానంలోకి కూడా తీసుకొచ్చారు. ఆ తర్వాత యేడాదే దానిలో రూ.75 వేలకు పెంచారు. పాత విధానంలో మారలేదు.




## అదానీ గ్రీన్ ఒప్పందంపై శ్రీలంక పునఃసమీక్ష

**ముంబై, జనవరి 29:** అదానీ గ్రీన్ ఎనర్జీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పున:సమీక్షించే యోచనలో ఉన్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కోసం కిలోవాట్‌కు 8.2 యుఎస్ సెంట్ల చొప్పున గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విద్యుత్ ధరను యూనిట్‌కు 6 సెంట్ల దిగువకు తీసుకురావాలి కొత్త యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక బిడ్డర్లు తక్కువ యూనిట్ ధరలకు ఆఫర్ చేయడం, 20 యేళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధిక రేటుకు కుదుర్చుకోవాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విమర్శలకు దారితీసింది. అధ్యక్షుడు నురా కుమార దిస్సానాయకే నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వారి ప్రస్తుత ప్రాధాన్యతలు, ఇంధన విధానాలకు అనుగుణంగా నిబంధనలను సమీక్షించాలని నిర్ణయించింది. అయితే అదానీ గ్రూప్, శ్రీలంక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరి ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తున్నట్లు ప్రకటన రావాల్సి ఉంది. మే 2024లో ఆమోదించిన టారిఫ్‌ను పున:సమీక్షించాలని శ్రీలంక కేబినెట్ తీసుకున్న నిర్ణయం ప్రామాణిక సమీక్షా ప్రక్రియలో భాగమని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ మొత్తం ప్రాజెక్టును సమీక్షించనుంది. అదానీ




గ్రూప్ శ్రీలంక గ్రీన్ ఎనర్జీ రంగంలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూడటానికి పునరాలోచనలో ఉన్నట్లు పేర్కొంది. శ్రీలంకలో పునరుత్పాదక ఇంధనం, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపింది.

## పసిడిపై దిగుమతి సుంకాలు పెంచొద్దు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** భారతీయులకు పసిడికి మధ్య సంబంధం విడదీయలేనిదని మనందరికీ తెలిసిందే. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని పసిడి ప్రియుల కోసం పెద్ద ప్రకటన చేశారు. ఆ సమయంలో బంగారంపై ఉన్న దిగుమతి సుంకాన్ని ఏకంగా 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన విషయం విదితమే. వాస్తవానికి ఈ తగ్గింపు బంగారానికి డిమాండ్ పెంచేసింది. కొందరు తమ పెట్టుబడి అవసరాల కోసం బిస్కెట్లు, బార్లను కొనుగోలు చేస్తుండగా, చాలా మంది శుభకార్యాలు, ఇతర అవసరాల కోసం ఆభరణాల రూపంలో గోల్డ్ కూడబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో భారీగా దిగుమతులు పెరగడంతో మళ్లీ సుంకాలు పెంచుతారనే భయాలు తిరిగి మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను కనిపెడుతూ ఉండే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రాబోయే బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచవద్దని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దిగుమతులపై పన్ను పెంపు ప్రతికూల ప్రభావాన్ని చూపి గోల్డ్ పరిశ్రమతో పాటు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. వాస్తవానికి గత బడ్జెట్ సమయంలో దిగుమతులపై పన్నును భారీగా తగ్గించడం సానుకూల ప్రభావాన్నే చూపించిందని డబ్ల్యుజిసి ప్రాంతీయ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సచిన్ జైన్ పేర్కొన్నారు. వాస్తవానికి భారత జిడిపిలో బంగారు ఆభరణాల పరిశ్రమ 1.3 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో ఈ పరిశ్రమ దాదాపు 20-30 లక్షల మందికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. జులైలో పన్ను తగ్గింపులు అధికారికంగా దిగుమతి చేసుకునే బంగారాన్ని భారీగానే పెంచింది. ఇది పరిశ్రమలో పారదర్శకతను పెంచుతుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. ఇది భారతదేశ ఆర్థిక వృద్ధి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడుతుందని జైన్ పేర్కొన్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఇన్ఫోసిస్, జొమాటో, టిసిఎస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు ఉంటుందనే అంచనాలు పెరగడంతో సూచీలు రాణించాయి. కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు లాభాల బాటపట్టాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణమని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో అక్కడి విధానపరమైన నిర్ణయాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు. మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాల పర్వం కొనసాగుతున్నందున కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. చివరికి సెన్సెక్స్ 631 పాయింట్లు పెరిగి 76,532 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 205 పాయింట్లు లాభపడి 23,163 పాయింట్ల వద్ద నిలిచింది. జొమాటో, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.





## ఐదేళ్లలో రూ.1.73 లక్షల కోట్ల ఫ్రాడ్ క్లెయిమ్‌లు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోసపూరిత క్లెయిమ్‌ల వల్ల బీమా పరిశ్రమకు యేటా కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది. ఈ సమస్యను నిత్యం ప్రత్యేక యంత్రాంగాల ద్వారా పర్యవేక్షిస్తున్నా, ఫ్రాడ్ క్లెయిమ్‌ల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత ఐదేళ్లలో మొత్తం బీమా పరిశ్రమలో సుమారు 3.01 లక్షల మోసపూరిత కేసులను గుర్తించారు. వీటి విలువ రూ.1.73 లక్షల కోట్లని తేలింది. భారతీయ జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ ఈ మోసాల వల్ల యేటా సుమారు రూ.30వేల కోట్లు నష్టపోతున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. బీమా సంస్థలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయని కొందరి అభిప్రాయం. ఇవి కేవలం లాభాల కోసమే ఉన్నాయని చాలా మంది అనుకుంటున్నారు. అయితే బీమా కంపెనీలకు లాభాలు వచ్చినా భవిష్యత్తులో క్లెయిమ్‌లకు భారీగానే చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ సగటు క్లెయిమ్ నిష్పత్తి 80శాతం కంటే ఎక్కువ. కంపెనీల రాబడితో లెక్కిస్తే క్లెయిమ్ నిష్పత్తి 115శాతం వద్ద ఉంది. అంటే ప్రీమియంల ద్వారా సమకూరిన ప్రతి రూ.100కు పరిశ్రమ రూ.115 చెల్లిస్తుంది. సరళంగా చెప్పాలంటే బీమా సంస్థలు క్లెయిమ్ చెల్లింపులు, నిర్వహణ ఖర్చులపై డబ్బును కోల్పోతున్నాయి. ప్రత్యక్షంగా 10 లక్షల మందికి, పరోక్షంగా 50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న బీమా పరిశ్రమ జీవనోపాధికి తోడ్పడుతోంది. ఈ పరిశ్రమలో లాభాపేక్ష లేదని చెప్పలేం. కానీ అదే సమయంలో కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. బ్రోకర్లు, టిపిఎలు, ఇన్సూరెన్స్ రంగంలోని నిపుణులు ఈ పరిశ్రమ విలువను పెంచుతూ ఆర్థిక, ఉపాధి వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్నారు.




## 11% ప్రీమియంతో డెంటా వాటర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 29:** ఐటిసి హోటళ్ల వ్యాపారమైన ఐటిసి హోటల్స్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్‌ఎక్ఛేంజీల్లో లిస్టఅయ్యాయి. బిఎస్ఇలో రూ.188 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.180 వద్ద అరంగేట్రం చేశాయి. వేర్వేరు వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమైన ఐటిసి



లిమిటెడ్, ఆతిథ్య వ్యాపారాన్ని విడదీసి, 'ఐటిసి హోటల్స్' పేరుతో పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా నిర్వహిం చాలని గతేడాదిలోనే ప్రకటించింది. ప్రతీ 10 ఐటిసి షేర్లకు ఒక ఐటిసి హోటల్స్ షేర్‌ను కేటాయించింది. బుధ వారం ఆ షేర్లు స్టాక్‌మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. కొత్త సంస్థలో ఐటిసికి సుమారు 40శాతం వాటా ఉంటుందని, మిగతా 60శాతం వాటా కంపెనీ వాటాదార్ల వద్ద ఉంటుంది. వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణ సొంతం చేసుకున్న ఈ కంపెనీ షేర్లు స్వలనప లాభంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.294తోపోలిస్తే రూ.10.54శాతం ప్రీమియంతో ఎన్ఎస్ఇ లో రూ.325 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఇక బిఎస్ఇలో 12.24శాతం ప్రీమియంతో రూ.330 వద్ద లిస్టయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14